THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

ఏజంట్లు కావలెను

ఈ కింది స్థలాలలో గోలకొండ పత్రికను వారి స్వంత బాధ్యతలపై విక్రయించుటకు ఏజంట్లు కావలయును.

1. సుల్తానాబాద్ 3. బోథ్ 5. సూర్యాపేట
2. ఆదిలాబాద్ 4. ఇచ్చోడ 6. నర్సాపూర్

సర్క్యులేషన్ మేనేజరు

ప్రకటన

సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా హైదరాబాద్ గౌలిగూడ వాస్తవ్యులు మోతకాని బాలయ్య కుమారులు భాస్కరరాజ్, హనుమంతరాజ్ గార్ల వద్దనుండి నెం. 4-8-200, 201 గల ఇంటిని నేను కొనుటకుగాను నిశ్చయించుకొని బయానా యిచ్చియున్నాను. కావున ఎవరికైన ఎలాంటి ఆక్షేపణయున్నచో ఒక వారములోపల తెలియజేయవలెను. లేనిచో రిజిష్టరీ చేసుకోబడును. ఆ తరువాత ఏ అభ్యంతరము చెల్లనేరదు.

ఇట్లు
మద్దాల నారాయణదాస్
నెం. 4-8-478, గౌలీగూడ, హైదరాబాద్

సంపుటి 18 సంచిక 130 • హైదరాబాద్ 1965 మే 18 మంగళవారం 6 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం H 92

తన ప్రతిపాదనలతో మరికొన్ని మార్పులకు బ్రిటన్ సూచన

"పాక్‌తో చర్చలకు సిద్ధపడటం యథాపూర్వస్థితి నెలకొంటేనే"

భారత్ పునఃస్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 17

పాకిస్తాన్ ప్రభుత్వంతో దౌత్యస్థాయి చర్చల దృష్ట్యా పాకిస్తాను-భారత ప్రభుత్వాలమధ్య కచ్ బాడువా ప్రాంతానికి సంబంధించిన వివాదం పరిష్కారానికి తన మధ్యవర్తిత్వ ప్రతిపాదనలలో బ్రిటను మరికొన్ని సవరణలు చేసినట్టు తెలియుచున్నది.

బ్రిటిష్ తాజా ప్రతిపాదనలకు భారత ప్రభుత్వ వ్యాఖ్యలు నేడు కేంద్ర మంత్రివర్గ అత్యవసర సంఘం ప్రత్యేక సమావేశానంతరం విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ పి.యన్. ఝా ఇక్కడి బ్రిటన్ దౌత్యఅధికారికి అందజేశారని తెలియుచున్నది.

పాకిస్తాన్‌తో వివిధమైన చర్చలు ప్రారంభం కావడానికి ముందుగా జనవరి 1వ తేదీ నాటికి పూర్వపరిస్థితి నెలకొల్పబడవలయునని భారత వైఖరిలో మార్పేమీలేదని అభిజ్ఞవర్గాల ద్వారా విదితమౌతున్నది.

బ్రిటిష్ తాజా ప్రతిపాదన కూడా భారత వైఖరికి అనుకూలముగాలేదనీ అందువలన ఈ ప్రతిపాదనకు ఇచ్చినటువంటి జవాబులో కూడా జనవరికి పూర్వంనాటి పరిస్థితి మొదట నెలకొనవలెననీ పునరుద్ఘాటిస్తూ ఈ విషయములో రాజీప్రసక్తిలేదని స్పష్టీకరించటము జరిగినదని కూడా అభిజ్ఞవర్గాల ద్వారా విదితమౌతున్నది,

కచ్ మాతమేళాక పాక్-భారత సరిహద్దు అంతా చర్చలలో వచ్చినట్లయితే యథాపూర్వస్థితినికచ్ బాడువా ప్రాంతంలో నెలకొల్పేందుకు పాకిస్తాన్ సంసిద్ధంగా ఉన్నదని కూడా కరాచీ నుండి అందుతున్నటువంటి వార్తల వల్ల తెలుస్తున్నది.

అయితే ఇప్పుడు చర్చలు కేవలము కచ్ బాడువా ప్రాంతంలో దురాక్రమణమాత్రమే సంబంధించిన వైనందున పై సూచనను భారతదేశం ఏమాత్రం అంగీకరించకపోవచ్చునని అభిజ్ఞవర్గాల వారు భావిస్తున్నారు.

బ్రిటిష్ ప్రతిపాదనలతో భారత-పాక్ ప్రభుత్వాలమధ్యచర్చలకు ప్రాతిపదిక ఏదీఇంతవరకు తయారుకానప్పటికీ బ్రిటిష్ ప్రయత్నాలు మాత్రం కొనసాగుతూనేఉన్నవి. దౌత్యస్థాయిలో ఇంతవరకు జరిగిన చర్చలే తుది చర్చలని కూడా భావించబడలేదు.

కచ్ సరిహద్దు వివాదంపై భారత-పాకిస్తాన్‌ల మధ్య ఇటీవల ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరగనప్పటికీ బ్రిటిష్ ప్రయత్నాలలో భారత ప్రభుత్వము ప్రతిష్టంభనను సృష్టిస్తున్నదని పాకిస్తాన్‌చేసే ఆరోపణలపై కూడా భారత ప్రభుత్వం ఆశ్చర్యపడలేదు

ఈ చిత్రాన్ని ప్రఖ్యాత చిత్రకారుడు దామకూర్ చిత్రించారు.

విశాలాంధ్ర నేకరణను రాష్ట్రగవర్నరు శ్రీ పట్టాభిరామారావు ఇందిరా భారతిలో మే 27న ఉదయం జరుగనున్న స్మారక సమావేశములో ఆరంభించగలరు. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించనున్న ఈ బహిరంగ సమావేశంలో రాష్ట్రములోని అన్ని రాజకీయ పక్షాల నాయకులు ప్రసంగించగలరు.

ఇటువంటి సభలే ప్రతిజిల్లా ప్రధాన కేంద్రాలలో జరుగగలవు. జిల్లా కలెక్టరు విశాలాంధ్ర నేకరణను ప్రారంభించగా జిల్లా పరిషత్తులు సైరన్ లు స్మారక సభలకధ్యక్షత వహించగలరు.

శ్రీ నెహ్రూ ప్రథమ వర్ధంత్యుత్సవాలు

హైదరాబాద్, మే 17

జవహర్‌లాల్ నెహ్రూ ప్రథమ వర్ధంతి యీనెల 27వ తేదీన ఇక్కడ జరుగుతుంది. నాటి ఉదయము 10గంటలకు నగర కాంగ్రెసు కార్యాలయములో గ్రంథాలయానికి పారంభోత్సవము చేస్తారు. నెహ్రూపై రచించిన అనేక గ్రంథాలను ఈ గ్రంథాలయములో ఏర్పాటు చేస్తారు.

సాయంత్రము 5గంటలకు జవహర్ జ్యోతిని ముఖ్యమంత్రి వెలిగిస్తారు. నెహ్రూ పటములో చార్మినార్ నుంచి ఊరేగింపు ప్రారంభమై 6-30 గంటలకు ప్రకాశ్‌గిర్జి కోఠీవద్దముఖ్యమంత్రి అధ్యక్షతన సభ జరుగుతుంది.

శాసనసభ హాలులో నిలువెత్తు తైలవర్ణ చిత్రావిష్కరణ

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

స్వర్గీయ జవహర్‌లాల్ ప్రథమ వర్ధంతి సందర్భాన రాష్ట్ర ప్రభుత్వం వారం రోజులపాటు జవహర్ లాల్ స్మారక నిధికై విరాళాల సేకరణ జరుపనిశ్చయించింది.

నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి అధ్యక్షాన సమావేశమైన 'జవహర్‌లాల్ స్మారక కమిటీ' స్వర్గీయ ప్రధాని నిలువెత్తు తైలచిత్రాన్ని రాష్ట్ర శాసనసభలో రానున్న శాసనసభ వర్షఋతు సమావేశము ప్రథమ దినసాన ఆవిష్కరించాలనినిర్ణయంగైకొన్నది.

భక్తుని ప్రాణాలను బలిగొన్న దేవుని రథం

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

దేవుడిరథాన్ని లాగుతుండగా చక్రాల క్రిందపడి ఒక భక్తుడు ప్రాణాలు కోల్పోయిన హృదయవిదారక సంఘటన నేడిక్కడ తెలియ వచ్చింది.

మొన్న సాయంత్రము గుంటూరు జిల్లాలోని పొన్నూరు గ్రామములో శ్రీ భావనారాయణస్వామి రథోత్సవములో ఇరువదేళ్ళ యువకుడు శ్రీ వెంకటప్పయ్య రథాన్ని లాగుతూ కాలుజారి రథచక్రంక్రింద నలిగి మృతిచెందాడని నేడిక్కడ సమాచారం అందింది

ఆ సమయంలోనే కాలుజారి అదే చక్రం క్రింద పడిన మరో వ్యక్తి మాత్రం విరిగినకాలుతో బ్రతికి బయటపడ్డాడట.

సికింద్రాబాదు, మే 17

సత్యనారాయణ అనే 22 ఏండ్ల యువకుడు మొన్న సికింద్రాబాదు రైల్వేస్టేషన్ వద్ద రైలుక్రిందపడి మరణించాడు.

చినకొండూరు ఉపఎన్నికలో పోటీకి ఐదుగురి నామినేషన్‌లు

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

రాష్ట్ర శాసన సభకు నల్గొండ జిల్లాలోని చినకొండూరు నియోజక వర్గమునుండి జరుగనున్న ఉపఎన్నికకు ఐదుగురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. వీరిలో మాజీ మంత్రి కూడ ఒకరు ఉన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఇరుపక్షాలవారు అభ్యర్థులను నిలబెట్టారు.

నామినేషన్‌లు దాఖలుచేసినవారు శ్రీ కె. జగన్మోహనరెడ్డి (కమ్యూనిస్టు మార్క్సిస్టు), శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (కాంగ్రెసు) శ్రీ వి. పాలి శేషయ్య (కాంగ్రెసు), శ్రీ రామిరెడ్డి (మితవాద కమ్యూనిస్టు), శ్రీ పి. లక్ష్మారెడ్డి (మితవాద కమ్యూనిస్టు).

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సంజీవయ్య మంత్రివర్గములో చిన్న తరహా పరిశ్రమలమంత్రిగా ఉండినారు.

నేడే నామినేషన్‌లు దాఖలు చేయవలసిన ఆఖరుతేదీ. వీటి పరిశీలన ఎల్లుండి జరుగగలదు. ఉపసంహరణలకు గడువు మే 22. అవసరమైన పక్షాన పోలింగు .... జూన్ 18వ తేదీన జరుగగలదు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గురునాథరెడ్డి ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు కారణంగా ఈ ఉప ఎన్నిక అవసరమైనది.

భారత పారిశ్రామిక ప్రగతికి సోవియట్ రష్యా సహాయం

శ్రీ మెహతా వివరణ

న్యూఢిల్లీ, మే 17

భారత దేశంలో ఉక్కు, బొగ్గు, పెట్రోలియం, ఎరువులు, విద్యుచ్ఛక్తి మొదలగు ప్రధాన రంగాల ప్రగతికి సహాయపడేందుకు సోవియటు రష్యా తన సంసిద్ధతను తెలియజేసినట్టు నేడే సోవియటు దేశంలో తమ పర్యటనను ముగించుకొని ఇక్కడకు వచ్చిన ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా తెలియచేశారు.

సోవియటు రష్యా సహాయంచేసేందుకు ఉత్సాహంచూపిన ఇతర పథకాలను గురించి కూడా శ్రీ మెహతా ఇక్కడకు రాగానే పత్రికల వారికి వివరించారు.

సోవియటు నిపుణులు భారత దేశానికి వచ్చి మూడు ప్రాజెక్టుల విషయంలో మన నిపుణులతో చర్చలు జరుపుతారనీ, ఆ తరువాత ఒప్పందాలపయి సంతకాలు కాగలవని శ్రీ మెహతా వివరించారు.

సోవియటు సహాయముతో ఇంతకు ముందే ఇక్కడ నెలకొల్పబడినకొన్ని ప్రాజెక్టుల విస్తరణపట్ల కూడా రష్యా ఆసక్తి చూపినదని ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షులు అన్నారు. నూతన పద్ధతిలో కొత్త పరిశ్రమలు నెలకొల్పేవిషయంలో కూడా వారు ఆసక్తి కనపరిచారు.

వచ్చేఐదు సంవత్సరాలు భారత-సోవియటు దేశాలమధ్య వాణిజ్యాన్ని ఇనుమడింపచేయాలని నిర్ణయముగైకొనట్లు ఆయన తెలిపారు.

ఖిలాయ ఉక్కు కర్మాగారములో ఉత్పత్తి పెంచే కృషిలో సహాయపడటమేగాక బొకారో కార్మాగార స్థాపన ప్రథమ, ద్వితీయ దశలలోకూడ రష్యా సంబంధం పెట్టుకొనవచ్చునని ఆయన విలేఖరులకు వివరించారు.

ఈ రెండు కర్మాగారాలకు అవసరమైన బొగ్గు ఉత్పత్తి చేయడములో కూడా వారు భారత దేశానికి సహకరిస్తారు.

బొగ్గు గనులను గురించి ప్రస్తావించి 1 కోటి 10 లక్షల టన్నుల రైలు బొగ్గు ఉత్పత్తి అంచనాతో 8 గనులను అభివృద్ధి పరిచేందుకు రష్యా సహాయం ప్రతిపాదించబడినదని శ్రీ మెహతా తెలియజేశారు.

వాటితోపాటు బొకారోకు రెండు ఇలాయ్‌కి ఒకటి ఇనుపరాతి గనులు కూడ అభివృద్ధి చేయబడగలవు. 75 కోట్ల విదేశీ మారకద్రవ్యంలో ముడి పడి చతుర్థ ప్రణాళికలో 225 కోట్ల రూపాయల ఖర్చుతో నూనె గనులు తీయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు కూడా శ్రీ మెహతా చెల్లడించారు. మనకు కావలసిన విదేశ మారక ద్రవ్యములో అధికభాగం సోవియట్ సమకూర్చగలదు"

2 కోట్ల 50లక్షల టన్నుల శక్తిగల ఒక నూనె శుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పాలనికూడ రష్యా ఆశక్తి చూపినదని శ్రీ మెహతా అన్నారు.

పాలినా 20 కోట్లటన్నుల నత్రజని ఎరువులు ఉత్పత్తిచేసే శక్తిగల కర్మాగార స్థాపనకుకూడ సోవియట్ యూనియన్ సహాయం చేయనున్నది. లక్ష టన్నుల ఉత్పాదనశక్తిగల రాతి వెండి కర్మాగార స్థాపన విషయం కూడ చర్చ జరిగింది.

6 వందల మెగావాట్స్ ఉత్పాదన శక్తిగల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టునిర్మాణ విషయంలో రష్యా ఆసక్తి చూపింది. భారతదేశంలో ఆహార సమస్య పరిష్కారానికి సహాయపడేందుకు సముద్ర మత్స్యపరిశ్రమి పట్ల కూడ రష్యా సానుభూతి చూపింది.

—....

విద్యుదాఘాతానికి ఒక వ్యక్తి మృతి

హైదరాబాద్, మే 17

రెడ్డి హాస్టల్ గోడలకు వెల్లవేసే శ్రీభద్రప్ప విద్యుదాఘాతానికి దుర్మరణం పాలైనాడని తెలియుచున్నది.

భద్రప్ప 15 అడుగుల ఎత్తు నిచ్చెన ఎక్కి గోడకు సున్నం వేయాలని ప్రయత్నిస్తూ ఉండగా పైన విద్యుచ్ఛక్తి తీగెలకు అతని కర్ర తగిలి అని అతని తాకడంతో చనిపోయి క్రిందపడినాడు.

పోలీసులు పంచనామా జరిపి మృత్యువు ప్రమాదవశాత్తు సంభవించినదని ధృవపడిన తదుపరి అతనిని బంధువులకు అప్పగించారు.

ముఖ్యమంత్రి ఎన్నిక కేసు

డిప్యూటీ రిజిష్ట్రారు అబద్ధం చెప్పాడని లింగయ్యచౌదరి వాదం

హైదరాబాద్, మే 17

నాదెండ్ల బి. డి. ఓ. శ్రీ నరసింహారెడ్డి సమితి అధ్యక్షుడు శ్రీ వెంగళ రెడ్డి కలిసి సహకారభావంతో మొదటివాడి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి అనుకూలముగా తగిన ఏర్పాట్లుచేశారు అని ముఖ్యమంత్రి ఎన్నికల కేసులో పిటీషనరు తరపు న్యాయవాది శ్రీ లింగయ్య చౌదరి నేడు వాదించారు. ఎన్నికల ట్రిబ్యూనల్ శ్రీ ఎ. శ్రీనివాసాచారి సమక్షంలో కేసు విచారణ తిరిగి నేడు ప్రారంభమైంది.

జిల్లా అధికారుల స్థానిక వాయకుల చెప్పుచేతల్లో వుండవలసివచ్చిందని రికార్డులలోని సాక్ష్యంవల్ల తేలుతున్నదని శ్రీ చౌదరి వాదించారు.

నాదెండ్ల సహకార సంఘానికి జరిగిన ఎన్నికలను ప్రస్తావించి తెనాలి సహకార కేంద్ర బ్యాంకు శ్రీ రామలింగస్వామిని మెరుపుల పంపిణీకి సంబంధించి నాదెండ్ల సొసైటి అధ్యక్షుడుగా గురిస్తూ వానిన లేఖను గత ఆగస్టు 8న ట్రిబ్యూనల్ కోరిందని శ్రీ లింగయ్యచౌదరి అన్నారు. ఎంత ప్రయత్నించినా ఇలాంటి లేఖ దొరకలేదని బ్యాంకు అధ్యక్షుడు సమాధానమిచ్చారు. ఎరువుల పంపిణీ గుంటూరు జిల్లా మార్కెటింగ్ సంఘానికి చెందిన విషయమనీ సెంట్రల్ బ్యాంకుకు సంబంధంలేదనీ అడ్వాన్సులివ్వడంవరకే యీ బ్యాంకు బాధ్యతనీ అధ్యక్షుడు ట్రిబ్యునల్‌కు వివరించారు. గత ఆగస్టులో యీ పరిస్థితి యిలావుండగా నాదెండ్ల సంఘం కార్యదర్శి ప్రతివాదిపాక్షికంగా హాజరైనప్పుడు తెనాలి బ్యాంకు నాదెండ్ల సమితికి వానిన లేఖను దాఖలుచేశారు. ఎరువులపంపిణీ విషయంలో శ్రీ రామలింగస్వామిని

(మిగతా 6వ పేజీ 4వ కాలంలో)

విస్తృత ప్రాతిపదికపై తాటి పరిశ్రమాభివృద్ధి

శ్రీ అనగాని భగవంతరావు సూచన

"కేవలం గీతపారిశ్రామికులకు ఉద్యోగ కల్పనకే దీనినిఉపయోగించరాదు

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

విస్తృత ప్రాతిపదికపై తాటిచెట్టు నుంచి లభించే వస్తువులతో ఒక పరిశ్రమను అభివృద్ధి పరచాలని కేవలము నిరుద్యోగులైన గీత పారిశ్రామికులకు ఉద్యోగము కల్పించే పరిమిత దృష్టితోనే దీనిని పరిశీలించరాదని ఖాదీ బోర్డు అధ్యక్షులు శ్రీ అనగాని భగవంతరావు నేడిక్కడ ప్రతికలవారితో అన్నారు

ప్రతి సంవత్సరము అనధికార అంచనాల ప్రకారం మూడు నాలుగుకోట్ల రూపాయల విలువగల తాటి పీచు శాకినాడనుంచి ఎగుమతి అవుతూందని చెపుతూ, ఒక పరిశ్రమను అభివృద్ధిచేసే దృష్టితో చూస్తే ఒక బక్షుల పరిశ్రమ నెలకొల్పవచ్చునని అన్నారు. అలాగే హైదరాబాదుకు దగ్గరగా మైసాము నుంచి ఈతఆకు, తాటి ఆకులతో అల్లిన బుట్టలు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు.

ఈ అవకాశాలన్నింటినీ వినియోగించుకొని తాటితో తయారయ్యే వస్తువుల అభివృద్ధి కార్పొరేషన్ ఒకటి స్థాపించాలని తాను ప్రభుత్వానికి సూచించినట్లు చెల్లడించారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమలబోర్డు ఈ సూచనను ఆమోదించిందనికూడా చెల్లడించారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల చట్టములో గ్రామీణ పరిశ్రమలుగా 14 పరిశ్రమలు మాత్రమే పేర్కొనబడ్డాయని చెబుతూ ఈ 14 కాకుండా మరో 15 పరిశ్రమలను పెంపొందించటానికి రాష్ట్రములో అవకాశమున్నదని కాబట్టి ఆ 14 పరిశ్రమల లిస్టును విస్తృత పరచవలాని అన్నారు. లేకపోతే ఆ పరిశ్రమలకు సహాయాన్ని అందించే అవకాశము లేదని చెప్పారు.

ప్రస్తుతము బోర్డు ఇచ్చే ఋణాలు గానీ నిర్మాణాలుగాని బోర్డుయొక్క ప్రాంతీయ ఆఫీసర్ల ద్వారా గాని సమితుల ద్వారాగాని అందచేయటం జరుగుతూందని చెపుతూ ఏదో ఒకపద్ధతిగానే వీటిని పంపకము చేయాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కొన్ని గ్రామీణ పరిశ్రమలకు డబ్బు మంజూరుచేసి సమితులకు పంపినా, సమితులు ఆడబ్బును ఆపరిశ్రమలకు అందచేయని ఉదాహరణలున్నాయని చెప్పారు. సమితుల ద్వారానైతే రాజకీయ ప్రభావాలు, ఒత్తిడులకు లోనుకావచ్చుననే భయం కొంతమందికి ఉన్నట్లు ఖాదీ కమీషన్ కూడా సమితుల ద్వారా పంపకము చేయటానికి వ్యతిరేకమన్నట్లు చెల్లడించారు.

బోర్డు 1965-66లో ఆ పులరూపేణగానీ గ్రాంటుల రూపేణాగానీ సుమారు 88 లక్షల రూపాయలు కేటాయించిందని తెలిపారు. అయితే గత సంవత్సరము 88 లక్షల రూపాయలు కేటాయించినా, 52 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టాడా చేయబడ్డాయని చెప్పారు. కొనుగోలు జాగత్తగా ఇవ్వటమువల్ల, పరిశీలన చేసిన తర్వాతనే ఖర్చుపెట్టాడా చేయటమువల్లమొత్తం అంతా ఇవ్వటం జరగలేదని అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌చే మళ్ళీకాల్పులు

షిల్లాంగు, మే 17

అస్సాం- తూర్పుపాకిస్తాన్ సరిహద్దు ప్రాంతములోని లాతిత్లిల్లా దుమాఖారి సెక్టర్‌లో నిన్న మళ్ళీ తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు మెషిన్‌గన్ కాల్పులు సాగించాయని అధికారిక్యా నేడు ప్రకటించబడింది. భారత భూభాగంనుండి ఆ సలు కాల్పులు జరగలేదని కూడా తెలుస్తున్నది.

మొన్నటినుండి మీడియమ్ మెషిన్ గన్‌లతో రైఫిల్స్‌తో కాల్పులు ప్రారంభించి తూర్పు పాకిస్తాన్ నుండి 8 గంటలవరకు ఒక వెయ్యి రౌండ్ల కాల్పులు జరిపారని ఈప్రకటన తెల్పుతున్నది. ఈ సరిహద్దులోని మిగతా ప్రాంతాలలోని పరిస్థితి ప్రశాంతముగానే వుందనిఅధికారులుచెబుతున్నారు.

ప్రధాన మంత్రి శాస్త్రి లెనిన్‌గ్రాడ్ మెటల్ వర్క్స్ సందర్శన

మాస్కో, మే 17

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లెనిన్‌గ్రాడ్ మెటల్ వర్క్స్‌ను సందర్శించారు. ఆయనతో పాటు రష్యన్ ప్రధాని కోసిగిన్ కూడా వున్నారు.

ఇండియాతోసహా అనేక దేశాలకు యిక్కడ వస్తువులు తయారు చేస్తున్నారు. భారత నిపుణులు యిక్కడ శిక్షణ పొందుతున్నారు. వీరిని శ్రీ శాస్త్రి కలిశారు.

1917 అక్టోబర్ విప్లవం కార్యాలయం స్మోల్నిని వీరు తరువాత సందర్శించారు.

.....

భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గము ఫిలిప్పైన్స్‌కు పయనం

న్యూఢిల్లీ, మే 17

స్పీకరు సర్దార్ హుకుం సింగ్ నాయకత్వాన పార్లమెంటరీ ప్రతినిధి వర్గము ఒకటి నేడు ఫిలిప్పైన్స్‌కు బయలుదేరి వెళ్ళింది. వీరు పదిరోజులు అక్కడ పర్యటిస్తారు.

శ్రీమతి వయొలెట్ అల్వా, శ్రీలోక నాథ్ మిశ్రా, శ్రీమతి రామ్‌దులారి సిన్హా మొదలైనవారు ఈ ప్రతినిధి వర్గములో వున్నారు.

.....

పెండ్లివారి లారీకి ప్రమాదం సంభవించి ఇర్వురి దుర్మరణం

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17

పెళ్ళివారు ప్రయాణము చేస్తున్న లారీ ఒకదానికి ప్రమాదము జరిగిన కారణముగా కర్నూలు జిల్లాలోని బోగాడ గ్రామంవద్ద నిన్న ఉదయము చనిపోయినట్లు, నలుబదిరెండు మందికి గాయాలు తగిలినట్లు నేడిక్కడ పోలీసుశాఖ ప్రధాన కార్యాలయానికి వార్తలందాయి.

మృతులలో ఒకరు నంద్యాల అన్నపూర్ణ, మరొకరు కర్నూలుఅన్నపూర్ణలోనుచనిపోయినట్లు తెలియుచున్నది.

అతిథి మర్యాదలు అన్నింటినీ మించిన గౌరవం: శ్రీ శాస్త్రికి లభించినట్టు రష్యా ప్రజల భావన

మాస్కో, మే 17

సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి లెనిన్‌గ్రాడ్ పట్టణాన్ని స్వయంగా వెంటఉండిచూపి హృదయపూర్వక విడ్కోలు తెలిపారని పి. టి ఐ. విలేఖరి శ్రీ బి. ఆర్. భాట్స్ వాస్తున్నారు.

ఒక విదేశ ప్రధాని వెంట శ్రీకోసిగిన్ స్వయంగా వెళ్ళటం చాలా విశిష్టత కలిగిన ప్రధాన విషయమనీ, యీ రెండు దేశాల మధ్య పెనువేసుకున్న స్నేహానికి అవగాహనకు ఇదే ప్రబల నిదర్శనమనిపరిశీలకులుభావిస్తున్నారు.

సోవియట్ ఉన్నత నాయకులు తమ మధ్య ప్రగాఢ విశ్వాసాన్ని ఉత్పన్నం చేయగలగడం శ్రీ శాస్త్రి పర్యటనలో అతి ముఖ్యమైన విషయమనీ, అందువలన ఈ పర్యటన చాలా జయప్రదమైనదని పేర్కొనవచ్చునని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

బోల్షోయి థియేటర్‌లోకానీ, మాస్కోనుండి లెనిన్‌గ్రాడ్‌కు రైలులో వెళ్ళేటప్పుడు కానీ, ఉభయ నాయకులు జరిపిన అనధికార సంభాషణలు వారి సన్నిహితత్వం చాలా విస్తృత పరిధాన్యం కలిగినదైనట్లు భావిస్తున్నారు.

శ్రీ శాస్త్రి నిరాడంబరత, నిస్వార్థ వైఖరి, నిజాయతీ,పవర్తన సోవియట్ నాయకులను ప్రజలను వశపరుచుకున్నవనీ, అది వారికి వ్యక్తిగతంగానే కాక భారతదేశానికే పెద్ద విజయమనీ భావించబడుతున్నది. శ్రీ శాస్త్రి గాంధీ నెహ్రూలకు నిజమైన వారసుడు అనుపించుకున్నారని సోవియట్ పరిశీలకుడు ఒకరు అన్నారు.

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూను సోవియట్ ప్రజలు బాగా ఎరుగుదురు. ఆంతే కాక వారు ప్రజా నాయకుడనీ, ప్రపంచనాయకుడనికూడా సోవియట్ ప్రజలు ఎంతో గౌరవిస్తారు. వారిపట్ల అపారమైన గౌరవం సోవియట్ ప్రజలకు ఉండి యుండి కాబట్టి వారి వారసుడిని గురించి కూడా తెలుసుకోవనలెనని ఉత్సాహపడ్డారు. కాబట్టి శ్రీ శాస్త్రి పర్యటన ప్రభావం కేవలము సోవియట్ నాయకులు, ప్రభుత్వము భారత ప్రభుత్వాల మధ్యనే కాక సోవియట్ ప్రజల హృదయాల్లో కూడా మధురస్మృతులను సృష్టించి ఉభయ దేశాల స్నేహసంబంధం మరింత దృఢమయేందుకు దోహదం చేయగలదని కూడా ఈ పరిశీలకుడు అన్నాడు.

—....

పంజాబులో సిక్కులు తిరుగుబాటు చేశారట

పాకిస్తాన్‌లో దుష్ప్రచారము

న్యూఢిల్లీ, మే 17

పంజాబులో సిక్కులు తిరుగుబాటు చేశారనీ, భారత విమానాలు యీ తిరుగుబాటును అణచేందుకు లూధియానా జిల్లాలోను, మరికొన్ని చోట్ల బాంబుల వేయవలసివచ్చిందనీ పాకిస్తాన్ పత్రికలలో ప్రచురించి, రేడియోలో ప్రసారం చేసినవార్త శుద్ధ అబద్ధమని రక్షణశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు.

ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రస్తావించేంతవరకు దానిని భారత పత్రికలు తొక్కిపెట్టినట్టు పాకిస్తాన్ వార్తలలో ప్రసారం చేశారు.

ఇలాంటిచర్య ఏదీ పార్లమెంటులో జరగలేదని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

నిద్వాన్ ఖాన్ రేంజివద్ద భారత వైమానికులు శాబ్దుల శిక్షణలో పాల్గొంటున్న సమయంలో జరిగిన ప్రమాదాన్ని పార్లమెంటులో ప్రస్తావించారనీ, యీ సంఘటనపై పాకిస్తాన్ చిలవలు పలవలుగా అల్లినకథ యావత్తూ శుద్ధ అబద్ధమనీ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

హోంమంత్రినందాకు అలహాబాద్ హైకోర్టు సమన్లు

అలహాబాద్, మే 17

ఉత్తరప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ తేజ్‌బహదూర్ సింగ్‌ను రక్షణ నిబంధనల కింద నిర్బంధించడాన్ని సవాలుచేస్తూ దాఖలుచేసిన హెబియస్ కార్పస్ దరఖాస్తుపై అలహాబాద్ హైకోర్టు హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాకు నోటీసు జారీ చేసింది.

న్యాయమూర్తి వర్మ, గుప్త సభ్యులుగా గల డివిజన్ బెంచి యీనోటీసును జారీ చేసింది. సుప్రీంకోర్టు అడ్వొకేట్ దాఖలుచేసిన దరఖాస్తుపై ఈ నోటీసు జారీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సంతృప్తి చెందకపోయినా, శ్రీగుల్జారీలాల్ నందాచేసిన నిర్ణయంవల్ల యీ డిటెన్షన్ జరిగిందని యీ దరఖాస్తులో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించిన పిమ్మట యీడిటెన్షన్ ఉత్తరువు జారీ చేయడం అవసరమై దానిని జారీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తమ అఫిడవిట్‌లో దాఖలు చేసినట్లు పిటిషనర్ పేర్కొన్నారు.

శ్రీ నందా పార్లమెంటులో చేసిన ప్రకటనను కూడా ఈ సందర్భములో ఉదాహరించారు.

ఉదకమండలంలో చేసిన తప్పునకు శ్రీ ఖ్లేసీ పశ్చాత్తాపం

లండన్‌లో తన సంతకంతో ప్రకటన విడుదల

న్యూఢిల్లీ, మే 17

ఉదక మండలంలో తాను చేసిన తప్పునకు పశ్చాత్తాపాన్ని ప్రకటిస్తూ తాను అలా చేయకుండా ఉండియుండవలసినదని లండన్ సండే టైమ్స్ ప్రత్యేక విలేఖరి టామ్‌స్టేసీ లండన్‌లో నేడొక ప్రకటన చేశారు. ఈ ప్రకటనపయి ఆయన సంతకం కూడా ఉన్నది.

శ్రీ అబ్దుల్లాను కలిసేందుకు కలెక్టర్ తనను అనుమతించారని. శ్రీ అబ్దుల్లాను, మీర్జా అఫ్‌జల్ బేగ్‌ను, అక్కడి సెక్యూరిటీ అధికారులను తాను మోసగించి నమ్మించ చేశామని శ్రీ స్టేసీ తన ప్రకటనలో తెలిపారు.

(6 పేజీ 7వ కాలంచూడుడు)

—....

హైదరాబాద్, మే 17

కేంద్ర గనుల మంత్రి శ్రీ సంజీవ రెడ్డి జన్మదినోత్సవం సందర్భములో నగర కాంగ్రెస్ కార్యాలయంలో బజారులో ఈ నెల 19వ తేదీ సాయంత్రము 6 గంటలకు సభ జరుగుతుంది.

ఆబిడ్స్‌దుకాణంలో 36 రిస్టువాచీల చోరి

హైదరాబాద్, మే 17

ఆబిడ్స్‌లోని ఒక దుకాణము నుంచి రిపేలు రూపాయల విలువగల 36 రిస్టు వాచీలను దొంగిలించారు. దుకాణము పైకప్పునకు కన్నువేసి దొంగలు దుకాణంలో జొరబడ్డారు.

శిక్షణపొందిన రెండు పోలీసుకుక్కలను విడిచిపెట్టగా అవి ప్యాలెస్ టాకీసు కాంపౌండులోకి దారితీశాయి. పోలీసు దర్యాప్తు జరుగుతున్నది. ఇంకా ఎవరినీ అరెస్టుచేయలేదు.

ఆసియా క్రైస్తవ యువజన సభలు

మే 19 నుంచి నగరములో ప్రారంభం

హైదరాబాదు, మే 17

ఆసియా క్రైస్తవ యువజనసభలు మే 19నుంచి యిక్కడ ప్రారంభమవుతాయి.

జపాను, సిలోన్, పాకిస్తాన్ మొదలయిన వివిధదేశాలనుంచి 680 మంది ప్రతినిధులు హాజరు కాగలరని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ విక్టర్ మనోగరామ్ నేడు విలేఖరులతో అన్నాడు. బర్మా, మలేసియా ప్రతినిధులు కూడా హాజరవుతారు. 18-22 ఏండ్ల మధ్య వయస్కులే యీ సభలకు అధికముగా హాజరవుతారు. నైతిక ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడమే యీ ఉద్దేశమని మనోగరామ్ అన్నారు.

—×

హిందీ దురభిమానిని కాదు

డాక్టర్ లోహియా ప్రకటన

మద్రాసు, మే 17

హిందీ దురాభిమాని అని తమపట్ల దతీజాధి ప్రజలలోగల దురభిప్రాయాన్ని తాముతొలగించదలుస్తున్నామని డా॥ రామ్‌మనోహర్ లోహియా ఎం.పి. ఇక్కడ పేర్కొన్నారు.

మన దేశములోని అన్ని రాష్ట్రాలు దేశభాషలలో దేనినైనా లింక్‌భాషగా ఆమోదిస్తే హిందీప్రాంతమువారు ఆ నిర్ణయాన్ని ఆమోదించగలరని శ్రీలోహియా అన్నారు.

నిన్న సాయంత్రము లోహియా ఇక్కడి నుండి ఢిల్లీకి వెళ్ళిపోయినారు.

పశ్చిమ జర్మనీతో సూడాన్ తెగతెంపులు

ఖార్టుమ్, మే 17

పశ్చిమ జర్మనీతో సూడాన్ రాయబార సంబంధాలను తెగద్రుంపులు చేసుకొంటూ సూడాన్ మంత్రి మండలి నిశ్చయించింది.

పశ్చిమజర్మనీ ఇజ్రాయిల్‌తో రాయబార సంబంధాలు ఏర్పరచుకోవటముతో అనేక అరబ్ దేశాలు ఇదివరకే రాయబార సంబంధాలు త్రెంచుకొన్నాయి.

సైగాన్‌లో పేలుడు సంఘటన

22 విమానాల ధ్వంసం

సైగాన్, మే 17

ఇక్కడికి 12 మైళ్ళ దూరములోగల బియన్‌హో విమాన స్థావరంవద్ద అమెరికాకు చెందిన 22 విమానాలు నేడు పేలుడు సంఘటనలలో ధ్వంసమైనవి.

ఈ పేలుడు సంఘటనలు కేవలము ప్రమాదవశాత్తు జరిగినవనీ, వియట్‌కాంగ్ గెరిల్లాల చర్యకాదని అధికారికముగా ప్రకటించారు. 37 మందికి గాయాలైనవి.

——

జూన్ 4 నుండి జి.సి.ఐ.ఎమ్. కోర్సు సప్లిమెంటరి పరీక్షలు

హైదరాబాద్, మే 17

జి.సి.ఐ.ఎమ్ కోర్సు (ఆయుర్వేద-యూనాని), మోడర్న్, మెడిసన్, మాటిరియా మెడికల్‌లో ప్రభుత్వసప్లిమెంటరిపరీక్షలు 1966జూన్ 14నుండి ప్రారంభమవుతాయి. పరీక్షరుసుము రు.10 చెల్లించే ఆఖరితేది 4 జూన్. ఆలస్యముగా లేటు ఫీజు 2రు. లతో చెల్లించే ఆఖరితేది 7జూన్. ఈపరీక్షలు ఇచ్చేందుకు అర్హులైనవారు దరఖాస్తు పంపించవచ్చును. పరీక్షరుసుము హైదరాబాదు ఆయుర్వేద కళాశాల, నిజామియా తిబ్బీ కళాశాల ప్రిన్సిపాల్‌కి చెల్లించవచ్చును.

——

అమీర్‌పేట యువజన సంఘం

హైదరాబాదు, మే 17

అమీర్‌పేటలోని యువకబృందము వారు శ్రీ అమోలకరాంగారి అధ్యక్షతన ఎన్నికలు జరిపారు. ఈ క్రింద పేర్కొనబడినవారు ఎన్నికయిరి:

అధ్యక్షులు అమోలకరాం, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి కిషన్, ఉపకార్యదర్శి డి.కోటేశ్వరరావు, కోశాధికారి డి.లక్ష్మయ్య నలుగురితో కార్యవర్గం ఏర్పడినది. శ్రీ కిషన్ వందనసమర్పణ గావించిరి.

చాంద్ర విశ్వావసు సం॥
వైశాఖ కృష్ణ తదియ
రా 9-46 మూల తె 4-15
ఉ వ 10-30 మొ; 12-16వరకు
పునః రా వ 2-29 మొ 4-15వరకు
[శాలివాహనశకము 28-2-1887]
మంగళ వారము
18-5-1965

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18-5-1965
మంగళ వారము

చైనా అణు ఆయుధ ప్రదర్శనలు

-:o:-

చైనా మరొక అణు ఆయుధమును ప్రదర్శించినది. ఈ ప్రదర్శనము ప్రపంచానికి ఆశ్చర్యము కలిగించలేదు. నిజానికి యిటువంటి పని యేదో జరుగగలదని ప్రపంచ రాజకీయ పరిశీలకు లందరు ఊహించుచుండిరి. ఆ ఊహలకు అనుగుణముగానే చైనా మరొక అణ్వస్త్రము తన వద్ద నున్నదని లోకానికి చూపించినది. కొంత కాలము నుండి అణుశక్తి సమన్వితమైన రాజ్యముగా రూపొందుటకు చైనా తన యావచ్ఛక్తిని ఉపయోగించి కృషిజేయుచున్నది. ప్రపంచ అగ్ర రాజ్యాలలో ప్రముఖ స్థానము వహించి, ప్రపంచములోనే ఆధిపత్యము చెలాయించుటకు చైనా వేయుచున్న యెత్తుగడలలో అణు ఆయుధాల ఉత్పత్తి ప్రధానమైనది. అమెరికా రష్యాలతో సమాన స్థానమును సంపాదించవలెనని చైనా చేయుచున్న ప్రయత్నమునకు యీ అణు ఆయుధాలు ఉదాహరణములై యున్నవి.

ఈ అణు ఆయుధాల ప్రదర్శనము గావించుటలో చైనాని ర్ణయించుకొనుచున్న సమయ ముగమనించదగినది. రష్యాలో కృశ్చేవ్ అధికారము అంత మొందు సందర్భమున చైనా తనమొదటి అణుఆయుధమును ప్రదర్శించినది. కృశ్చేవ్ స్థానములో ప్రవేశించిన రష్యా నాయకులకు తనశక్తి నందరకు వెల్లడి చేయుటకు చైనా తన మొదటి అణు ఆయుధ ప్రదర్శనమును ఉద్దేశించినది. ప్రస్తుతము భారత ప్రధాన మంత్రి శ్రీలాల్‌బహద్దూర్ శాస్త్రి సోవియట్ రష్యాలో పర్యటనము చేయుచున్నారు; ఆకాలో ఆసియా ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులు సమావేశమైనారు; వియత్నాంలో అమెరికా సైనిక శక్తిని ప్రయోగించుచున్నది; రష్యా చైనాలమధ్య దినదినము అభిప్రాయ భేదాల అఖాతము విశాలమగుచున్నది. ఈ సందర్భమున చైనా తన రెండవ అణు ఆయుధమును ప్రదర్శించుటలో పెకింగ్ ప్రభుత్వము రాజకీయ ఉద్దేశాలను మనము సులభముగా అర్థము చేసుకొనవచ్చును.

చైనా అణుశక్తి సమన్వితమైన రాజ్యముగా రూపొందుట ప్రపంచానికి అత్యంత ఉపద్రవకరమైన సంఘటన. చైనా నాయకుల యుద్ధోన్మాదము అందరికి తెలిసియేయున్నది. ఏదోవిధముగా ప్రపంచ సంగ్రామము వచ్చుటకు అవసరమైన వాతావరణమునుసృజించి మానవ లోకమును వినాశనం గావించుట చైనా ఆశయము; విధానము. కాని యీ విషయమై ఆందోళన పడుటకూడ అనవసరము చైనాను యుద్ధోన్మాద పథమునుండి మరలించుట సాధ్యముకాని పని. అందుచేత విశ్వశాంతిని జగత్కల్యాణమును కాంక్షించి, అగ్ర రాజ్యాలైన అమెరికా, రష్యాలు వివేకముతో వ్యవహరించవలసి యుండును. అట్లు జరిగినచో చైనా అణు బాంబుల ఉత్పత్తిని గూర్చి ఆందోళన చెందవలసిన ఆవశ్యకత లేదు.

చైనా అణు అస్త్ర ప్రదర్శన ఫలితముగా ప్రపంచ రాజకీయాలలో ప్రత్యేకమైన పరిణామాలు యేమియును కలుగజాలవు. అంతర్జాతీయ రాజకీయ రంగములో యిందువలన గొప్ప మార్పులు రాబోవనియును రావని చెప్పవచ్చును. ఎందుకనగా అణుశక్తి రంగములో యింకనుచైనా ప్రాథమిక దశలోనే యున్నది. అమెరికా, రష్యాలతో యీరంగమున చైనా సమాన స్థానమును ఆక్రమించుట తత్క్షణమే సాధ్యముగాని పని. నిజమైన శక్తిగల రాజ్యముగా చైనా రూపొందుటకు యింకను అనేక సంవత్సరాలకాలము పట్టగలదు. అప్పటివరకు యీనాటి ప్రపంచ నాగరికత సంపూర్ణముగా అంతమొందుటయో లేక అణుశక్తి వలన మానవాళికి కలుగగల ఉపద్రవములను పూర్తిగా నివారించుటయో జరుగగలదు. కావున చైనాను గూర్చి ఉలికిపడవలసిన ఆవశ్యకత యేమియునులేదు. హిట్లర్, ముసోలినీ ప్రభృతుల యుద్ధోన్మాదం వంటిదే నేటి పెకింగ్ నియంతల సంగ్రామ కండూతి: సామ్రాజ్యదురహంకారము. భారత ప్రధాన మంత్రి ఉద్ఘాటించినట్లు రష్యా, అమెరికాలు వాస్తవిక దృక్పథముతో ఆలోచించి అణుశక్తి ఉపద్రవాలను నివారించుటకు, జగత్కల్యాణమును సాధించుటకు అవసరమైన కృషి గావించవలసి యుండును.

—....

అమెరికా ప్రస్తుత విధానం భారత-అమెరికా సంబంధాలకు హానికరం

భారతీయ జనసంఘం అధ్యక్షుని ఉదాటన

డెహ్రాడూన్, మే 17

అమెరికా సరఫరా చేసిన ఆయుధాలను పాకిస్తాన్ ఉపయోగించినట్లు రుజువైన తర్వాత కూడా అమెరికా తనదేమీ బాధ్యత లేనట్లు ఊరుకోవటం అమెరికా అంటే భారత దేశంలో అనుమానానికి తావు ఇస్తుందని, భారత-అమెరికా సంబంధాలు దెబ్బతిన వచ్చునే ఆందోళనను భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ నేడిక్కడ అన్నారు.

పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా మరో యుద్ధ రంగం భారత దేశం ప్రారంభించాలనేది తమ ఉద్దేశం కాదని, కాని దాడిని ప్రభుత్వం తిప్పికొట్టగలదనే విశ్వాసాని ప్రజలకు కల్గించాలని అంటూ, 18 సంవత్సరాల పరిపాలన తర్వాత కూడా ఇటువంటి రక్షణ ఏర్పాటు చేయలేక పోయినందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

బ్రిటన్ రాయబారం ఎలావుండంటే బ్రిటన్-పాకిస్తాన్ తరపున వకాల్తా పుచ్చుకొని, భారత దేశానికి ఇబ్బంది కలగకుండా చూడాలనే ధోరణిలో వుందని పేర్కొన్నారు.

మే 17 నుండి రైల్వే వారి సంరక్షణ ప్రదర్శనం

హైదరాబాద్, మే 17

భారతీయ రైల్వేవారు ఇంతక్రితం ఢిల్లీ, బొంబాయి నగరాల్లో ఏర్పాటు చేసిన సంరక్షణ ప్రదర్శన మే 17 నుండి 21 వరకు సికింద్రాబాద్ రైల్వే రిక్రియేషన్ క్లబ్‌లో కూడా జరుగుతుంది. ఈ ప్రదర్శనను మే 18వ తేదీ నుండి ప్రతిరోజు 9 గం॥ నుండి 12గం॥ వరకు సాయంత్రం 4 గం॥ల నుండి 8 గం॥ల వరకు ప్రజల దర్శించవచ్చును.

కాంగ్రెస్ ఓడిపోతే పెట్టుబడి దారులేమౌతారు?

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సూటి ప్రశ్న

మధుర, మే 17

కాంగ్రెసు సంస్థ ఓడిపోయి, ప్రజాస్వామ్యంలో విశ్వాసంలేని పార్టీ ప్రభుత్వంలోకి వస్తే మీరేమవుతారని కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ కామరాజ్ దేశంలోని పెట్టుబడి దారులకు ఒక ప్రశ్న వేశారు. కొంచెం ప్రశాంతంగా ఆలోచించుకొమ్మని ఆయన పెట్టుబడి దారులను అడిగారు.

ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ కొంత మంది వ్యతిరేకిస్తున్నా కూడా, కాంగ్రెస్ ప్రజాస్వామ్య, శాంతియుత పద్ధతులద్వారా సోషలిజాన్ని నిర్మించటానికి కంకణం కట్టుకొన్నదని శ్రీ కామరాజ్ ఉద్ఘాటించారు.

ధనికులు తమ ప్రయోజనాల దృష్ట్యానే అధికారంలో ఒక స్థిరమైన ప్రభుత్వం ఉండేలా చూడాలని అన్నారు.

—....

ఒరిస్సా కాంగ్రెస్‌లో రాజీ ప్రయత్నాలు

భువనేశ్వర్, మే 17

ఒరిస్సా కాంగ్రెస్‌లో అధికార వర్గానికి, అసంతృప్త వర్గానికి మధ్య రాజీ కుదర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. హరేకృష్ణ మెహతాబ్ విజయానంద్‌లు కలిసి సంప్రదింపులు జరుపుతున్నారు.

ఈ సందర్భంలో కాంగ్రెస్‌లోని అన్ని వర్గాల వారితోను సంభాషణలు ప్రారంభించవలసిందిగా పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బిజయ్ కుమార్ పాణిని వీరిద్దరు కోరినట్లు తెలుస్తున్నది.

అయితే తమ కోర్కెలను అంగీకరిస్తేనే కాని రాజీ సాధ్యంకాదని అసంతృప్త వర్గ నాయకుడు పవిత్ర మోహన్ ప్రధాన్ అంటున్నారు.

—....

సంప్రదింపులలో భారత్ ముందడి వైఖరి అలంబిస్తున్నదట

పాక్ పత్రికల ఋకాయింపు

కరాచీ, మే 17

కచ్ బాడవ ప్రాంతంలో కాల్పుల విరమణకు సమానమైన-హేతుబద్ధమైన విధానానికి భారత ప్రభుత్వం అంగీకరించడములేదని పాకిస్తాన్ ఆరోపిస్తూవుంది.

ప్రభుత్వ పరంగా నడిచే అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రత్యేక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు. సంప్రదింపుల చివరి రోజులలో భారత ప్రభుత్వం ముందడి వైఖరి వల్లనే చర్చల ప్రతిష్టంభన జరిగింది.

కచ్ బాడవ ప్రాంతంలో యుద్ధ విరమణలాంటి పరిస్థితి ఏర్పడినా, వివాదాన్ని పరిష్కరించాలనే ఆతురత పాక్‌కున్నా భారత దేశంలో పాకిస్తాన్‌కి విరుద్ధంగా యుద్ధ ప్రచారం సాగుతూనేవుందని ఈ ప్రకటన విమర్శించింది. — ....

వియత్నాం సమస్యపై ఇండియా సూచనలు

పథేట్ లావ్ ప్రతినిధుల విమర్శ

టోక్యో, మే 17

వియత్నాం సమస్య పరిష్కారానికి ఇండియా చేసిన సూచనలు అధ్యక్షుడు జాన్సన్ ఏప్రిల్ 7న సూచనల వంటివేనని కమ్యూనిస్టు పథేట్ లావో ప్రతినిధులుఖండించారని ఉత్తరవియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

ఇండియా తటస్థ దేశంకాని ఆలీన దేశంకాని కాదని యీ ప్రతినిధులు అన్నట్లు యీ వార్తా సంస్థ ప్రకటించింది. అమెరికా పట్ల ఇండియా మొగ్గు చూపుతున్నదని వీరన్నారు.

.....

చెంగోలు మంచినీటి సరఫరా స్కీము

ముఖ్యమంత్రిచేప్రారంభోత్సవం

హైదరాబాద్, మే 17

తాండూరు తాలూకా చెంగోలులో మంచినీటి సరఫరా పథకానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రు. 47వేలతో పూర్తిఅయిన ఈ స్కీము వలన 18 వందల గ్రామస్తులకు మంచినీరు లభించగలదు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షమంత్రి శ్రీ రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి మంచినీటిని సరఫరా చేసే పథకాన్ని ప్రభుత్వం అమలుజరుపదలుస్తున్నదని వీరు చెప్పారు. తాండూరుకు జొన్నల కొరతకలదని అంధ్రి నుండి తెప్పించుకునే బియ్యానికి మారుమహారాష్ట్ర, గుజరాత్‌లు ఆంధ్రకు జొన్నల సరఫరాచేయాలని కోరారు.

ప్రజాస్వామ్యానికి ఏర్పడిన ప్రమాదం

మాజీ మహారాష్ట్ర గవర్నరు శ్రీ ప్రకాశ హెచ్చరిక

వారణాసి, మే 17

బ్రిటిష్‌పద్ధతిపై మనం ఏర్పాటు చేసుకొన్న రాజ్యాంగచట్టం సామాన్య ప్రజల చిరకాల వాంఛితాల నీడేర్చుటలో విఫలమయినదని మాజీ మహారాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రకాశ నిన్న ఇక్కడ అన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని సుసంఘటితం చేయాలని అలాచేయక పోతే ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనమై అరాచకానికి ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు.

సామాన్య మానవుని మేధస్సుకు, మానసిక ప్రవృత్తికి అనుగుణ్యమైన జాతీయ మంత్రిమండలిని ఏర్పాటు చేసి దానిలో అతనుచురుకుగా పాల్గొంటూ జాతీయ భద్రతను సమగ్రతను కాపాడటానికి తోడ్పడేలా చూడాలని ఆయన అన్నారు.

సాంస్కృతిక సంఘం ఏర్పాటుచేసిన నెహ్రూ లెక్చర్సులో "ప్రజాస్వామ్యం-సామాన్య ప్రజలు" అనే విషయమై ప్రసంగిస్తూ మన శాసనసభలు, లోకసభలు యుద్ధ భూములయాయని విదేశాలలో మన వ్యవహారాలలో జెప్పే దొకటి, చేసేదొకటి అయిందని విచారాన్ని వ్యక్తం చేశారు.

—....

తాండూరుతాలూకాలో లిఫ్టు ఇరిగేషను స్కీము

ముఖ్యమంత్రిచేప్రారంభోత్సవం

హైదరాబాద్, మే 17

తాండూరు తాలూకా చెన్నూరు గ్రామంలో కాగ్నానది ఒడ్డున లిఫ్టుఇరిగేషన్ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రారంభోత్సవము చేశారు. రు. 60 వేలతో అమలుపరచబడే ఈస్కీమువలన 280 ఎకరాల భూమి సేద్యంలోకి వస్తున్నది. యీ నదిపై మొత్తం 8 లిఫ్టు ఇరిగేషన్ స్కీములు చేపట్టబడినవి. ఇవన్నీ ఈ సంవత్సరాంతములోగా పూర్తి అవుతవి. వీనిక్రింద 15 వందలనుండి 2 వేల యెకరాల భూమి సేద్యంలోకి వస్తుంది.

ముఖ్యమంత్రి లిఫ్టు ఇరిగేషన్ స్కీముకు ప్రారంభోత్సవము చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమానికి ప్రభుత్వ తోడ్పడలుస్తున్నదన్నారు. రైతులకు అయిల్ పంపులు ఇవ్వించగలదని ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు రైతులు ఉపయోగించుకొని యెక్కువ ఆహార ధాన్యాల ఉత్పత్తి చేయాలని కోరారు.

....—

"చైనా తన బాంబును భారత్‌కి విరుద్ధంగా ఉపయోగిస్తుంది"

భారత్‌కూడా అణుబాంబు ఉత్పత్తి చేయకతప్పదని శ్రీ వాజ్‌పేయి హెచ్చరిక

ఆగ్రా, మే 17

దేశరక్షణ కోసము అణుబాంబును ఉత్పత్తిచేయమనే తప్పిదానికి ప్రభుత్వము బాధ్యతవహించకూడదని జనసంఘ్ నాయకులు శ్రీ ఎ.బి. వాజపేయీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

చైనా తన రెండో అణుబాంబును పేల్చిన తర్వాత భారతదేశము ఈ విషయంలో ఇంకేమాత్రం సంకోచించ అవసరంలేదు. చైనా తన అణుశక్తిని అమెరికాపైగాని రష్యా ఇంకా ఇతర దేశాలపైగాని ఉపయోగించబోవడము లేదు. భారతదేశానికి విరుద్ధముగా చైనా తన అణుబాంబులను తప్పక ఉపయోగిస్తుందని శ్రీ వాజపేయి అన్నారు.

.....

దేశరక్షణ చట్టం క్రింద రైలింజన్ డ్రైవరు అరెస్టు

మిలిటరీ రైలును నడిపించటానికి నిరాకరణ

జామనగర్, మే 17

ఒక మిలిటరీ రైలును షంటింగ్ చేయటానికి ఒక రైలింజన్ డ్రైవరు నిరాకరించినందుకుగాను దేశరక్షణ చట్టము క్రింద మొన్న అరెస్టు చేయబడ్డాడు.

అహమదాబాదు, రాజకోట, బరోడా, బొంబాయి నుంచి ఉన్నత పోలీసుఅధికారులు వచ్చి విచారణ సాగిస్తున్నారు.

సరిహద్దులనుండి ముస్లిములను ఖాళీ చేయించాలి

దేశరక్షణకు ఇది అవసరమని దీనదయాళ్ ఉపాధ్యాయ సూచన

హైదరాబాద్, మే 17

కచ్‌లోని రాన్ ప్రాంతములో పాకిస్తాన్ దురాక్రమణ దారుల తిప్పికొట్టడానికి భారత ప్రభుత్వం గట్టిప్రతీకార చర్యలు తీసుకోవాలని అఖిలభారత జనసంఘ కార్యదర్శి దీనదయాళ్ ఉపాధ్యాయ ఇక్కడ అభిప్రాయపడినారు. బ్రిటిష్ మధ్యవర్తిత్వ ప్రతిపాదనలవల్ల ఏమీ ప్రయోజనము లేదన్నారు.

ఇండియా- పాకిస్తాన్ సరిహద్దులో పదిమైళ్ళలోపుగల ముస్లిములనందరిని ఖాళీ చేయించి యితర ప్రాంతాలకు పంపాలని భారత భూభాగములోకి పాకిస్తాన్ విద్రోహులు ప్రవేశించకుండా చేయుటకు ఇదిఒక్కటే మార్గమని ఉపాధ్యాయఅన్నారు.

దేశరక్షణకొరకు ఇట్టిచర్యను తీసుకొనకతప్పదన్నారు. సరిహద్దు ప్రాంతాలనుండి ముస్లిముల ఖాళీ చేయించడము దేశలౌకిక తత్వానికి విరుద్ధం కాదన్నారు వీరు.

శ్రీ ఉపాధ్యాయభారతదేశంగూడ అణుబాంబులసిద్ధం చేయాలనికోరారు. చైనా రెండవ అణు బాంబును పేల్చి చూచిందని మనదేశరక్షణను ఇనుమడించడానికి కొంతకృషి జరుగుతున్నా చైనా- పాకిస్తాన్‌ల దురాక్రమణను సమర్థంగా ఎదుర్కొనడానికి యింకా చేయవలసినది చాలా ఉన్నదన్నారు వీరు. మన సైనికశక్తిని ద్విగుణీకృతం చేయాలని అధ్యాయుధాలతో సహా అధునికాయుధ సంపత్తిని సైన్యానికి సమకూర్చాలనిశ్రీఉపాధ్యాయ సూచించారు.

మానాకనుమ పైపు ఇటీవల భారత భూభాగములోనికి చైనా సైనికులు చొచ్చుకొని వచ్చారంటే ఇండియా టిబెటు సరిహద్దుకావలా సరిగా జరుగడములేదని అర్థమవుతున్నదని సరిహద్దులలో ఎప్పటికీ ఉద్రిక్తతల పరిపోషిస్తూ భారత భూభాగాల చైనాపాకిస్తాన్‌లు క్రమంగా కాజేయ చూస్తున్నాయని ఉపాధ్యాయ హెచ్చరించారు.

అబ్దుల్లా, బేగ్‌లను రాజద్రోహ నేరంక్రింద విచారణ చేయాలి

దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రకటన

హైదరాబాదు, మే 17

షేక్ అబ్దుల్లా, మీర్జాఅఫ్జల్ బేగ్‌లను నిర్బంధంలో వుంచడం చాలదని, వారిని రాజద్రోహనేరంక్రింద విచారణ చేయాలనీ జనసంఘ కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడిక్కడ విలేఖరులతో అన్నారు. నిరుడు వీరిపై ఉపసంహరించుకొన్న కేసును తిరిగి విచారణచేయాలని ఆయన అన్నారు.

జమ్మూ-కాశ్మీరులోని బ్లైండ్ ఫ్రంట్‌ను నిషేధించి, మౌలానా మసూదిని, కద్రాను నిర్బంధించాలన్నారు.

అబ్దుల్లా, బేగ్‌లపట్ల ప్రభుత్వము ఉదాసీనముగా వున్నదని ఆయన విమర్శించారు.

అబ్దుల్లావిషయంలో కీ॥శే॥ ప్రధాని నెహ్రూకు తప్పుడు సమాచారము అందచేసి ఆయన విడుదలకోసం కృషి చేసినవారు అబ్దుల్లా దేశద్రోహపాత్రతను సమర్థిస్తున్నారనీ, ఢిల్లీలో కూడా అబ్దుల్లా అనుకూలవర్గం రంగములోకి వస్తున్నదనీ ఆయన అన్నారు.

జయప్రకాష్ రాజాజీలు అబ్దుల్లా పై వెలిబుచ్చిన అభిప్రాయాలను లక్ష్యపెట్టవలసిన అవసరంలేదని ఆయన అన్నారు.

లెనిన్‌గ్రాడ్‌లో శ్రీ శాస్త్రిచే అజ్ఞాత వీరులకు శ్రద్ధాంజలి

లెనిన్‌గ్రాడ్, మే 17

గత ప్రపంచయుద్ధంలో నాజీ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడి లెనిన్‌గ్రాడ్‌ను వీరోచితముగా కాపాడిన సాహసికవీరుల సమాధులపై పుష్పగుచ్ఛాలను సమర్పించి భారతప్రధాని లాల్‌బహద్దర్ శాస్త్రి నిన్న శ్రద్ధాంజలిని అర్పించారు.

సోవియట్ మాతృభూమికి చిహ్నముగా ఒక స్త్రీమూర్తిచేతిలో పుష్పమాలతో నిలుచున్న విగ్రహంఎదుట టోపీతీసివేసి శ్రీ శాస్త్రి నిలుచున్నప్పుడు సోవియట్ మిలిటిబ్యాండ్ చోపిన్స్ సంతాపగీతం వాయించింది.

నాజీలకు చేతిక్కకుండా తమదేశాన్ని కాపాడి మృతిచెందిన వేనకువేల అజ్ఞాతవీరుల స్మృతిలో ప్రశంసిస్తూ రచించబడ్డ కవితలలోని భాగాలని శిలలపై చెక్కినవాటిని శ్రీ శాస్త్రి శ్రద్ధతో తిలకించారు. వాటిలో ఒకవాక్యం "ఎవరిని మరచిపోము, దేనిని మరచిపోము" ఈ జాతీయ సమాధులదగ్గరికి శ్రీ శాస్త్రితోపాటు రష్యాప్రధాని శ్రీ కొసగిన్ కూడా వచ్చారు.

.....

'మోడర్న్‌రివ్యూ' సంపాదకుని మృతి

కలకత్తా, మే 17

మోడర్న్‌రివ్యూ, ప్రవాసివ్యతిరేక సంపాదకులు శ్రీ కేదార్ నాథ్ ఛటర్జీ నిన్నరాత్రి ఇక్కడి ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగినతర్వాత చనిపోయారు. మృతిచెందినపుడు వారి వయస్సు 74 సం.లు.

శ్రీ ఛటర్జీకి భార్యా సలుగురు కూతుళ్ళు వున్నారు.

తెలికమ్యూనికేషన్ శతాబ్ది ఉత్సవాలు

న్యూఢిల్లీ, మే 17

అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ శతాబ్ది ఉత్సవాలు నేడిక్కడ కేంద్ర ప్రభుత్వ కమ్యూనికేషన్‌లశాఖ ఆధ్వర్యాన జరిగాయి.

విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన ఈ ఉత్సవాలకు కమ్యూనికేషన్‌ల శాఖ ఉపమంత్రి డా॥ వి. భగత్ అధ్యక్షత వహించారు. వార్తా సౌకర్యాలు పెరగడముతో వివిధ దేశాల మధ్య సంబంధాలుపెరిగాయనీ, జాతీయ సరిహద్దులు దేశాలమధ్య ఆటంకంగా లేవనీ శ్రీ భగత్ అన్నారు.

అంతర్ ప్రభుత్వ సంస్థలలో కల్లా అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ పురాతనమైనదనీ, మానవ సంక్షేమంలో ప్రముఖపాత్ర వహించ ప్రపంచ సహకారాన్ని ఇది ప్రోత్సహించిందనీ శ్రీ భగత్ అన్నారు.

.....

రేవు కార్మికుల వేతనాల సంఘం

బొంబాయి, మే 17

పోర్టు, డాక్ కార్మికుల వేతనాల సంఘం మొన్న 13, 14 తేదీల్లో సమావేశమై యజమానులు, కార్మికుల కోసం ఒక ప్రశ్నావళిని తయారు చేశారు. ఈ ప్రశ్నావళికి మూడు నెలల లోగా జవాబులివ్వాల్సివుంది.

ఈ సంఘం ఇదివరకే తాత్కాలిక భృతిఇవ్వాలని సూచనఇవ్వటం దానిని ప్రభుత్వం అంగీకరించటం జరిగింది.

—....

వివాహము

ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు సూపరింటెండెంటు శ్రీ కె. నారాయణ రెడ్డికి, చి॥ల॥సౌ॥ అనూరాధతో 12 వ తేదీన వివాహము జరిగినది.

ఖాదీ బోర్డు అధ్యక్షులు శ్రీ అనగాని భగవంత రావు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎస్. వేములు, నీరాఆర్గనైజరు శ్రీ జి. నారాయణ రావు మరియు బంధుమిత్రులు వివాహాన్ని తిలకించిరి.

విదేశాంగ విధానం పునః పరిశీలన

అవసరమని జనసంఘం కార్యదర్శి శ్రీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రకటన

హైదరాబాద్, మే 17

ప్రస్తుతము ఇండియాకు ఒక నిర్దుష్ట విదేశాంగ విధానంలేదని, జాతీయ శేయస్సును దృష్టిలోఉంచుకొని నిర్దుష్ట విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవాలనీ జనసంఘ కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడిక్కడ విలేఖరులతో అన్నారు.

అమెరికా-రష్యాలు రెంటితోను ఇండియా సంబంధాలు ఏర్పాటుచేసుకోవాలనీ, వీరిద్దరిలో ఎవరితోకూడా విరుద్ధం తెచ్చుకోనేచర్యలకు దిగరాదనీ శ్రీ ఉపాధ్యాయ అన్నారు. ఈ పని చేయడం కష్టంకాదన్నారు.

విదేశ వ్యవహారాల్లో జనసంఘము ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తున్నదనీ ముఖ్యంగా దురాక్రమణదారులపట్ల అనుసరించవలసిన విధానంలో ప్రజాభిప్రాయమే జనసంఘం అభిప్రాయమని శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

సరిహద్దు సమస్యపై జనరల్ ఎన్నికలు జరిగితే, జనసంఘానికి అత్యధిక ఓట్లు రాగలవని ఆయనఅన్నారు.

సరిహద్దు సమస్యపై మంత్రివర్గం రాజీనామా కోరదలచుకోలేదని శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

దేశరక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాల్గవ ప్రణాళికను రూపొందించాలనీ, యిదివరకటి ప్రణాళికలు కల్పించిన వ్యత్యాసాలను తొలగించాలని జనసంఘ నాయకుడు అన్నారు. ప్రణాళికసంఘం తయారు చేసిన నాల్గవ ప్రణాళికపాతపంథాలోనే వున్నదని ఆయన విమర్శించారు.

ఈ ప్రణాళిక మన దేశరక్షణ అవసరాలకు అవకాశం కల్పించలేదు, సామాన్యప్రజల జీవితావసరాలను యిది తీర్చడంలేదు అని ఆయనఅన్నారు నాల్గవ ప్రణాళి ధోరణిని పూర్తిగా మార్చివేసి దేశరక్షణకు దానిలో ప్రాధాన్యత యివ్వాలని ఆయన సూచించారు.

....—

"రేవులనుండి ఆహార ధాన్యాలతరలింపుచురుకుగా సాగుతున్నది"

శ్రీ రాజబహదూర్ ప్రకటన

బొంబాయి, మే 17

దేశములో పెద్ద రేవులలోని వున్న ఆహారధాన్యాలను తరలిస్తున్న కార్యక్రమం చురుకుగా సాగుతూ వుందని కేంద్ర రవాణామంత్రి శ్రీ రాజబహద్దూర్ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఈరేవులలో ఏప్రిల్ మాసములో 7.68 లక్షలటన్నుల ధాన్యాలను తరలించారని, ఈ నెలలో ఈ తరలింపు 9.81 లక్షలటన్నులకు పెరుగుతుందని ఆయన వివరించారు.

లేఖాస్త్రం

గద్వాలలో బ్యాంకు శాఖాధికారి అవసరం

అయ్యా!

హోటల్స్, దుకాణాలు ఇతర వ్యాపారస్థలాలలో పనిచేసే కూలీలు కార్మికులు సుమారు రెండువేలమంది ఉన్నారు. గద్వాల పట్టణములో లేబర్ (కార్మికశాఖ) అధికారులు ఎవరూ లేరు.

అక్కడివారంతా ప్రతివిషయానికి వనపర్తి వెళ్ళవలసి వస్తుంది. దూరముగా ఉన్న ప్రాంతాలలో పర్యవేక్షించవలసినంటే వనపర్తి లేబర్ అధికారి తగు శ్రద్ధ చూపలేకపోతున్నారు. కనుక ప్రభుత్వము ఈ విషయములో శ్రద్ధ గైకొని గద్వాలలో కార్మికశాఖాధికారి నొకరిని తక్షణము నియమించవలెనని కోరుతున్నాను.

ఇట్లు

హోటల్ వర్కర్స్ యూనియన్
గుమాస్తాలసంఘం (గద్వాల)

.....

కర్నూలుపట్టణంలో విద్యుచ్ఛక్తి

అయ్యా!

కర్నూలు పట్టణంలో విద్యుత్ సరఫరా ప్రతిరోజు దాదాపు అన్నిముఖ్య వేళలలో ఆగిపోతున్నందున ప్రజలుచాల ఇబ్బంది పడుచున్నారు.

రాత్రిపూట భోజనంచేసే వేళలో ముఖ్యాన్నము వార్తలువినేటప్పుడు; ఇంకా సినిమాలసంగతి చెప్పనవసరము లేదు. దీనివల్ల తమఇళ్ళకు విద్యుచ్ఛక్తి సరఫరావుంటే ప్రతివారు కష్టపడుచున్నారు. ప్రస్తుతం వెన్నెలరాత్రులకొంచెం రహదారి కనబడుచున్నది. చిన్నచిన్న సందులలో చాలకష్టముగా వున్నది. ఈ ఆగిపోవడానికి కారణము ప్రజలకు బోధపడుటలేదు. విద్యుచ్ఛక్తి డివిజనల్ కార్యాలయం వారిని అడిగినా సమాధానం ఇవ్వరు.

విద్యుచ్ఛక్తి పరిస్థితి, కర్నూలుపట్టణములో నేగాక జిల్లాఅంతట ఇలాగే వున్నదని తలుస్తున్నది వ్యాపారస్తులు తమ దుకాణాలను మూసేముందు తెక్కలు పెట్టేటప్పుడే దీపాలు ఆరిపోకుండవలని వారు చాల ఆందోళన పడుతున్నారు.

ఇట్లు

ఆర్. వి. శేషాద్రి

.....

శ్రీ నిత్యానంద కనుంగో నైరోబికి రాక

నైరోబి, మే 16

కూర్పు ఆఫీసులో భారతీయ విమానాలు దిగడానికివున్న హక్కుల సమస్యపై చర్చలు జరపడానికి నిన్న కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ఇక్కడికి వచ్చారు.

శ్రీ కనుంగో ఇంకా ఆయన బృందానికి విమానాశ్రయంలో భారత హైకమీషనర్ శ్రీ ఆర్. కె. టాండన్, ఇంకా ఇతర కెన్యా అధికారులు కలిశారు.

శ్రీ కనుంగో కూర్పు ఆఫీస్ పాధారణ సర్వీసస్ సంస్థ మంత్రిత్వశాఖ తరపున ప్రాతినిధ్యం వహించి పిల్ బిటాచూర్‌తో విమానయాన హక్కులపై చర్చలు జరుపుతారు.

×....

"అధికపరువువాడకంతో స్వయంసమృద్ధిని సాధించవచ్చును"

డా. రాంధవా వివరణ

గౌహతి, మే 17

వ్యవసాయ ఉత్పత్తులకోసం అవసరమైనన్ని ఎరువులు ప్రభుత్వం సమయానికి సరఫరా చేయగలిగితే రెండేళ్ళలోగానే భారతదేశం స్వయం సమృద్ధిని సాధించి ఇతర దేశాలపై ఆధారపడకుండా వుండగలదని సాంద్ర వ్యవసాయ ప్రాంత పథకం డైరెక్టర్ జనరల్ డా॥ యమ్. యస్. రాంధవా చిన్న అన్నారు.

గత సంవత్సరమే ఈ సాంద్ర వ్యవసాయ ప్రాంత పథకం చేపట్టామని, ఇంతవరకు దేశంలోని సారుబడి కింద కిక్కి వచ్చే భూమిలోని ఒకదోవంతు భూమిని ఈ కార్యక్రమం క్రింద కి తీసుకవచ్చి విజయవంతమైన ఫలితాలను చూపెట్టామని ఆయన పత్రికా విలేఖరులతో చెప్పారు. ఎక్కడైతే ఈ పథకాన్ని విజయవంతగా అమలు చేశారో, వటంలో మూడితల వృద్ధి జరిగిందని ఆయన అన్నారు.

ఈ మాతన సాంద్ర వ్యవసాయ పథకం అనుసరించి అధికంగా ఎరువుల్ని వాడి, చేలకువస్తే క్రయ కీటకాలిల్ల ధ్వంసం చేయడానికి శాస్త్రీయ పరికరాలతో ముందు వాడడం గురించి ప్రాధాన్యం ఇవ్వబడిందని డా॥ రాంధవా అన్నారు.

15వ అఖిలభారత గ్రంథాలయ మహాసభ

మైసూరు, మే 17

ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ ఆధ్వర్యంకింద 1965 జూన్ 17 - 19 తేదీలలో మైసూరులో, మైసూరు యూనివర్సిటీ ప్రాంగణములో 15 వ అఖిలభారత గ్రంథాలయ మహాసభ సమావేశం జరుగనున్నది. దీనికి అధ్యక్షులు ప్లానింగ్ కమిషన్ సభ్యులు డాక్టరు వి. కె. ఆర్. వి. రావు. మైసూరు యూనివర్సిటీ ఉపాధ్యక్షులు డాక్టరు కె. ఎల్. శ్రీమాలి ను మహాసభను ప్రారంభిస్తారు. మహాసభతో పాటు "నాల్గవ పంచవర్ష ప్రణాళికలో గ్రంథాలయాల"ను గురించిన గోష్ఠి జరుగును.

ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ సభ్యులందరు ప్రతినిధి రుసుమును చెల్లించకుండ మహాసభలను, గోష్ఠిలోను పాల్గొనవచ్చును. ఈ సంఘ సభ్యులుగ నున్న సంస్థలు, గ్రంథాలయ సంఘములు వాటి అధికార ప్రతినిధుల పేర్లను దిగువ చిరునామాకు పంపవలెను. సభ్యులు కానివారు కూడ ఒక్కొక్కరు రు. 6/-లు ప్రతినిధి రుసుము చెల్లించి మహాసభకు హాజరు కావచ్చును.

ప్రెజిడెంటు, ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్, సి/ఓ ఢిల్లీ - పబ్లిక్ లైబ్రరీ ఎస్.పి ముఖర్జీ మార్గు, ఢిల్లీ-6

ఈ మహాసభలో పాల్గొనువారికి రైల్వే ఛార్జీలో ఏతరగతిలో ప్రయాణం చేసినను సగంఛార్జి తగ్గింపు ఇవ్వబడును. దీనికి కావలసిన దరఖాస్తు ఫారములు కావలసినవారికి పంపుదురు

గోష్ఠి నిమిత్తం పంపబడు వ్యాసములు అచ్చవుతున్నవి. వీటిని ప్రతినిధులకు ముందే పంపుదురు. గోష్ఠిలో చర్చించబడనున్న విషయములపై యే దైనా వ్యాసం వ్రాయదలచినవారు దీనిని 1965 జూన్ 1 వ తేదీ నాటికి చేరునట్లు పంపవలయును.

ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ సభ్యులు కాగోరు వ్యక్తులు రు 5-00 సంస్థలు రు. 25-00 వార్షిక చందా చెల్లించవలయును. కోరువారికి దరఖాస్తు ఫారములు పంపబడును.

అమీర్‌పేటలో ప్రకృతి చికిత్సా శిక్షణ శిబిరం

హైదరాబాదుమే 17.

25వ అఖిలభారత ప్రకృతి చికిత్సా శిక్షణ శిబిరం అమీర్ పేట్ లోని ప్రకృతి చికిత్సాలయంలో మే 28 నుండి జూన్ 2 వరకు జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్ ఈ శిబిరానికి పారంభోత్సవంచేస్తారు ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి లాల్ ఈ పారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

దేశం పలుప్రాంతాలనుండి ఈ శిబిరానికి దాదాపు 600 మంది అభ్యర్థులు శిక్షణ నిమిత్తం రావచ్చునని అంచనా పడుతున్నది.

డా॥ వియత్నాం సైనికులు 25 మంది వధ

సైగాన్, మే 17

సైగాన్‌కు ఈశాన్యంగా 65 మైళ్ళ దూరంలో కమ్యూనిస్టు వియట్ కాంగ్ గెరిల్లాలు హంచివుండి ఒక వాహనంపై దాడిచేసి 25 మంది ప్రభుత్వ సైనికులను, ఇద్దరు అమెరికా సైనిక సలహాదార్లను హతమార్చారు. 12 వాహనాలను కూడా గెరిల్లాలు ధ్వంసం చేసినట్లు అమెరికా సైనిక ప్రతినిధి అన్నారు.

పైటర్ విమానాలను, ఆయుధాలతో కూడిన హెలికాప్టర్లను, సహాయక బృందాలను ఆ ప్రాంతానికి పంపించారు. కాని గెరిల్లాల కనిపించలేదు.

గాయపడిన ప్రభుత్వ సైనికులు ఆ ప్రాంతమంతా భాగీయిలారు

సాంగ్బి ప్రాంతం లోసోదాచేస్తున్న ప్రభుత్వ సైన్యాలు గత మంగళవారం ఒక వియట్ కాంగ్ దళాన్ని ఎదుర్కొన్నాయి. యీ యుద్ధంలో దాదాపు 180 మంది వియట్ కాంగ్ సైనికులు మరణించారు.

....×—

నెల్లూరు జిల్లాలో శ్రీ సంజీవయ్య పర్యటన

హైదరాబాదు, మే 17

కేంద్ర కార్మిక, ఉద్యోగ కల్యాణ శాఖల మంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఈ నెల 28 నుంచి జూన్ 5 వ తేదీ వరకు తిరుపతి, నెల్లూరు జిల్లాలలో పర్యటిస్తారు. మే 31 ఆదివారం ఉదయం అయిన గూడూరునుంచి బయలుదేరి తిరుపతి వెళ్ళుతారు. జూన్ 2 బుధవారంవరకు తిరుపతిలో వుంటారు. జూన్ 3 గురువారం ఉదయం 8-30 గంటలకు కారులో తిరుపతినుంచి బయలుదేరి మధ్యాహ్నం 13 గం. కు నెల్లూరు చేరుతుంటారు అదేరోజున సాయంత్రం 4-15 గంటలకు బయలుదేరి ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వెళ్ళుతారు.



న్యూయార్క్‌లో నెహ్రూ జీవితంపై ఏర్పాటు చేయబడిన ప్రదర్శనలో ఒక విభాగం.

ప్రధాని శ్రీశాస్త్రి సోవియట్ సందర్శన-ఒకపరిశీలన

భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి సోవియట్ యూనియన్‌లో ఘనస్వాగతం లభిస్తూండంతోటే, రాజకీయంగా ఆయనపర్యటన మనకు లాభకరంగా పరిణమిస్తూందంటే మనము ఆశ్చర్యపడాల్సినపనిలేదు.

గత కొన్ని సంవత్సరాలుగా సోవియట్ మనకు మిత్రదేశముగా వుంటూ వచ్చింది. మనదేశంలో భారీ పరిశ్రమలను, మన కాళ్ళమీద మనం నిలబడటానికి తోడ్పడే పరిశ్రమలను నిర్మించటంలో మనకు సహాయపడుతూ వచ్చింది. భారత-చైనా సరిహద్దు తగాదాలో భారతదేశంపైన నిలబడింది మనకూ పాకిస్తాన్‌కు మధ్య కశ్మీరుసమస్యలో మూలకారణమైన కాశ్మీర్ సమస్యపై భారతపైఖరిని బలపరుస్తూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమనే విషయంలో తనపైఖరిని ఎప్పుడూ మార్చుకోలేదు.

ఇటుపైపునుంచి కూడా భారతదేశం సోవియట్‌లో ఇటీవల వచ్చిన మార్పులను గమనిస్తూ, వాటిని హర్షించింది. శాంతియుత సహజీవనం, యుద్ధవ్యతిరేకత అనే సిద్ధాంతాలకోసము ఎంతదూరమైనా పోవటానికి సోవియట్ చూపుతున్న సంసిద్ధతను బలపరిచింది. అనే అంతర్జాతీయ సమస్యలపై సోవియటుపైఖరిని సమర్థిస్తూవచ్చింది.

ఈ విధంగా ఇటీవలి కాలంలో రెండు దేశాలమధ్య స్నేహ సద్భావాలు తప్ప మరే ఇతర పొరపాటులేకుండా పాకిపోతున్న మనసంబంధాల దృష్ట్యా శ్రీ శాస్త్రి లభించిన స్వాగతం అనుకోని విషయమేమీ కాదు

ప్రత్యేకముగా నేటి పరిస్థితులు పరిశీలనగా తోస్తున్నాయి. ప్రధాని శాస్త్రి అమెరికా పర్యటనను చాలా దగ్గరగా, మొరటుగా, కరకుగా అమెరికా అధ్యక్షులు జాన్సన్ వాయిదావేయటం దానిని సమర్థించుకోవటానికి పూనుకోవటం, అమెరికా ఆయుధాలను పాకిస్థాన్ భారతదేశానికి వ్యతిరేకముగా ఉపయోగించటం జరుగుతుందనేఫిర్యాదులపై కమన్వాస్తి మట్లాడకుండా కూర్చోవటం-ఇవన్నీ భారత-అమెరికన్ సంబంధాలల్లో కొంత క్లిష్టత, కొంత విచారకర పరిస్థితి తెచ్చిపెట్టాయి. మామూలుగా అమెరికాను చాలగట్టిగా సమర్థించే వర్గాలు సైతం అమెరికాయొక్క తీర్పులకు జవాబుచెప్పలేక ఇరుకునపడ్డాయి. భారతదేశంలో అమెరికాకు అనుకూల వాతావరణం ఏర్పడివున్న పరిస్థితిలో సోవియట్ యూనియన్ మన ప్రధానిశాస్త్రికి అపూర్వమైన, ఆదరణీయమైన, ఆప్యాయతతో కూడిన స్వాగతాన్నియిచ్చి, రాజకీయముగా తాను లాభపడటానికి కూడా ప్రయత్నించినట్లు తోచటంలేదని అనుకోవటానికి వీలు లేదు.

అంతేకాదు. మనప్రధాని నిరాడంబరత్వం, సరళస్వభావం, ముచితనము ఎవరిని సమ్మోహితులను చేయదు? అచ్చముగా గాంధీజీ గుణగణాలను, భారతదేశ ఆధ్యాత్మికతనను, పుణికి పుచ్చుకొన్న వ్యక్తి మన ప్రధాని. అటు సోవియట్ నాయకులు, ప్రజలు కూడా రాజకీయంగా చూచుకొంటే కొంచెం కరకు స్వభావం గలవారే అయినా, వ్యక్తులుగా చాలా నెమ్మది స్వభావం, లోలోగుడె గలవారు, యుద్ధంలో అపార నష్టాలను భరించిన ప్రజలు బట్టి మానవత, కారుణ్య స్వభావాలు కల్గినవారు.

మరో విషయం కూడా వుంది. అటు కృశ్చేవ్ స్థానే కొత్త నాయకత్వం వచ్చింది; ఇటు నెహ్రూ మరణంతో ఇక్కడ కూడా కొత్త నాయకత్వం వచ్చింది. ఇరువురు ఒకరొకరు తెలుసుకోవటానికి ఈ పర్యటన చాల చక్కని సందర్భం.

మన దేశం ఏకూటమిలో చేరలేదు ఇరుపక్షాలతోనూ సఖ్యంగానే వుంటూంది. ప్రపంచంలో ప్రతిఘటన యెలా దాని మంచి చెడ్డల ఆధారంగాతన వైఖరిని నిర్ణయించుకొంటూ వస్తూంది. ప్రధానముగా మన దేశ ప్రయోజనాల దృష్ట్యా, శాంతి ప్రయోజనాల దృష్ట్యా తన విధానాలను రచించుకొంటూ వుంది. కాగా ఇటు మాస్కో వెళ్ళినా, అటు వాషింగ్టన్ వెళ్ళినా మనకు ఇలాంటి ఆదరణే లభించుతుంది. అమెరికా అధ్యక్షుడు ప్రధాని పర్యటన వాయిదా వేయకుండా వుంటే శ్రీ శాస్త్రి వాషింగ్టన్ వెళ్ళినా ఇలాంటి సన్మానమే లభించి వుండేదని అనుకోవటానికి అవకాశముంది.

చర్చల ధోరణి

గత రెండు-మూడు దినాలుగా జరిగే చర్చల ధోరణి చూస్తూంటే స్థూలముగా అనేక ప్రపంచ సమస్యలపైన ఏకాభిప్రాయం ఉభయ దేశాల మధ్య ఉన్నట్లు వ్యక్తమవుతూంది. ముఖ్యంగా కశ్మీర్ విషయంలో భారత ప్రభుత్వ విధానాన్ని సోవియట్ నాయకులు సమర్థించటం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ఉపకరిస్తుంది. ఇంతకన్న సమర్థనగా, ఘాటుగా ఈ సమస్యపై వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేనంటే నేరుగా పాకిస్తాన్‌ను ఖండించలేనంటే, సమస్య సమరసంగా, శాంతియుతంగా పరిష్కారం కావాలనే అభిలాషతోనే అలా చేశారనే మాస్కో వెళ్ళి-భారత పత్రికా విలేఖరులంటారా.

ఉద్రిక్త పరిస్థితుల్లో రెండు పక్షాల్లో ఒక పక్షంలో నేరమని తెలిసినా కూడా, వారిని ఎదుకు పేరుపెట్టి, బొడ్డులో వేలు పెట్టి ఎదుకు ఖండించలేదని సోవియట్ యూనియన్ అడిగినపుడు కూడా అప్పటి ప్రధాని నెహ్రూజీ ఇపుడు సోవియట్ నాయకులు ఏ వైఖరి తీసుకొంటున్నారో అదే వైఖరిని తీసుకొంటూ వుండటం మనం గుర్తుంచుకొన్నట్లయితే ఆ విధానంలో కశ్మీరుపై సోవియట్ నాయకులు కూడా గుర్తించ గలుగుతున్నారంటే ఆ విషయం మన హేతుబద్ధమైన వైఖరిని ప్రపాధాన్యతను నొక్కి చెప్పుతుందని అనుకోవాలి.

అలీన విధానం అనేది మన విదేశాంగ విధానానికి పునాదిరాయి ఈ విధానాన్ని ముక్కుకు సూటిగా అమలు పరచకుండా సుఖపు బుతువులు చూచుకొంటూ, ప్రధానముగా దాని స్వభావాన్ని నీళ్లు కారకుండా కొనసాగిస్తున్నామనే సోవియట్ నాయకులు మన విధానానికి నివాళులర్పించిన విధానాన్ని చూసే అర్థమవుతుంది. ఇబ్బందులు ఏర్పడినా, అలీన విధానాన్ని అచరిస్తున్నందుకు, ఏదో విజ్ఞాగమవుతోందంటూ, మరో అవకాశవాదంగానో కాక, ఒక సూత్రబద్ధమైన పద్ధతిలో అలీన విధానాన్ని అనుసరిస్తున్న విషయాన్ని సోవియట్ నాయకులు గుర్తిస్తున్నట్లు చెప్పారు.

యుద్ధమా, శాంతా, అనే సమస్యపైనా, శాంతియుత సహజీవనం హింసాయుత విప్లవం అనే సమస్యపైన రష్యా-చైనా మధ్య పెద్ద పోరాటం జరుగుతున్న పరిస్థితులలో శాంతి, శాంతియుత సహజీవన, అనే రష్యన్ విధానానికే మన కారక ప్రభుత్వం నిర్ద్వంద్వంగా బలపరుస్తూ వచ్చింది. ఈ విషయాన్ని కూడా సోవియట్ నాయకులు గమనించటం ముదావహం.

కశ్మీర్ విషయంలో, కచ్ పరిహద్దు తగాదాలో మన వైఖరి సరైనదని వారు పునరుద్ఘాటించారు.

గత సంవత్సరం కాలముగా శ్రీ శాస్త్రి ప్రధాని నెహ్రూ అనుసరిస్తూ వచ్చిన విధానాలనే అనుసరిస్తున్నాడనే దానికి తార్కాణమేగాక, ఆ విధానాన్ని విజయవంతగా అమలు జరపబడుతున్నదనటానికి కూడా నిదర్శనమని చెప్పవచ్చు.

ఆర్థిక రంగంలో

నాల్గవ ప్రణాళిక రచించుకొంటున్న సందర్భంలో, విదేశాలనుంచి ఎంత సహాయం ఎస్తుందని అంచనా వేసుకోవచ్చునే ప్రశ్న మన ఎదురుగావున్న పరిస్థితులలో శ్రీ శాస్త్రి సోవియట్ యూనియన్ వెళ్ళటం ఎంతో ఉపయుక్తంగా వుంటుందనటంలో సందేహములేదు. ఇప్పటిదాకా వచ్చిన వార్తలను చూస్తేరాల మేరకు మన మనుకొన్నా వాటికన్నా ఎక్కువే వాగ్దానం గలుగుతామనే సూచనలు కన్పిస్తున్నాయి.

అటు అమెరికా, ఇటు బ్రిటన్ ఇచ్చిన సహాయంతో పోల్చి చూస్తే సోవియట్ మనకు చేస్తూ వచ్చిన సహాయం రూపాయలా పైసలలో తక్కువే వుండచ్చు కాని కీలక పరిశ్రమలలో ఈ సహాయం లభిస్తుందనే విషయాన్ని మరచిపోరాదు, మనం కొన్ని ముఖ్యపరిశ్రమలలో స్వయం పోషకత్వం సాధించుకోవటానికి ఈ సహాయం తోడ్పడుతుందని గ్రహించినప్పుడు సోవియట్ యొక్క ఆర్థిక సహాయం యొక్క ప్రాధాన్యతను గుర్తించగలుగుతాం.

అమెరికా అందజేసిన ప్రకారం మనం ఉత్పత్తి చేసే ఉక్కులో నాలుగోవంతు, నూనెలో సగం, నంతు విద్యుచ్ఛక్తిలో అయిదో సోవియట్ సహాయ వల్లనే వంతు సాధ్యమవుతూంది.

గత రెండు పంచవర్ష ప్రణాళికలలో మనకు 430 కోట్ల రూపాయల సహాయం లభిస్తే, వర్తమాన ప్రణాళికాకాలంలో నేరుగా 600 కోట్ల రూపాయల సహాయం. అంటే మనకు నాల్గవ ప్రణాళికలో కావల్సిన విదేశీసహాయముతో సుమారుగా నాలుగవ వంతు సహాయం సోవియట్ యూనియన్ నుంచే లభించే అవకాశాలు వుంది.

శ్రీ శాస్త్రి పర్యటనకు బయలుదేరుతానికి ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా ఆర్థిక వ్యవహారాల ప్రతినిధివర్గం ముందేరాలి వెళ్ళటం, మన అవసరాలను వారికి తెలియచెప్పటం, వారు వాటిని పరిశీలించి, ప్రధాని శాస్త్రికి తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేయటానికి ఎంతో తోడ్పడుతుంది. మే 7వ తేదీన మాస్కోనుంచి వచ్చిన వార్తా ప్రకారము. ఈ 600కోట్లలో మూడింటరెండువంతులు ఉక్కు, యంత్రాని గ్నాణ, విద్యుచ్ఛక్తి బొగ్గు, నూనెశుద్ధి శాలలకే వినియోగపడాలని, మొత్తము 41 ప్రాజెక్టులకు సహాయము అర్థించగా అందులో 31 ప్రాజెక్టులు ప్రస్తుతము సోవియట్ నిర్మించిన ప్రాజెక్టులను విస్తరించే ప్రాజెక్టులేనని శ్రీ అశోక్ మెహతా చెప్పినట్లు తెలుస్తూంది

వారికి బహుబుగానే మోదన్నట్లు శ్రీ శాస్త్రి వెళ్ళిరావడ్వాక సోవియట్ ప్రధాని కోసిగన్ భారతీయ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సోవియటు చేసే సహాయం గత ప్రణాళిక వాటికన్నా రెండు రెట్లుంటుందని అన్నారు. శ్రీ శాస్త్రి పర్యటనకు సమయం ఉన్నదని, మనం కోరిన వాటన్నిటికీ-సహాయము చేయబడుతుందని ప్రకటించారు

ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో రాజకీయ దృష్టి లేకుండా ఏ రాజ్యమూ మనకు ఆర్థిక సహాయము చేయటంలో ఏనే విషయంలో మాకు ఏమీ అనుమాన

(5 వ పేజీ చూడండి)

దేశరక్షణ దీక్ష

ఫైజాబాద్, మే 17

దేశంలోనుండి విదేశీయులనైనా సిద్ధమేనని 250 మంది విప్లవకారులు తమ రక్తంతో సంతకాలు చేసి ప్రధాని శాస్త్రికి పంపించారు.

మండిపూర్ వద్ద జరిగిన నాటి విప్లవకారుల సమావేశంలో పై ప్రతిజ్ఞ తీసుకోవటంతో పాటు, పాకిస్థాన్ దాడిని తీవ్రముగా ఖండించారు.

భారత పత్రి పరిశ్రమ ఆధునికీకరణకు జపాన్ ఋణం

టోకియో, మార్చి 17

భారత పత్రి పరిశ్రమను ఆధునికీకరించడానికై ఎనిమిదిమిలియన్ డాలర్ల ఋణాన్ని ఇవ్వడానికి జపాన్ అంగీకరించింది. జపాన్ అధికారులు ఇక్కడికి వచ్చిన భారత టెక్స్‌టైల్ ప్రతినిధి వర్గానికి ఈ సమాచారం తెలిపారు. జపాన్ ఇంతకుముందు భారతదేశానికి ఇస్తానన్న 60 మిలియన్ డాలర్ల ఋణంకాక ఇది అదనము.

.....

'సి' విటమినుకు రక్షణ

హేంబర్గు, మే 17

గాలి సీసాలలో భద్రపరచిన ఆహార వస్తువుల గుణ విశేషాలను గూర్చిన సమగ్ర పరిశీలన ఇటీవలనే జరిగింది. ఈ పరిశోధనా ఫలితాలు తొలిపాఠశాలల ప్రవీణుల నిర్ణయాలకు పంపబడినవి. వివిధ ప్రాంతాలలో కూరగాయలు, ఫలాలు, మొదలైన ఆహార వస్తువులు సేకరించి, నేలమీద తరలించి విదేశపరచారు. వీటి విటమినులలో కలుగగల మార్పులేవో నిశితంగా పరిశీలించబడినవి. ఈ విధంగా జాగ్రత్త పరచిన వస్తువులలో వేనిలోనూ, 'సి' విటమిను నంచలేనని నిర్ధారించబడినది. సూర్యరశ్మి పోనటానికి వీలుగా వుంచినగాలి సీసాలలో భద్రపరచిన ఆహార వస్తువులు విషయమై ఫలితాలను గురించి నిర్ణయించడం మునుపు సాధ్యంకాలేదు.

(యు.పి.ఎస్.)

—....

"శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుకు స్వచ్ఛంద సంస్థలు"

ముందుకురావాలని

శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 17

శిశు సంక్షేమ రంగంలో నూతన కార్యక్రమాలను, పథకాలను చేపట్టడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావలసిందని నిన్న కేంద్ర రేడియో సమాచార మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి గాంధి భారతీయ శిశు సంక్షేమ సంఘం సరళ సాధారణసమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. ఆమె ఈ సంఘానికి గౌరవ పోషకురాలు.

శిశు సంక్షేమ సంస్థ భారతదేశంలో శిశు విస్తరణ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం పోతే శిశు సంక్షేమం లాంటి మహత్తర కార్యం ఇతర నాగరక ప్రపంచములోని శిశు సంక్షేమ కార్యాలతో పోల్చడానికి వీలుండేది కాదు. ....—

నాంపల్లి ఉపఎన్నిక చెల్లనేరదని పిటిషన్

హైదరాబాదు, మే 17

నాంపల్లిలో మార్చి 14 న జరిగిన మునిసిపల్ కౌన్సిలరు ఎలక్షను ఎన్నికలు రద్దు ప్రకారం చెల్లవు కావున తిరిగి నూతనముగా ఎన్నికలు జరుపుటకు అభ్యర్థులను ఆహ్వానిస్తూ సరి యయిన రూల్సు ప్రకారం తరలో అట్టి ఎన్నికలు జరగాలని కోరుతూ ఎలక్షన్ పిటిషన్లు వారికి శ్రీ డి. యమ్ దేశముఖు; బి. వి. ఎల్. ఎల్. బి అడ్వొకేటుగారిద్వారా శ్రీ డి ఎస్. ఎస్. మూర్తి పిటిషను దాఖలు చేసెను.

....×

కొన్ని రాష్ట్రాలలో ఆహార పరిస్థితి

సంతృప్తికరంగా ఉన్నట్లు

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, మే 17

ఉత్తర ప్రదేశ్, బీహార్, కొంత వరకు కేరళ, పశ్చిమబెంగాల్ తప్పించి భారతదేశం మొత్తంలో ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వుంటుందని కేంద్ర ఆహారము శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న అన్నారు.

గతసంవత్సరానికంటే ఈ సంవత్సరము ధాన్యంతిల్లలు జాగు జాయని, లోటు గాస్థాలలో నిల్వలను తగినన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుటున్నామని ఆహారమంత్రి చెప్పారు.

ఆహారమంత్రి నిన్న ఇక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ బియ్యం, గోధుమ, జొన్నలు పెరగకుండా ఒకే స్థాయిలో వుటున్నాయని, ప్రస్తుత పరిస్థితి ఫర్వాలేదని సంతృప్తి ప్రకటించారు.

బ్యాంకింగు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

రిజర్వు బ్యాంకు వార్షిక సమీక్షలో వివరణ

బొంబాయి, మే 17

బ్యాంకులిచ్చే అప్పులపై వడ్డీరేటులను విధిస్తూ బ్యాంకువడ్డీ రేట్లను పెంచుతూ రిజర్వుబ్యాంకు తీసుకొన్న చర్యలయొక్క దీర్ఘకాలిక ప్రభావాన్ని "1961లో బ్యాంకింగుపరిశ్రమ ప్రగతి, పోకడలు" అనే రిజర్వు బ్యాంకు సాంవత్సరిక ప్రచురణలో చర్చించబడింది.

బ్యాంకింగ్ ద్వారా సాధ్యమయిన ఆర్థిక వనరులను మరింత జాగ్రత్తగా వినియోగించటానికి, బ్యాంకులలో డిపాజిట్లు పెంచటానికే ఈచర్యలు ఉద్దేశించబడినవని ఆ ప్రచురణలో వివరించబడింది.

దీర్ఘకాలిక అవసరాల దృష్ట్యా, అభివృద్ధిపథే ఆర్థిక విధానము యొక్క అవసరాల దృష్ట్యా ఈచర్యలు హర్షణీయమని పేర్కొంది.

ఎక్కువకాలం చేసే డిపాజిట్లను ఎక్కువ వడ్డీ ఇవ్వటంద్వారా పరిశ్రమలకు మధ్య తరహా రుణాలను ఎక్కువగా ఇవ్వటానికి తోడ్పడి పరిశ్రమాభివృద్ధికి కూడా సహాయపడుతుందని చెప్పబడింది.

ఏడీ రేటు విధానంలో చేసినమార్పువలన చిన్న మధ్యతరగతి బ్యాంకులకు ప్రత్యేకంగా ప్రయోజన కారిగా వుంటుందని చెప్పబడింది.

షెడ్యూలు బ్యాంకుల ఆర్థిక వనరులు 1948లో కన్నా 824 కోట్ల రూపాయలమేరకు ఎక్కువగా పెరిగాయి, ఈ పెంగిన మొత్తంలో 71 శాతం అప్పులెక్కువగా ఇవ్వటానికి వినియోగపడి ది.

79 చిన్న బ్యాంకులను పెద్దబ్యాంకులలో కలిపి వేసి బ్యాంకింగు వ్యవస్థలో కొంత స్థిరత్వాన్ని సాధించగలిగ ది.

ఇప్పటికి బ్యాంకులు లేని 143 స్థలాలలో బ్యాంకుల శాఖలు ప్రారంభించటానికి అనుమతి ఇయ్యబడింది. దేశంలో మొత్తం బ్యాంకులశాఖల సంఖ్య 5891కు పెరిగింది. ....—

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికల కేసు:

నాదెండ్లలో తగాదాలకు బి.డి.ఓ. కారకుడు

ప్రతివాదితరపు అడ్వొకేట్ ఆరోపణ

హైదరాబాదు మే 17

నాదెండ్ల బి. డి. ఓ. శ్రీ నరసింహారెడ్డి అక్కడినుంచి కదలకుండా వుండటంలో ఆంతర్యం కనబడింది శ్రీ బ్రహ్మానందరెడ్డి తరపున శ్రీ పి. సత్యనారాయణరావు న్యాయవాది శ్రీ బి గోపాలచౌదరి మొన్న వాది తరపు ఏకాభ్యర్థి టిబ్యునల్ శ్రీ ఎ శ్రీనివాసాచారి కేసు విచారణ జరుపుతున్నారు.

గ్రామములకు సాధ్యాన్ని కాంగ్రెస్ అసెంబ్లీ సభ్యుడు శ్రీ కాసిరుద్దీనారావుకూడా బలపరిచారని శ్రీ బి గోపాలచౌదరి అన్నారు.

కాంగ్రెసులోని ఇరువర్గాలు రాన్నున్నికలదృష్ట్యా తమలో విభేదాలను సర్దుబాటు చేసుకోవడము వలన బి. డి. ఓ. జోక్యం లేదు. కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి పక్షపాతంగా అభ్యర్థుల జాబితా పంపాలని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనవల్లనే విభేదాలు సర్దుబాటు చేసుకొన్నట్లు స్పష్టమవుతున్నదని శ్రీ లింగయ్యచౌదరి అన్నారు.

1980-1981 మధ్య నాదెండ్లగ్రామములో కలతలులేవు ఏర్పడ్డాయి అని గ్రామపెద్దలు సమావేశమై నేరుగా విజ్ఞప్తి యాన్ని ప్రజలు అమోదిస్తుండే వారు గ్రామమునసబు అభ్యర్థి మొదటివారి అభ్యర్థి ప్రతి ఎన్నికకు నిలబడేవారు గ్రామ మునసబు అభ్యర్థి నెగ్గుతుండేవారు. బి.డి.ఓ నాదెండ్లలో నియమించి ఆయన సహకారంతో ప్రారంభించిన నాటినుంచి గ్రామంలో తగాదాలు ప్రారంభమైనవి అని శ్రీ చౌదరి అన్నారు.

మునసబు అభ్యర్థి శ్రీ ఆకినారాయణ ఎన్నికకాగా, ఓడిపోయిన శ్రీ రాసాలి గస్సామి ఎన్నికయినవారికి ఛార్జి అప్పగించడానికి నిరాకరించారు.

ఆకినారాయణ ఎన్నికకు గురిస్తూ సహకార సంఘాల రిజిస్ట్రారు తీర్పు చెప్పినా, బి.డి.ఓ. దానికి గురికాలేదు. డిప్యూటీ రిజిస్ట్రారు ఎన్నికల్ని రిమైండర

చేనేతవారి ప్రస్తుత పరిస్థితి

చేనేతవారి సమస్య 'నానాటికి తీసి కట్టు నాగంభట్టు' అనే పరిస్థితిని అనుసరిస్తున్నది. చేనేతవారికి లభించవలసిన ముడిపదార్థాలు నూలు, రంగులు. రసాయనములు తదితర ఆధునిక మగ్గములు పరికరాలు విపరీతమైన ధరలు పెరిగి, వీరి కొనుగోలు శక్తిని అతిక్రమిస్తున్నవి. వీరికి కావలసిన సరంజాము మొత్తము సమయానుసారము సమకూర్చబడకున్న నేత పని ఆగిపోవలసిందే. 'రెక్క ఆడితేనే బుక్క ఆడుతుంది' నేత పనివారికి ఈ బీద ప్రజానీకానికి రాత్రింబవళ్ళు చేతి నిండా పని యుండేనే. వారి కుటుంబ సభ్యులు ఒక పూటనైనా కడుపునిండా తినగలరు. ఆ రీతిగ పని లేకున్న వస్తులు పడుకొని, ఆకలి చావుకు గురికావలసిందే.

'గోరుచుట్టుపై రోకటిపోటన్నట్టు' చేనేతకు ప్రారంభమునుండే యున్న మిల్లుబట్టల పోటీయే గాక. మరమగ్గాల ద్వారా ఉత్పత్తి చేసే గుడ్డలు కూడా పోటీ చేస్తున్నాయి. ఈ రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం కానీ, ఆంధ్ర చేనేత నాయకులు కానీ, చేనేత రంగంలో మరమగ్గాలు ప్రవేశపెట్టే దృష్టి ఉంలో లేదు. కాని పరిసర రాష్ట్రాలలో మరమగ్గాలద్వారా తయారు చేయబడే సరుకు, ఈ రాష్ట్రంలోకి విపరీతంగా దిగుమతి అవుతున్నది. చేనేత ఉత్పత్తులకంటే, ధర తక్కువకు మార్కెటులో చలామణి అవుతున్నాయి. ప్రజలు వాటి మన్నికను గాని, రంగును గాని లెక్కజేయకుండానే నాణ్యతను మాత్రం దృష్టియందుంచుకొని, చేనేతకంటే చౌకగా లభిస్తున్నాయి. కాబట్టి వాటినే వినియోగించుకొనుటకు తహతహలాడుతున్నారు. మరమగ్గాలపై నేసే చీరలు, ధోవతులు, పర్దీంగులు తదితర రకాల గుడ్డలను చేనేతకు బదులుగా ఉపయోగిస్తున్నారు. ఈ పరిస్థితిలో ఎందరో చేనేతవారు పల్లెటూర్లలో నేత పని లేక బాధ పడుతున్నారు. నేతపని యున్నవారికి, కావలసిన ముడిపదార్థాలను కొనుటకు సరిపోవునంత డబ్బు లేక నానా ఆర్థిక యిబ్బందుల పాలౌతున్నారు.

మరమగ్గాలు ఈనాటికే ఎన్నో లైసన్సులు లేకుండా మన ఆంధ్ర ప్రదేశులో అధికభాగం ప్రైవేటు సెక్టారులో పనిచేసున్నవని పరిశీలన వల్ల తేలింది. వాటిని క్రమబద్ధం చేయడం అవసరం. ప్రైవేటు సెక్టారులో మరమగ్గాల ప్రవేశానికి ప్రభుత్వం అనుమతిచ్చిన, చాలా మంది చేనేతవారు తమ వృత్తిని మానుకొని, తదితర వృత్తులు అవలంబించవలసి వసుంది. ఏనాటి కైనా పర్యేతరాలవారు కేవలం చేనేత పైననే బ్రతుకజాలరని తేలిపోయింది. వీటిని వ్యకులకు పప్పు తెప్పేకంటే, చేనేత సహకార సంఘాలకు, మాత్రం పరిమితంచేసే పరిస్థితి ఎలా మారుతుందో చెప్పలేము! కొన్నేళ్ళకు చేనేత ఉనికికే అంతరాయం గలుగవచ్చు.

ఎందుకన, ఈనాడు తినబండారము ధరలు ఆకాశాన్నంటుకున్నాయి. పూర్వం పల్లెటూర్లలో చేనేతవారికి అవసరమైన ఆహారధాన్యాలు యిచ్చి, వాటి స్థానే తమకు అవసరమైన చేనేత గుడ్డలను కొని వాడుకునేవారు రైతులు. రోజుకురోజు పెరుగుతున్న ఆహారధాన్యాల ధరలను దృష్టియందుంచుకొని, రైతులు కూడా పల్లెటూర్లలో చేనేతవారికి ధాన్యము పెట్టే పరిస్థితిలో లేరు. చిన్న చిన్న రైతులు కూడా తమ ఉత్పత్తులను తమ పరిసరాలలో యున్న మార్కెటు స్థలాలకు తీసుకవెళ్ళి, వారి ధాన్యాలను పణం పెట్టి విక్రయించుకుంటున్నారు. వారికి అవసరమైన గుడ్డలుకూడా, ఆ మార్కెటు సలాలోనే కొని తమ అవసరాలను తీర్చుకుంటున్నారు.

అనాదినుండి పల్లెటూళ్ళలో రైతులను తదితర వృత్తులవాళ్ళను చూపెట్టుకొని యుండి తరతరాలుగా కాలంగడుపుతూవచ్చిన చేనేత పారిశ్రామికులు, ఈనాడు వల్లె టూరులను వదంటి తమ కుటుంబాన్ని వదలి, పొట్టకోసమై మిల్లులలో, లేదా పట్టణాలలో ఏకూలి నాలో చేసుకొనుటకై వలసలు వెళ్ళవలసి వస్తున్నది. వీరికి, కాయకష్టము చేసుకొని జీవించే అంగబలము కూడా యుండదు. ఎందుకన వీరు తరతరాలనుండి కదుపులోని చల్లకదలకుండా, ఇంటిలోనే నీడపట్టున ఉండి వారి అలుపిల్లల ఎదుట, తమ చేనేత వృత్తిని సాగిస్తు వచ్చారు. వీరిని చీకు చింత లేకుండా పోషించేవారున్న, పట్టు, జరీలో రకరకాల జేళ్ళు నూలులోకూడ "చిటికి" మొదలగు ఎన్నియో రకాల వస్త్రములు కనులకు మిరుమిట్లు గొలిపేవి సిద్ధముచేసి, తమ హస్తకళానైపుణ్యాన్ని ప్రదర్శించి లోకాన్నే ముగ్ధం గావించగలరు. కాని వీరిని చిన్నమ్మకంటె, పెద్దమ్మే చాలా ప్రేమతో లాలిస్తుంది. పెద్దమ్మ కరుణాకటాక్షం వలననే, ఈనాడు చేనేత పారిశ్రామికుడు "అన్నమో రామచంద్రా" యని అలమటించవలసి వస్తున్నది. చేనేతవారు మాష్టరు వీవరులక్రింద యుండి తమ వ్యక్తిత్వాన్ని గోల్పోయి అరికట్టి, సంఘాల కార్యకలాపాలను సక్రమపద్ధతిని నడుపుటకు అర్గనైజరులు నియామకమై సామాన్యచేనేతవారికి కలుగుచుండే కష్టాలను తొలగించి, వారికి ప్రభుత్వంద్వారాకాని, సంఘాధికారుల ద్వారాకాని, ఏలాటి నష్టం కలుగకుండా చూడడం జరిగింది. ఆనాటి వ్యవసే ఈ రాష్ట్ర సహకార రంగములో స్వర్ణాక్షరాలతో వ్రాయబడింది. ఏనాడు కేంద్రసంఘంలో అర్గనైజేషను తొలగింపబడిందో కేంద్ర, ప్రాథమిక చేనేత సహకార సంఘాలు పునాదులు కదలి, అంతవరకు నిర్మాణమైన భవనాలు నేలమట్టమయినాయి. వాటి విలువే తగ్గిపోయింది. కేంద్రంలో మళ్ళీ అర్గనైజేషను వెలకట్టి పునరుద్ధరణ జరుగుతూంది.

అప్పుడప్పుడే చేనేత పారిశ్రామికుడు, చేనేత సహకారసంఘాల వల్ల కలిగే మేలును గురించే సమయ మాసన్నమవుతూవుంది. ఎందుకన నూలు రికంట్రోలు తర్వాత వస్త్రోత్పత్తి కార్యకలాపాలు ఈ సంఘాలు సాగిసుండేవి. ప్రభుత్వ ఆర్థిక సహాయ మెంతో వుండేది. ప్రభుత్వం చేసే ఆర్థిక సహాయంవలన తమ జీవితంకూడా బాగుపడుతుందని భావించేవారు.

1953 లో చేనేత అభివృద్ధి ప్రణాళికలు ప్రారంభమైనాయి. అప్పటి చేనేత సలహాబోర్డు హైద్రాబాదు ప్రాంత చేనేత సహకార సంఘాలకు వడ్డీలేని అప్పులిచ్చుటకు నిర్ణయించింది. ఈ నిర్ణయాన్నమనుసరించి చేనేత సంఘాలు వస్త్రోత్పత్తి కార్యకలాపాలను సాగించి, సామాన్యసభ్యులకు పనులు కల్పించాయి. ఆ సభ్యులుకూడా కొన్నాళ్ళవరకు నూలు తీసికెళ్ళి వస్త్రములు సిద్ధముచేసి తీసుకొచ్చేవారు. సంఘము లో నిర్ణయించిన కూళ్ళను పొందేవారు. రానురాను వస్త్రోత్పత్తికోసం యివ్వబడిన నూలునే ఈ సభ్యులు అమ్ముకొని సంఘాలలో బాకీపడ్డారు. వీరి బాకీలు సకాలంలో వసూలు కానందున సంఘాల ఆర్థికపరిస్థితి దెబ్బతిని పోయింది. ప్రభుత్వం అప్పులు కూడా సంఘాలు చెల్లించని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ విశ్వాసంకూడా వీటిపై దినదినం తగ్గుతూ వచ్చింది.

అభివృద్ధి ప్రణాళికలద్వారా యివ్వబడే ఆర్థిక సహాయాన్ని ఆపివేసి, సహకార బ్యాంకులద్వారా రిజర్వు బ్యాంకు అప్పులు పొందుటకు సహకారశాఖ నిర్ణయించింది. ఈ పద్ధతి చేనేత సహకార సంఘాలకు నూతనమైనప్పటికీ చాలా సంఘాలు క్యాష్ క్రెడిట్ పద్ధతినే అప్పులు పొంది తిరిగి చెల్లించాయి. ఆ యా జిల్లాల కేంద్ర సహకార బ్యాంకు ఆర్థిక పరిస్థితి బాగులేనందున, రిజర్వు బ్యాంకు అప్పులు అవి పొంది, చేనేత సంఘాలకు పంపకం చేయలేకపోయాయి. వాటి ఆర్థిక స్థోమత లోపం కూడా ఈ చేనేత సంఘాలపై పడింది. ఋణాలు సకాలంలో లభించనందున, ఇంతవరకు వస్త్రోత్పత్తి నిమిత్తము నూలు తీసుకపోయిన సభ్యులు వస్త్రములు తయారు చేసుకవచ్చి, చెల్లించనందున, చేనేత సంఘాల ఆర్థిక పరిస్థితి రోజుకురోజు అధ్వాన్నం కొచ్చింది. పూర్వం నుండి ఈ రాష్ట్రంలో పని చేస్తున్న టాటా, డాకా, హోకాల లాంటి సంస్థలలో అధికారులు డబ్బునుదుర్వినియోగం చేసి, సంస్థలను అడుగంటచేసిన పరిస్థితులను గమనించి, చేనేత సంఘాల అధికారులు, ఉద్యోగులు కూడా వారి అడుగుజాడలలో నడుచుటకు ప్రయత్నించారు. ఎందుకన సహకార సంస్థలలో డబ్బు దుర్వినియోగం చేసినా, చట్టరీత్యా వారిపై అర్బిట్రేషన్ పెట్టడం తప్ప, డబ్బు వసూలు చేయుటలో నైతికంగా ఏలాటిచర్య తీసుకోబడదని, చాలామంది నాయకులకు తెలిసిపోయింది. ఈ లోటుపాట్లను సవరించకపోతే, సహకార సంస్థలు ఆర్థికంగా బాగుపడడం కష్టసాధ్యం.

చేనేత సహకార సంఘాలకు ప్రసుతంయిస్తున్న రిబేటు, సంఘాల కార్యకరతల ద్వారా దుర్వినియోగం జరుపబడుటే గాక సహకార శాఖాధికారులకు కూడా లంచాలు పెట్టుటకు ఉపయోగపడుతున్నదని ఆరోపణలు ఎన్నో చెలరేగుతున్నాయి. ఇట్టి డబ్బు సద్వినియోగమై సామాన్య నేత పారిశ్రామికునకు ఏ రీతిగ అందజేయబడాలో చేనేత నాయకులు విచారించడం అవసరం. సామాన్య నేత పారిశ్రామికుని ఆర్థిక స్థోమతను పెంచుటకు సక్రమమైన పథకము లేకున్న, ఎన్ని చేనేత అభివృద్ధి ప్రణాళికలు అమల్లో వచ్చినా బూడిదలో పన్నీరు పోసినట్టే.

ఈ అభివృద్ధి ప్రణాళికల కోసం కేటాయించబడే అధికం డబ్బు, వీటిని అమలులో పెట్టించే సిబ్బందికే సరిపోతుంది. ఏ కొద్ది డబ్బో నేత పరికరాల క్రింద, సబ్సిడీ క్రింద మరియు ప్రసుతం అమలులో యున్న తదితర పథకాల క్రింద ఖర్చుపెట్టినా, ఆ యా సంఘాలలో యున్న సిబ్బందుల వేతనాలు, సంఘాల వ్యవసకే అధికంగా ఖర్చు అయ్యి, సామాన్య నేత పారిశ్రామికునికి, న్యాయంగా చెందవలసిన ఆర్థిక సహాయం కలుగదు. సామాన్యుని గతి ఈనాడు పూర్వంకంటే అధ్వాన్నంగా ఉంది.

రాష్ట్ర చేనేత సలహా బోర్డు చిల్లర రకానికి చెందిన పథకాలన్నింటినీ తీసివేసి, చేనేత సంఘాలకు ఆర్థిక స్థోమత కలిగేటట్లు, వడ్డీ లేని అప్పులను, ఆ యా సంఘాల సిబ్బందికయ్యే వేతనాలతో సహా సంఘాల వ్యవస్థా నిర్వహణ ఖర్చులను, సామాన్య నేత పారిశ్రామికునికి కష్టం చేసితే లభించే కూలియే గాక. మామనునకు కనీస వేతన నిర్ణయం, గృహములు లేని వారికి గృహావసతి, వారి బాలురకు ఉచిత విద్యాసౌకర్యాలు, ఫీసులు లేకుండా ఈ కుటుంబాల వారికి ఉన్నత విద్యలు అభ్యసించే అవకాశము, ఆ యా సంఘాల ద్వారా సభ్యులకు చౌకగా ఆహారధాన్యము లభించే ఏర్పాట్లు చేసిన చేనేతవారి ప్రస్తుత క్లిష్ట పరిస్థితి కొంతవరకు బాగుపడగలదని ఆశిస్తూ, చేనేత నాయకులు ఇందుకు పాటుపడతారని నా ఆశ.

రచన :

ఎదిరె చెన్నకేశవులు

(అధ్యక్షులు : మహబూబునగర్ జిల్లా చేనేత కాంగ్రెసు)

ప్రధాని శ్రీశాస్త్రి సోవియట్ సందర్శన

(8వ పేజీ తరువాయి)

ముండాల్సినవసరంలేదు. ఒక రాజ్యము మనకు సహాయంచేసి ఆ విధముగా తన దేశములో తయారయిన వస్తువులకు మార్కెటు దొరుకుతుందనుకోంటే, మరోదేశం ఈ సహాయం ద్వారా తన రాజకీయోద్దేశాలను సాధించుకొనటానికి ప్రయత్నిస్తుందనేది విదితం. విశేషమేమంటే అటు అమెరికా. ఇటు రష్యాకూడా మనదేశానికి సహాయము చేయటంలో అత్యధిక ఆసక్తి చూపుతున్నాయి. అసియాలో కమ్యూనిజానికి వ్యతిరేకముగా భారదేశాన్ని ఒక సుస్థిరదేశముగా చేయాలని అమెరికా సంకల్పమైతే చైనాతో విరోధము పెట్టుకొన్న రష్యా, ఇపుడు భారతదేశంపై దృష్టి మరల్చి తన అభిమానాన్ని అంతా మనదేశంపై కేంద్రీకరిస్తుంది. ఉభయ దేశాలు ఇలాంటి అభిప్రాయాలు కలిగివున్నాయంటే అది మన అలీన విధానము యొక్క విశిష్టతకు తిరుగులేని తార్కాణం.

ఈ ఆర్థిక సహాయం కేవలం పరిశ్రమల అభివృద్ధికే కాక దేశరక్షణకు కూడా వినియోగ పడుతుంది. మిగ్ విమానాల కర్మాగారం ఆ కోవకుచెందినదే.

మూడుసంవత్సరాల క్రితం భారతదేశం రష్యానుంచి మిలిటరీ సహాయం తెచ్చుకోదలచినపుడు వల్లుపటపట కొరికింది. కాని ఇపుడు తన వైఖరి మార్చుకొంది. ఇటీవలనే అంతర్జాతీయసహాయ మంత్రిస్థాయి పతి డేవిడ్ వెల్ మాట్లాడుతూ మనకున్న దీర్ఘకాల ప్రయోజనాల దృష్ట్యా భారతదేశానికి సహాయం చేయటం ఉపయోగంగానే వుంటుందని అన్నారు.

కాబట్టి అమెరికాను అభిమానించేవారుకూడా సోవియటునుండి ఆర్థిక సహాయం పొందుతున్నందుకు ఏమీ దిగులుపడాల్సిన పనిలేదు.

ప్రయివేటు రంగం

సోవియటు ఆర్థిక సహాయం వల్ల మనకళ్ళకు ప్రత్యక్షంగా కన్పించని లాభం ఒకటి మనకుంది.

రష్యానుంచి మనంపొందే సహాయం అంతా తిరిగి విదేశీ మారకంలో గాక, మనరూపాయల్లోనే చెల్లించ వచ్చనేది మనకు అత్యంత అనుకూలమైన విషయం. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే; మనం అక్కడినుంచి యంత్రపరికరాలు తెచ్చుకొంటాం. దానికి డబ్బు చెల్లించాలి. ఆ డబ్బును రూపాయల్లో చెల్లించాలి. యిలా చెల్లించిన డబ్బుతో వారు మన దేశం నుంచి వారికవసరమైన ముడిపదార్థాలను, యితర సామగ్రిని తీసుకొని వెళుతారు.

ఇంతకాలముపోరకూ వారు మనకు ఎంతమేరకు సహాయం చేస్తున్నారో, ఆమేరకు మనంకూడా ఆ దేశానికి ఎగుమతిచేసి మొత్తంమీద జాబితాను సరిచేయగలుగుతున్నాం.

ఇంకా స్పష్టంగా చెప్పాలంటే గత పదిసంవత్సరాలలో సోవియటు సహాయం మనకు 480 కోట్ల రూపాయల మేరకు ఉందంటే ఆ 480 కోట్ల రూపాయల మేరకు మనదేశములోని ప్రయివేటు పెట్టుబడిదారుల పరిశ్రమలలో ఉత్పత్తిఅయ్యే సరుకుకు మార్కెటు దొరికిందన్నమాట.

ఈ విషయాన్ని ప్రముఖులు పరిశ్రమదారులుకూడా కాదనటం లేదు. మొన్ననే మార్చి నెలలో ఇండియన్ జూట్ మిల్సు అధ్యక్షులు తమ సంస్థ వార్షికోత్సవ సమావేశంలో మాట్లాడుతూ మనఎగుమతులు పెరిగి నందుకు మనం తూర్పు యూరోపు దేశాలకు, సోవియటుకు రుణపడి వున్నాం, మూడవప్రణాళిక మొదటి సంవత్సరంలో ఈదేశాలకు మనం 25వేల టన్నుల జనపనార ఎగుమతిచేస్తే, ప్రస్తుతఆర్థిక సంవత్సరములో అది 125 వేల టన్నులకు. అంటే 4 వందల శాతం పెరిగిందని ప్రకటించారు.

విదేశీమారకం ప్రత్యేకంగా కొరతగా ఉన్న పరిస్థితులలో తూర్పు యూరోపుదేశాలు మనవరుకులను దిగుమతి చేసుకొని సహాయపడినట్లు మొదలియార్ కమిటీ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

పొగాకు ఎగుమతుల విషయంలో మనరాష్ట్రములో నిల్వలు పేర్కొని రైతాంగంవ్యాపారస్థులు పెద్దనష్టాన్ని భరించే పరిస్థితులలో రష్యా, తూర్పు యూరోపుదేశాలు ఆ నిల్వలను కొని నష్టపడే పరిమాణాన్ని తగ్గించి మనకు రైతాంగాన్ని కాపాడాయి అనేది మన స్వీయానుభవం.

ముదలియార్ కమిటీ ఈ అభిప్రాయాన్ని ఎవుడో 1962లో ప్రకటించింది అనాటికి ఈనాటికి ఈదేశాలకు ఎగుమతులు 48 శాతము పెరిగాయి

ఈ దృష్ట్యాకూడా సోవియట్ తదితర సోషలిస్టు దేశాలతో మనకు లాభముగా ఉండే పద్ధతిలో వ్యాపారము పెరిగితే, ఆ పెరుగుదలలో కొన్ని సమస్యలుకూడా ఏర్పడవచ్చు.

కొత్త సమస్యలు

ఉదాహరణకు మనకు వచ్చే సహాయము వచ్చే అయిదు సంవత్సరాలలో రెండురెట్లకుపెరుగుతుందని అంచనా. అంటే మన దేశమునుంచి రష్యాకు ఎగుమతులుకూడా రెండురెట్లు పెరగాలి. లేకపోతే బాలన్సుకుద రకమనకే నష్టకరంగా పరిణమించవచ్చు.

భారత ప్రభుత్వము ఈ విషయాన్ని గమనించక పోలేదు. అందుకనే శ్రీ శాస్త్రి తనసంప్రదింపులలో ఒకసూచన చేయనున్నారని తెలుస్తూంది.

రష్యాకు కావల్సిన చెప్పులు, బట్టలు ఇతర తోలు సామానులు, పాన్సు, ప్లాస్టిక్ సమానులు, ట్రాన్సిస్టర్ రేడియోలు లాంటి వినియోగ వస్తువులను ఉత్పత్తి చేయటానికి అవసరమైన అదనపు ఉత్పత్తి అవకాశాలను భారతదేశము ఏర్పాటుచేసి, ఆ అదనపు ఉత్పత్తి నంతటినీ రష్యాకు ఎగుమతి చేస్తుంది. అలాగే రష్యాకూడా దుక్కు ఇనుము కాస్టిక్‌సోడా, జాన్-పెరిస్ లోహాలు లాంటివి భారత దేశము కోసము రిజర్వుచేయాలని కోరుతుంది.

నిజానికి ఇది కొత్త విషయాలేమీ కాదు. నాలుగు దివాల క్రితము మన కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి పత్రికా విలేఖరులతో మాట్లాడినపుడు ఇలాంటి పద్ధతి భారత దేశములో ఉన్నట్లు వెల్లడైంది. మధ్యప్రదేశ్‌లోని కిరుబురు ఇనువ గనులనుంచి ముడి ఇనుమును భూగర్భమునుంచి తీయటానికి జపాన్ యంత్రాలను మన భారతదేశానికి దిగుమతిచేసి ఆ యంత్రాలను అక్కడ స్థాపించింది. జపాన్ అయటకు తీసిన ఇనువ ఖనిజాన్నంతో జపాన్‌కే పంపించటానికి భారతదేశం అగ్రీకరించింది. అలాగే జపోస్లావేకియాతో ఒక ఒడంబడిక చేసుకోవడం జరిగింది.

సోవియట్ వైఖరిలో యిప్పుడు కొంతమార్పు కావస్తున్నది. ఇదివరలో వారిచ్చే ఆర్థిక సహాయమంతా పరిశ్రమల రంగంలో ఏర్పరచే పరిశ్రమలకే ఇచ్చేవారు. ఇప్పుడు ప్రయివేటు పరిశ్రమాధిపతులతో కలిసి సమష్టిగా పరిశ్రమలను స్థాపించటానికి ఉత్సుకత చూపుతున్నారు.

శ్రీ శాస్త్రి సోవియట్ సందర్శనతో మన ఉభయ దేశాల మధ్య సంబంధాలలో ఒకనూతనాధ్యాయం సృష్టించబడుతూంది; కొత్త పుంతలు తొక్కుతున్నాం. మనకు లాభదాయకముగా ఉండేపద్ధతిలో-అంటే వారికి లాభము లేదనికాదు- వ్యాపార సంబంధాలను పెంపొందించుకొని, మన దేశ, ఆర్థిక వ్యవస్థను పటిష్టము చేసుకోవటానికి బాటలు వేసుకొంటున్నాం.

అయితే ఏ బాట పైనయినా మనం కళ్ళు మూసుకొని నడవలేము; అలా చేస్తే యెమరుదెబ్బలు తగులుతాయి. కుడి ఎడమలు చూసుకుంటూ, ముందు వెనుకలు ఆలోచించుకుంటూ మనము ముందుకుసాగినవాడు మన లక్ష్యాన్ని సాధించుకోవచ్చు.

భారతదేశం నుండి జపాన్‌కు దుక్క ఇనుము దిగుమతి

1966 అవసరాలపై చర్చకు

శ్రీ నారాయణ టోకియో రాక

టోక్యో, మే 17

లోహాలు-ఖనిజ వ్యాపారాలను నిర్వహించేబోర్డు ఛైర్మన్ శ్రీ గోవిందనారాయణ్ ఇద్దరు అధికారులతోపాటు నిన్న భారతదేశం నుండి విమానములో ఇక్కడికి చేరారు.

1966, ఏప్రిల్ మొదట తేదీ నుండి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరములో జపానుకు కావలసిన దుక్క ఇనుమును, ముడిమైకాను భారతదేశము సరఫరా చేసే విషయంపై శ్రీ నారాయణ్ జపాను ఉక్కు పారిశ్రామిక వేత్తలతో తమ 10రోజుల పర్యటన సందర్భములో సంభాషణలు జరుపుతారు.

జపాన్ ఉక్కు ఉత్పత్తులను, భారతీయ ముడిఇనుమును పరస్పర వినిమయ పద్ధతిపై సరఫరాచేసే విధానముపై చర్చలు జరగవచ్చని స్థానిక వ్యాపారస్థులు ఆశిస్తున్నాయి. .....

నాగ సమస్య:

ఫిజో సోదరుని లండన్‌కు పంపే అవకాశాలు

షిల్లాంగ్, మే 17

నాగాలాండ్ సంఘం ప్రతిపాదనలు ఆధారంగా నాగ సమస్య పరిష్కారము కోసం తిరుగుబాటు నాయకుడు ఫిరోజును లండన్‌లో కలిసి సంభాషించేందుకు ఆయన సోదరుడయిన కెవియల్లాలీను లండన్ పంపించదలచుకొన్నట్లు నాగ రహస్య నాయకులు కాంతి సంఘానికి తెలియచేసినట్లు తెలుస్తున్నది.

ప్యాస్‌పోర్టు అధికారి తో యీ నెలాఖరులో లండన్ వెళ్ళడానికి కెవియల్లాల్ సిద్ధంగావున్నట్లు అభిజ్ఞవర్గాలలో అన్నారు.

ప్రభుత్వము ఇంతవరకు యీ విషయంలో ఏ నిర్ణయానికీ రాలేదు.

.....

శ్రీ బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవానికి రు. లక్ష వసూలు

ఉత్సవసంఘ నిర్ణయం

హైద్రాబాద్, మే 17

జులై 26వ తేదీన జరుగనున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవానికి ఒక లక్ష రూపాయలు వసూలు చేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవ సంఘం నిశ్చయించింది.

శ్రీ కె. వి. రంగారెడ్డి యీ సభకు అధ్యక్షత వహించారు. రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ వి. బి. రాజు, ఎ. భగవంతరావు, శ్రీ రామ్‌దేవు, అహ్మదుల్లాఖాద్రి మున్నగువారు హాజరైనారు.



యు.ఎస్. ఫెడ్ స్టేట్స్ యొక్క నవీనోత్తమ విమాన వాహక నౌక "అమెరికా" ఇది 80 విమానాలను తీసుకొని వెళ్ళే శక్తి గలది.

కీలక పరిశ్రమలను జాతీయం చేయాలి

మాజీ కేంద్రమంత్రి మాలవ్యా ఉద్ఘాటన

గౌహతి, మే 17

భారతదేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా దేశములో అన్నిభారీ, కీలక పరిశ్రమలను జాతీయము చేయాలని మాజీ కేంద్రమంత్రి కె. డి. మాలవ్యా మొన్న ఇక్కడ అన్నారు.

గౌహతి రిఫయినరీ కార్మికయూనియన్ మూడవ వార్షికసభను ప్రారంభిస్తూ ప్రభుత్వరంగములో పరిశ్రమలు చాలా ఖరీదైనవి. వాటిని దండుగ మారివంటూ పెద్ద పరిశ్రమ దారులు చేసే విమర్శ సత్యదూరమని అన్నారు. దేశములో పేద ప్రజల క్షేమ శ్రేయోసం ఎంతో ముఖ్యముగా అవసరమైన జాతీయ సంపదకొద్ది మంది స్వప్రయోజకులైన పెట్టుబడి దారుల చేతులలో కేంద్రీకరణజరగటాన్ని ఎంతమాత్రమూ జరగనియకూడదని అన్నారు.

ఈ పెట్టుబడి దారులకు ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వము భయపడి సామ్యవాదము వైపునకు దేశాన్నితీసుకొని పోవటానికి వెనుకంజ వేస్తున్నదని విమర్శించారు. ఇటువంటి అడ్డంకులను తొలగించుకోకపోతే ప్రభుత్వముసంక్షోభములో పడుతుందని హెచ్చరించారు.

.....

మన విమానాలు పాక్ గగనతలం అతిక్రమించాయట

ఢిల్లీకి రావల్పిండి నిరసన

న్యూఢిల్లి, మే 17

మన విమానాలు గత వారం పాకిస్తాను గగన తలాన్ని అతిక్రమించాయని పాక్ ప్రభుత్వము భారత్‌కు నిరసన లేఖను పంపినదని తెలియుచున్నది.

పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ నిన్న స్పెషల్ సెక్రటరీ బి. కె. కపూరును సందర్శించినప్పుడు ఈనిరసన పత్రము అందజేశారని విదితమౌతున్నది. భారత విమానదళము వారు "ఈ విద్రోహ చర్యలు "కొనసాగిస్తూనే ఉన్నారని శ్రీ అర్షద్ పేర్కొన్నారట.

ఆరోపణ నిరాధారమైనదని భారత ప్రభుత్వము కొట్టివేయవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలియుచున్నది. మన పైలెట్స్‌కు మన గగన పరిధును దాటవలదని ప్రభుత్వమునుండి గట్టి ఆదేశాలు ఉన్నవనీ, అందువలన పైఆరోపణలు సమేతుకమైనవి కావనీ రూడ ఈవర్గాలు పేర్కొన్నవి.

.....

రాణి గుయిడల్లో సజీవురాలని వార్త

షిల్లాంగ్, మే 17

నాగప్రాంత క్రైస్తవేతర జాతుల నాయకురాలైన రాణి గుయిడల్లో ఎంగోలాంగ్ గ్రామములో నివసిస్తున్నట్లు తెలుస్తున్నది. రాణిగుడయిల్లో మరణించినట్లు వెలువడిన వార్తలనుకాదని అశాంగా నిరాకరించారు. కోహిమాకు 150 మైళ్ళ దూరములో ఉన్న అడవులలోని ఎంగోలాంగ్ గ్రామంలో ఆమె నివసిస్తున్నట్లుఇప్పుడు అంటున్నారు.

1930 కాంగ్రెసు ఉద్యమము రోజులలో నెహ్రూ ఈరాణిని పైకి తీసికొని వచ్చారు. 1947లో ఆమెకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసింది. తరువాత ఆమె తన అనుయాయులతో రహస్యముగా తిరుగుతూ నాగ విధ్వంసములను ఎదుర్కొంటున్నది.

కీలక పరిశ్రమలను జాతీయం చేయాలి

మాజీ కేంద్రమంత్రి మాలవ్యా ఉద్ఘాటన

గౌహతి, మే 17

భారతదేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా దేశములో అన్నిభారీ, కీలక పరిశ్రమలను జాతీయము చేయాలని మాజీ కేంద్రమంత్రి కె. డి. మాలవ్యా మొన్న ఇక్కడ అన్నారు.

గౌహతి రిఫయినరీ కార్మికయూనియన్ మూడవ వార్షికసభను ప్రారంభిస్తూ ప్రభుత్వరంగములో పరిశ్రమలు చాలా ఖరీదైనవి. వాటిని దండుగ మారివంటూ పెద్ద పరిశ్రమ దారులు చేసే విమర్శ సత్యదూరమని అన్నారు. దేశములో పేద ప్రజల క్షేమ శ్రేయోసం ఎంతో ముఖ్యముగా అవసరమైన జాతీయ సంపదకొద్ది మంది స్వప్రయోజకులైన పెట్టుబడి దారుల చేతులలో కేంద్రీకరణజరగటాన్ని ఎంతమాత్రమూ జరగనియకూడదని అన్నారు.

ఈ పెట్టుబడి దారులకు ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వము భయపడి సామ్యవాదము వైపునకు దేశాన్నితీసుకొని పోవటానికి వెనుకంజ వేస్తున్నదని విమర్శించారు. ఇటువంటి అడ్డంకులను తొలగించుకోకపోతే ప్రభుత్వముసంక్షోభములో పడుతుందని హెచ్చరించారు.

.....

రాణి గుయిడల్లో సజీవురాలని వార్త

షిల్లాంగ్, మే 17

నాగప్రాంత క్రైస్తవేతర జాతుల నాయకురాలైన రాణి గుయిడల్లో ఎంగోలాంగ్ గ్రామములో నివసిస్తున్నట్లు తెలుస్తున్నది. రాణిగుడయిల్లో మరణించినట్లు వెలువడిన వార్తలనుకాదని అశాంగా నిరాకరించారు. కోహిమాకు 150 మైళ్ళ దూరములో ఉన్న అడవులలోని ఎంగోలాంగ్ గ్రామంలో ఆమె నివసిస్తున్నట్లుఇప్పుడంటున్నారు.

1930 కాంగ్రెసు ఉద్యమము రోజులలో నెహ్రూ ఈరాణిని పైకి తీసికొని వచ్చారు. 1947లో ఆమెకు ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసింది. తరువాత ఆమె తన అనుయాయులతో రహస్యముగా తిరుగుతూ నాగ విధ్వంసములను ఎదుర్కొంటున్నది.

అధికార భాషా సమస్య

పరిష్కారానికి 60 మంది రచయితలచే పంచసూత్ర ప్రణాళిక

న్యూఢిల్లి, మే 17

ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందడానికి పాటుపడుతూ కార్యమైన మార్గాలలో విద్యారంగములో పరిపాలనాస్థాయిలో ఇంగ్లీషు స్థానంలో ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టాలని నిన్న ఇక్కడ సమావేశమైన హిందీ, ఉర్దూ, బంగాలీ భాషలకు చెందిన రచయితలు, కవులు, పత్రికా రచయితలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈభాషలను ప్రవేశపెట్టక పోని పక్షములో వాటి అభివృద్ధి దెబ్బతినవచ్చునని వారు అన్నారు.

భాషా వివాదాన్ని పరిష్కరించడానికి వీరు ఒక పంచసూత్ర ప్రణాళికను సూచించారు:

1. వెంటనే ఆయా రాష్ట్రాలలోని భాషలను రాష్ట్రాలలో అధికార భాషలుగా ప్రవేశ పెట్టాలి.

2. హిందీ రాష్ట్రాలతోపాటు కేంద్రములోకూడా ఇంగ్లీషు స్థానములో హిందీ రావాలి.

3. హిందీయేతర రాష్ట్రాలు కేంద్రముతో వ్యవహారాలు నడిపేటప్పుడు తమ ప్రాంతీయ భాషలను ఉపయోగించే దలిస్తే అలాగే అనుమతించబడాలి.

4. విద్యాలోధన భాషఅన్నిస్థాయిలలో మాతృభాషలే ఉండాలి.

5. ఇంగ్లీషుభాషను ఐచ్ఛికభాషగా మార్చాలి.

ఈ విజ్ఞప్తి పత్రములో సంతకము చేసిన వారిలో డా॥

పలివారికి ఉత్తమ బహుమతి కొనేవారికి అపురూపమైన అవకాశం

17 చదరపు ప్లాట్లు

విస్తీకరించిన, బడుచున్న ప్రాంతం "సబ్జిమండి" సమీపమునగల 156 నుండి 370 చ. గజముల వైశాల్యముగలిగి కాలనీ, ఫ్యాక్టరీ, గోదాము ఉకు తగినట్టివి మే 23 శనివారం ఉ॥ 8-0 గం॥ నేలం వేయబడును.

ఈ స్వర్ణావకాశమును పోగొట్టుకొనకండి

పహబ్ అండ్ సన్స్
ఆక్షనీర్స్
బ్రాస్‌రోడ్, ఛత్తాబజార్,
హైదరాబాద్. ఫోన్: 44825.

సెంట్రల్ రైల్వే

ఎన్నుకోబడిన ముఖ్యమైన స్టేషన్లలో నష్టపరిహారానికి చిన్నతరహా క్లెయిముల తీర్మానం

సెంట్రల్ రైల్వేలో ఏ స్టేషను నుండైన తమ నిర్వహణలో వున్న స్టేషన్‌కు ట్రాఫిక్ బుక్‌చేసిన సందర్భంలో రైల్వే బాధ్యత లో బుక్ చేయబడిన గుడ్స్, పార్సిల్స్, నష్టము లేక చెడిపోయే ప్రతి విషయం లో రు. 100/- పరిమితివరకు క్రమంలో వుండే యెడల చిన్నతరహా క్లెయిముల తీర్మానమునకు దిగువ స్టాప్ అధికారము గలిగియున్నదని ప్రజల సమాచారమునకై ప్రకటించబడుచున్నది.

1. స్టేషన్ సూపరింటెండెంట్, బొంబాయి- వి. టి.
2. ,, ,, పూనా
3. స్టేషన్‌మాస్టర్- షోలాపూర్
4. ,, ,, అకోల
5. ,, ,, భూసావల్
6. స్టేషన్‌సూపరింటెండెంట్- నాగపూర్
7. స్టేషన్‌మాస్టర్-వార్ధా
8. గుడ్స్ ఇన్‌స్పెక్టర్- జబల్‌పూర్
9. స్టేషన్‌మాస్టర్- కట్ని
10. ,, ,, పాట్నా
11. ,, ,, ఆగ్రాకాంట్
12. ,, ,, భోపాల్
13. ,, ,, గ్వాలియర్
14. స్టేషన్‌సూపరింటెండెంట్-ఝాన్సీ
15. ,, ,, నిజాంబాద్
16. స్టేషన్‌మాస్టర్ కాచిగూడ
17. ,, ,, హైదరాబాద్

వ్యాపారస్తుల నుండి ఫిర్యాదులు తగ్గించుటకు మరియు నష్టపరిహారమునకై చిన్నతరహా క్లెయిముల నమూనాగా, వెంటనే తీర్మానించుటకు ఈ హక్కులు అప్పగించబడినవి.

ఆఫ్రోసియా సమైక్య సంఘ సమావేశంలో చైనాకు పరాభవం

పాకిస్తాన్‌కు సభ్యత్వమివ్వాలన్న పెకింగ్ సూచన తోసివేత

విన్నెబా, మే 17

ఆఫ్రోసియా సమైక్య సంఘము కార్యదర్శి మండలిలో పాకిస్తాన్‌కు సభ్యత్వం కల్పించాలన్న చైనా ప్రతిపాదనను గతరాత్రి ఆర్గనైజేషన్ కమిటీ తోసివేసింది. ఇండోనేషియా చైనా ప్రతిపాదనను బలపరిచింది.

చైనాకు యీకమిటీలో సభ్యత్వం లభించింది.

ఇదేకమిటీలో చైనా, మంగోలియా ప్రతినిధులు ఒకరికొకరు దూషించుకోవడము జరిగింది.

5వ సభను పెకింగ్‌లో జరపాలన్న ఆర్గనైజేషన్ కమిటీ సిఫారసును మార్చుచేయడానికి రష్యా, ఇండియా, ఈజిప్టులు ప్రయత్నిస్తున్నాయి.

—....



హైదరాబాద్-ఎ

బుధవారం మే 19

ఉ॥ 405.4 మీ

6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: కృష్ణ కర్ణామృతం 6-55 సూక్తి ముక్తావళి: కామందకం, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు), 7-30 గానమాధురి, 7-45కమలాదేవి, ధనశ్రీ:ఖయాల్, 8-00అం-వా, 8-15 లలితసంగీతం, 8-30 నేతి శ్రీరామశర్మ:వయొలిన్,

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళాసమాజం, 1-30 పద్మగోఖ్లె 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-10 ఉ-వా, 2-20 రసూలన్ బాయ్,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 హైదరాబాద్ నివలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ నివలె, 7-30చిత్రకదంబం, 8-00 నెత్తురుకన్నచిక్కనిది (నాటిక) 8-30 ఆచార్య శంకర్ కే స్తోత్రకావ్య: 8-45 ఈ మానవుపాట: 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-45 కమలాదేవి ధనశ్రీ: తుమీ, 10-00నవరస్ ఉర్దూ లోకార్యక్రమము, 10-30 అం-వా.

హైద్రాబాద్-బి

సా॥ 60.12 మీ

6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 8-30 నేతి శ్రీరామశర్మ: వయొలిన్, 9-15 చెప్పుకోండ్లగ్గ వార్తలు. 9-45 సుసర్ల శివరాం.

విజయవాడ

ఉ॥ 857.1 మీ

6-30 సుప్రభాతము, ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: హైదరాబాద్ నుండి రిలే). 6-55సూక్తిముక్తావళి, 7-00తె-వా, 7-15 చతురంగం, 7-3 వి.వి కనకదుర్గ 8-00 అం-వా 8-15 లలితసంగీతము. (హైదరాబాద్ నుండి రిలే) 8-30 హైద్రాబాదు వలె,

మ॥12-30కార్మికులకార్యక్రమము -00- మహిళాసమాజం(హైదరాబాద్ నుండి రిలే), 1-30 లలిత సంగీతం, 1140 హిం-వా,1-50 తె-వా.

సా॥6-00 స్థానికప్రకటనలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, (హైదరాబాదునుండిరిలే) 6-20గ్రామస్థుల కార్యక్రమం|వసంగం 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సరంవినోదిని సమస్యా పూరణం7-45 ప్రసాద్ శాఆజాతళ్తు ప్రసంగం(హిందీ),7-55విరామసంగీతం 8-00నాటిక 8-30ఫిల్టుసంగీతం,8-45 వాద్యబృందం, 9-00 అం-వా, 9-25 విరామ సంగీతము. 9-45 లలిత సంగీతము, కె. శ్రీరామమూర్తి, 10-00 వి.వి.కనకదుర్గ, 10-30 అం-వా.

....

నాగ నాయకులతో శాంతిసంఘం చర్చలు

జూన్ 8న ప్రారంభం

షిల్లాంగ్, మే 17

జూన్ 8వతేదీన కొహిమా లోని చెడిమా శాంతిశిబిరంవద్ద నాగ రహస్య నాయకులతో శాంతి సంఘం చర్చలు జరుగుతాయి. శాంతి సంఘం డిసెంబరు ప్రతిపాదనలపై యీ చర్చలు సాగుతాయి.

వంతెన కూలి ఏడుగురి మరణం

బొంబాయి, మే 17

మహారాష్ట్రలో ఇక్కడికి 250 మైళ్ళదూరములో వున్న భూవసాల్ సమీపములో నిర్మాణములో వున్న వంతెన ఒకభాగం కూలి 7 గురు కార్మికులు మరణించారు. 38 మందికి గాయాలయినవి. మరణించిన వారిలో 5 గురు పురుషులు, ఇద్దరు స్త్రీలు.

పొరుగుదేశాలతో మైత్రి మనకు పెద్దరక్షణ

భారతీయ రిపబ్లికన్ పార్టీ అభిప్రాయం

బొంబాయి, మే 17

ఇరుగు పొరుగు దేశాలతో స్నేహసంబంధాల నేర్పరచుకొంటూ, కాశ్మీర్ సమస్యను పరిష్కారం చేసుకొన్నట్లు అయితే, దేశములోని ఆర్థిక సంపదను రక్షణకోసం ఖర్చుచేసే బదులు దేశాభివృద్ధికి వినియోగించ వచ్చునని భారతీయ రిపబ్లికన్ పార్టీ ఒక తీర్మానంలో భారత ప్రభుత్వాన్ని కోరింది.

దేశరక్షణకోసం భారతప్రభుత్వము తీసుకొంటూన్న చర్యలను బలపరుస్తూనే, పొరుగుదేశాలతో మైత్రినెరపటమే, దాదినుంచి మనకు పెద్ద రక్షణ అని పార్టీ వార్షికసభ చేసిన తీర్మానములో పేర్కొనబడింది.

ప్రభుత్వోద్యోగాలలో బౌద్ధమతస్థులకు యెక్కువ ఉద్యోగాలివ్వాలని మరొతీర్మానంలో కోరారు.

ఇతరపార్టీలతో యెటువంటి సంఘటనలూ రిపబ్లికన్‌పార్టీ ఏర్పరచుకోరాదని ఇంకో తీర్మానములో వివరించారు.

భూమిలేనివారికి భూమి పంచాలనే తీర్మానాన్ని కూడా ఆమోదించారు.

సమితి ప్రతినిధులచే డొమినికన్‌లో వాస్తవ పరిస్థితి పరిశీలన

సాంటోడొమింగో, మే 17

డొమినికన్ రిపబ్లిక్‌లో పరిస్థితిని సక్రమరీతిలో అవగాహనచేసుకొని వాస్తవ పరిస్థితిని కనుక్కోడానికి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పంపిన ఐదుగురు సభ్యులుగల ప్రతినిధివర్గం నిన్న ఇక్కడికిచేరింది. ఈ ప్రతినిధివర్గానికి కార్యదర్శి సైనిక సలహాదారు భారతీయ జనరల్ ఇందర్ జిత్ రిఖి నాయకులు.

ఈ ప్రతినిధివర్గం కొన్నివారాల పరిశీలనతరువాత భద్రతాసమితికి తమ నివేదిక అందజేస్తుంది.

జనరల్ రిఖి జనరల్ ఇంబర్టు రాజ్యాంగఅధికారి కర్నల్ ఫాన్సిస్కో కామనామ్‌ను కలుసుకొని మాట్లాడతారనికూడా తెలుస్తున్నది. ఈ ప్రతినిధివర్గం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన అంశాలపై కూడా విచారణ జరుపుతారని ఆశించబడుతున్నది.

కార్యక్రమము, 8-30 నేతి శ్రీరామశర్మ: వయొలిన్, 9-15 చెప్పుకోండ్లగ్గ వార్తలు. 9-45 సుసర్ల శివరాం.

ఆంధ్రప్రదేశ్ రజక సేవా సంఘం 25వ వార్షిక సభలు

ముఖ్యమంత్రి ప్రభృతుల ప్రసంగాలు

సికింద్రాబాద్, మే 17

పురపాలక సంఘాలు చాకలివారి సౌకర్యము కోసము దోబీఘాట్‌లను నిర్మిస్తే వారికి మేలు జరుగుతుందని నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నిన్న హిందీ విద్యాలయములో జరిగిన ఆంధ్రప్రదేశ్ రజకజనసేవ సంఘం 25వ వార్షిక సభలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవము చేశారు. కార్మిక, సమాచార రవాణా మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

చాకలివారికి ఆర్థిక సహాయము చేయడానికి వారి సంక్షేమము కోసం నాలుగు ప్రణాళికలో కృషి జరుగుతుందని ప్రతి సమితిలో చెరువులను నిర్మించి చాకలి వారికి సౌకర్యము కల్పించుమనే అంశంలో సాంకేతికచట్ట సంబంధమైన సాధక బాధకాలు ఉన్నాయని, అయినా శ్రీగురుమూర్తిగారు ఈ అంశాన్ని పరిశీలించి ఏమైన చేయగలిగే అవకాశాలు ఉంటే ప్రయత్నించవలసిందని కోరుతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

చాకలివారు దుస్తులను ఉతకడానికి ఆధునిక పద్ధతులను అమలులోకి తీసుకవచ్చి కాలముతోపాటు సాగిపోవాలని సమాజములోని ఇతర వర్గాలతోపాటు తాము ఒకరమని ఏకీభావముతో మెలగాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ గురుమూర్తి అధ్యక్షోపన్యాసమిస్తూ చాకలివారు కోరుతున్న సౌకర్యాలు న్యాయపూర్వక మైనవేనని వారికోసము దోబీఘాట్‌ల నిర్మాణం జరగాలని ఈ విషయములో రజకులు సహకార సంఘాలద్వారా కృషిచేస్తే త్వరగా పని జరుగుతుందని చెప్పారు.

జంట నగరాలలో దోబీఘాట్‌ల నిర్మాణము కోసము మునిసిపల్ కార్పొరేషన్ ఈసంవత్సరానికి 25 వేల రూపాయలను కేటాయించిందని వెల్లడించారు.

రజక సంఘము కార్యదర్శి శ్రీ పి. సీతారామయ్య స్వాగతోపన్యాసమిచ్చారు.

—||—

కీ.శే. నెహ్రూకు ఎన్ కుమా జోహార్లు

ఆళా, మే 17

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మృతి వల్ల ఏర్పడిన ఖాళీ పూర్తి పరానిదని ఘనా అధ్యక్షులు ఎన్‌కుమా అన్నారు. కీ. శే. నెహ్రూకు వీరు శ్రద్ధాంజలి సమర్పించారు.

ఆఫ్రికా ఆసియా సమైక్యత మహాసభకు వచ్చిన ప్రతినిధివర్గాలకు ఇచ్చిన విందులో ఎన్ కుమా మాట్లాడుతూ భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ గోవిందపాహేతో మాట్లాడుతూ కీ. శే. నెహ్రూ ప్రతిభను ప్రశంసించారు. ఆఫ్రికా అంతటా నెహ్రూపట్ల అశేష గౌరవాదరాలున్నాయన్నారు.

—....

అఖిలపక్ష సమావేశం

సింహళసమస్యల పరిష్కారానికి తమిళ కాంగ్రెసు సూచన

కొలంబో, మే 17

భాషా సమస్య, పౌరస్వత్వ సమస్య, వలస సమస్య మొదలైన వాటిని పరిష్కరించి జాతీయ సమైక్యతను అభ్యుదయానికి కాపాడేందుకు వెంటనేఅఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సింహళ తమిళ కాంగ్రెసు డల్లే సేనానాయకే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

పార్లమెంటులో ఈపార్టీకి ముగ్గురు సభ్యులున్నారు. వీరు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారు. సింహళ దేశము వారికి సింహళ భాష ఎటువంటిదో, తమిళం మాట్లాడేవారికి తమిళ భాష అటువంటిదే అన్న ప్రజాస్వామ్య సూత్రాలపై ఆధారపడి భాషా సమస్యను పరిష్కరించాలని వీరన్నారు.

....—

గ్లోచెస్టర్ షైల్డ్‌పై న్యూజిలాండ్ విజయం

బిస్టల్, మే 17

ఇంగ్లాండులో పర్యటిస్తున్న న్యూజీలాండ్ క్రికెట్ జట్టు మొన్న ఇక్కడ తొలివిజయం సాధించింది. న్యూజీలాండ్ జట్టు గ్లోచెస్టర్ షైల్డ్ జట్టును నాలుగువికెట్లతో ఓడించింది. న్యూజీలాండ్ విజయానికి డిక్ మోట్టు, బ్రూస్ టేలర్‌లు ప్రధానముగా తోడ్పడ్డారు. వీరుఅద్భుతముగా బౌల్ చేసి పరుగులు 5, 8 గ్లోచెస్టర్ షైల్డ్ రెండవ ఇన్నింగ్స్ వికెట్లను పడగొట్టారు.

గ్లోచెస్టర్ మొదట బ్యాటింగ్ ప్రారంభించి ఏడు వికెట్లకు 270 పరుగులుచేసి డిక్లేర్ చేసింది. దీనికి సమాధానముగా న్యూజీలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులు చేసింది. తరువాత గ్లోచెస్టర్ రెండవఇన్నింగ్స్‌లో 181 పరుగులుచేసింది. పిమ్మట న్యూజీలాండ్ 6 వికెట్లకు 160 పరుగులు చేసింది.

జనాభా పెరుగుదలను నిరోధించాలి

మన బిడ్డలకు సరైన విద్య, తిండికావాలంటే ఇది అవసరమని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 17

నాలుగు ప్రణాళికల కాలములో అమలుపరచే జాతీయ కుటుంబ నియంత్రణ నొకదానిని తయారుచేసి ప్రతి వెయ్యి మందికి 40 మంది పుట్టే జననం రేటును ఇరవైకి తగ్గించాలని జనశక్తి పరిశోధనసంస్థ డైరెక్టరు శ్రీ ఆర్. ఎ. గోపాలస్వామి తయారుచేసిన ఒక నివేదికలో కోరారు.

జనాభా పెరుగుదల వలన మనము సాధించిన ఆర్థికవిజయాలనుంచి పొందవలసిన లాభాలను ప్రజానీకం పొందలేక పోతుందని ఆ నివేదికలో పేర్కొన్నారు.

మనము మన దారిద్ర్యాన్ని పారద్రోలటానికి ఎంతకృషిచేస్తున్నా జనాభా పెరుగుదలను నిరోధించటానికి చర్యలు తీసుకోకపోవడం వలన మన బాల బాలికలకు సరయిన తిండి, విద్య అందచేయలేకపోతున్నామని, మన ప్రజలకు ఉద్యోగ వసతులు కల్పించలేకపోతున్నామని అన్నారు.

....—

ప్రాగాటూల్స్ కర్మాగారం దినదినాభివృద్ధి

కార్మికసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రసంగం

హైదరాబాద్, మే 17

ప్రాగాటూల్స్ కర్మాగారం భారత దేశంలోని ఇతర ప్రభుత్వరంగంలోని కొన్ని కర్మాగారాల వలె గతములో వచ్చిన నష్టాలను అధిగమించి వరుసగా అధిక లాభాలను ఆర్జిస్తూ అభివృద్ధి చెందుతున్న సంస్థఅని నిన్న ప్రాగాటూల్సు ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి అన్నారు.

కార్మికసంఘ సర్వసభ్య సమావేశములో ప్రసంగిస్తూ శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రాగాటూల్స్ కర్మాగారము క్రమంగా ఆర్జించిన లాభాలను వివరించి, ఈ కర్మాగారం సక్రమరీతిలో ఉత్పత్తులను పెంచి సామర్థ్యంతో పనిని చేస్తున్నదని చెప్పారు.

కార్మికులకు వివిధ ఒప్పందాలనను సరించి కరువుభత్యంలో వృద్ధిజరిగిందని చెప్పారు. జీతాలలోకూడా సక్రమమైన వృద్ధిజరుగుతుపుందని, ఈ కార్మిక సంఘం భారతదేశంలో ఇతరసంఘాల వలె కర్మాగారంలోని వివిధ కార్యకలాపాలకు చేయూతనిచ్చి దేశానికి సేవచేస్తుందని ఆయన నొక్కి వక్కాణించారు.

....—

విశ్వ విద్యాలయాలలో విద్యార్థిసలహాసంఘాలు

కేంద్రప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, మే 17

విద్యార్థి సలహా సంఘాలను ఏర్పాటు చేయాలని దేశంలోని విశ్వ విద్యాలయాలన్నింటికీ కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఆదేశాలు పంపించింది.

ప్రస్తుతం ఈ సంఘాలు ఉన్న విశ్వ విద్యాలయాలలో వీటినిపటిష్ఠంచేయాలనీ మరింత సమర్థవంతం చేయాలనీ అన్నారు.

ఇండియాలోను, విదేశాలలోను సాగుతున్న ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారాన్ని వీరుపోగుచేయాలి స్వంతఖర్చుతో విదేశాల కెళ్ళి విద్యాభ్యాసం చేయదలచినవారి దరఖాస్తులను ఈసంఘాలు పరిశీలించాలి, కలకత్తాలో జరిగిన గోష్ఠి సిఫారసులపై విద్యామంత్రిత్వశాఖ ఈఆదేశమిచ్చింది

....

లాలీ ఇనిస్టిట్యూట్ టెన్నిస్ టోర్నమెంటు

ఉదకమండలం, మే 17

ఇక్కడ జరుగుతున్న లాలీ ఇనిస్టిట్యూట్ టెన్నిస్ టోర్నమెంటులో జూనియర్ డబుల్స్‌ఫైనల్‌లో సి. జి. కె. భూపతి, ఎ. బత్తలు విజయము పొందారు. వీరు సచ్చిదానంద, శ్రీనివాస్‌లను 6-5, 8-6 స్కోరుతో ఓడించారు. భూపతి, ఈ టోర్నమెంటు పురుషుల డబుల్స్‌ఫైనల్స్‌కు సింగిల్సు సెమీఫైనల్సుకుకూడా చేరుకున్నాడు, డబుల్సు ఫైనల్‌లో ఆయన అప్పారావుతోకలిసి ఆడతాడు.

ఆగస్టు 29 న రాష్ట్రభాషా ప్రవీణ్ మౌఖిక పరీక్షలు

హైదరాబాద్, మే 17

దక్షిణ భారత్ హిందీ ప్రచార సభ (మద్రాసు) వారి రాష్ట్రభాషాప్రవీణ్ తృతీయభాగ్ (మౌఖిక పరీక్షలు 1965 ఆగస్టు 29 న జరుగుతాయని తెలుస్తున్నది.

పై పరీక్షలలో వ్రాతపరీక్షలు వాని ఉత్తీర్ణులయిన అభ్యర్థులు మౌఖిక పరీక్షలు ఇవ్వదలచుకుంటే జూన్ 5వ తేదీలోగా తమ దరఖాస్తులను పంపవలసిందని పరీక్షలకార్యదర్శి ప్రకటిస్తున్నారు.

స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య సూచన

సల్వాటియా, మే 17

ప్రభుత్వం ఎంతఖర్చుచేసినా దానికి స్వచ్ఛంద సహాయసంస్థలు కూడా తమ కృషిని జోడిస్తేనేగాని ప్రజలకు పూర్తి సహాయాన్ని అందించటం కష్టమవుతుందని కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య రాజస్థాన్‌లోని సల్వాటియాలో రాళ్ళుకొట్టే కార్మికుల సమావేశములో మాట్లాడుతూ అన్నారు.

పెరుగుతున్న జనాభాదృష్ట్యా ప్రభుత్వము ఎంతసహాయం చేసినా అది సరిపోయినంతగా ఉండదని అన్నారు.

తమ తమ సంస్థలలో పనిచేసే కార్మికుల కోసం పెద్ద పెద్ద పరిశ్రమదారులు తామే సహాయం చేయాలి. చిన్న పరిశ్రమదారులయితే వారి సహాయంతో పాటు ప్రభుత్వం కూడ కొంత సహాయము చేయగలుగుతుందని అన్నారు.

——

ఆఫ్రో ఆసియా సమైక్యతా సభల ముగింపు సమావేశం

విన్నెబా. మే, 17

ప్రథమ ఆఫ్రో-ఆసియా, లాటిన్ అమెరికా ప్రజలసమైక్యతామహాసభలు వచ్చే జనవరిలో క్యూబాలో జరుగుతాయని నిన్న ఇక్కడ సమాప్తమైన ఆఫ్రోఆసియా సమైక్యతా సభలో ప్రకటించబడింది.

ఏడురోజులపాటు జరిగినసమైక్యతా సభలు నిన్నటితో ముగిసాయి. ముగింపు సమావేశంలో ప్రపంచ పరిస్థితిపై ఒక సాధారణ రాజకీయ తీర్మానాన్ని ఆమోదిస్తూ ఐక్యరాజ్య సమితి పునర్వ్యవస్థీకరించబడాలని కోరుతూ సామ్రాజ్యవాదాన్ని ఖండించారు. ప్రపంచంలోని వివిధ భూభాగాలనుండి విదేశీ సైన్యాలు ఉపసంహరించుకోబడాలని కూడా ఈతీర్మానం విజ్ఞప్తి చేసింది,

మూడు ఖండాంతరాలమధ్య ప్రథమ సమైక్యతా సభను జనవరి 6న జరిగే క్యూబా స్వాతంత్ర్యోత్సవాల సందర్భములో హవానాలో జరుపుతామని. విన్నెబా ప్రకటనగా ప్రకటించబడింది క్యూబాలో ఈసభ జరుపాలని ఇంతకు పూర్వం ఘానాలోని క్యూబా రాయబార్మిసెనర్ అరమాండో ప్రతిపాదించారు.

××

ప్రజాస్వామిక సోషలిజాన్ని కాంగ్రెసు ఆచరణలోకి తేలేదట

కాంగ్రెసు తిరుగుబాటువారుల విమర్శ

త్రిచూర్, మే 17

భారత జాతీయ కాంగ్రెసు, జవహర్‌లాల్ నెహ్రూ ప్రవచించిన ప్రజాస్వామ్య సోషలిజాన్ని ఆచరణలోకి తీసుకరాలేదని. ఆపార్టీలోకిజాతి విరుద్ధ శక్తులు, అభివృద్ధి నిరోధకులు ప్రవేశించడంవల్ల ప్రజాస్వామ్య తత్వాన్ని కోల్పోయిందని నిన్న కేరళ తిరుగుబాటు కాంగ్రెసు వాదులువ్యాఖ్యానించారు.

'ప్రజాస్వామ్య కాంగ్రెసువాదులు, వివిధ రాష్ట్రాలలోని కాంగ్రెసుపార్టీని వదిలి మరో పార్టీని నెలకొల్పుకోవడము మంచిదని ఈ తిరుగుబాటు కాంగ్రెసువాదులు ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ విజ్ఞప్తి చేశారు. త్వరలోనే అఖిలభారత స్థాయిలో ఒక మాతన ప్రజాస్వామిక పార్టీ ఉదయించగలదని వీరు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఏపరిస్థితులు తమను కాంగ్రెసును విడిచి కొత్తపార్టీని నెలకొల్పేటట్టు చేశాయోవివరిస్తూ మైసూర్ కాంగ్రెస్ తిరుగుబాటుదారులు శ్రీ యస్. చెన్నయ్య, శ్రీ టి. సుబ్రహ్మణ్యం ఈ సమావేశంలో చెప్పారు,

కాంగ్రెసు పరిపాలనలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని ఈ అవినీతిని, కాంగ్రెసు దుష్పరిపాలనను తుదముట్టించాలంటే అఖిలభారత స్థాయి ఒక ప్రజాస్వామిక నూతన పార్టీ అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

....—

బస్సు లోయలోకూలి 14 మంది మృతి

కొలంబియా, మే 17

బొగోటాకి ఆగ్నేయ దిశలో వున్న ప్రాంతంలోని ఒక లోయలో ప్రమాదవశాత్తు ప్రయాణీకుల బస్సు 800 అడుగుల లోయలో కూలి 14 మంది చనిపోయారని: ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తున్నది.

4వ సంయుక్త వారం

ఫిల్మిండియా వారి:

సంగ్రామ్

(కలర్‌లో కొంతభాగం)

తా॥ దారాసింగ్, గీతాంజలి, రంధావ.

దర్శకత్వం: బాబుభాయ్ మిస్త్రి

ప్యాలెస్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

18 వ వారం

జోహార్ ఫిల్మ్స్ వారి:

జోహార్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, బి.యస్. జోహార్, సిమి, సోనియా సహని.

దర్శకత్వం: బి. యస్. జోహార్

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

7వ సంయుక్త వారం

విభూతి మిత్రాస్:

జీచాహ్తా హై

తా: జాయ్‌ముఖర్జీ, రాజశ్రీ, రాజేంద్రనాథ్, అచలసచ్‌దేవ్, మోతీలాల్, నజీర్‌హుస్సేన్, జీవన్, శ్యామ, పూర్ణిమ.

దర్శకత్వం: విభూతిమిత్ర.

సంగీతం: కళ్యాణ్‌జీ-ఆనంద్‌జీ

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి!

ప్రభాత్ - హైదరాబాద్

రోజు 2-45, 6-00, 9-30

అంజలి-సికింద్రాబాద్

రోజు 2-15, 6-00, 9-30

6వ సంయుక్త వారం

కిషోర్ సావున్:

పూనమ్-కి-రాత్

(వయోజనులకు మాత్రమే)

తా: మనోజ్‌కుమార్, కుముద్‌ఛుగాని, నందిని, శివ్‌కుమార్, రవీంద్రజెనర్జి, రాజేంద్రనాథ్, ప్రవీణ్ చౌదరి, కిషోర్ సాహు.

నిర్మాణం, దర్శకత్వం: కిషోర్ సాహు

సంగీతం: సలీల్ చౌదరి

నౌరంగ్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

—విజయ రిలీజ్.

నేడే చూడండి

తా॥ ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ

రాహత్ మహల్ (ముషీరాబాద్)

2 ఆటలు: 6-00, 9-30

8వ సంయుక్త వారం



అశోక్ - హైదరాబాద్

మినర్వా- సికింద్రాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30.

—విజయ రిలీజ్.

నేడే చూడండి!

బాబూ మూవీస్

తేనెమనసులు

దర్శకత్వం- ఆదుర్తి

దీపక్ హైదరాబాద్ — సెలెక్టు-బజారు

రోజు 3 ఆటలు

నేడే చూడండి — నేడే చూడండి

హైదరాబాద్ మూవీస్

కీలుబొమ్మలు

దర్శకత్వం. సి.యస్ రావు — నిర్మాత. పి.గంగాధరరావు

సాగర్ — ప్యారడైజ్

రోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30

—వాణి రిలీజ్

మున్సిపాలిటీ కార్యాలయం—మహబూబ్‌నగర్

నెం. 847 — తేది. 13-5 65

ప్రకటన

ఈ మున్సిపల్ కార్యాలయంలో రు. 100-180 స్కేలులో ఓవర్సీర్ పదవి ఖాళీగా యున్నది. కనీస విద్యాయోగ్యతలు: ఎల్. సి. ఇ. ప్యాస్ పైన పేర్కొన్న యోగ్యతలు కలిగి ఈ కార్యాలయంలో ఉద్యోగం కోరదలచేవారు తమ వద్దగల అవసరమైన సర్టిఫికెట్లు, విద్యాయోగ్యతల సర్టిఫికెట్‌తో చైర్మన్ మున్సిపల్ కౌన్సిల్‌కు దరఖాస్తు చేయవలెను. నిబంధనల ప్రకారం అలవెన్సు పొందుటకు అర్హులు. దరఖాస్తులు 31-5-1965 లోపు యీ కార్యాలయానికి అందచేయవలెను. పైన పేర్కొన్న తేది తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు.

చైర్మన్
మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ.

హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో డిప్లమా ప్రవేశము

1. సేలం, హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ఇండియన్ ఇనిస్టిట్యూట్‌లో హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో మొదటి సంవత్సరం డిప్లమాకోర్సు రాబోవు సెషన్ 1-7-65 నుండి ప్రారంభించబడును. ఇది హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో డిప్లమాకు ముఖ్యంగా ప్రత్యేకించబడిన 3 సంవత్సరములకోర్సు:

2. ప్రవేశమునకు నిర్ణీతమైన కనీసవిద్యాయోగ్యతలు: పరీక్షకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితము మరియు ఇంగ్లీషుతో సెకండరీస్కూల్ సర్టిఫికెట్ మెట్రిక్యులేషన్, హైస్కూల్ లేక సమానమైన పరీక్ష లేదా ప్యాసయివుండవలెను. ఎన్నికైన ప్రతిఅభ్యర్థికి కోర్సు కాలములో నెలకు రు. 60/- స్టయిపెండ్ యివ్వబడును. ఇనిస్టిట్యూట్‌లో బోధనా రుసుములేదు.

3. ఆంధ్రప్రదేశ్ నుండి 12 మంది అభ్యర్థుల ఎన్నుకోబడును. నేతవృత్తి పనివారలకు వారి పిల్లలకు, ఇతరవాటిలో ప్రాధాన్యం యివ్వబడును. ఈ అవసరమునకై నియమించబడిన కమిటీచే సెలక్షన్ జరుపబడును.

4. ఉద్దేశ్యంగల అభ్యర్థులు తమ దరఖాస్తులను డైరెక్టర్ హ్యాండ్‌లూమ్స్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌కు 31-5-65 లోపు అందునట్లు పంపవలెను. తగిన పోస్టేజీ (0-25 పైసలు) స్టాంపుగల స్వంతఅడ్రసు కవరుజతపరుస్తూ హై

రాణీ షేవర్స్

అత్యంత ఆధునికమైన కోళ్ళ పెంపకం కేంద్రం

ఉత్తరహిందూదేశంలోవుండేకోళ్ళ పెంపకం కేంద్రాలలో ఇదే చాలా పెద్దదీ ప్రసిద్ధి చెందినదీను. ఢిల్లీ నగరానికి సుమారు 14 మైళ్ళ దూరంలో న్యూఢిల్లీ - పాలం - గుర్గావ్ రోడ్డు వానకొని సుమారు 15 ఎకరాల స్థలంలో ఈ కేంద్ర నెలకొల్పబడింది. దీనిని నెలకొల్పినవారు శ్రీమతి రాజ్ రాణీ మెహరా. ఈమె మన సైనిక దళములోని ఒక ఉన్నత అధికారి సతీమణి మొదటి రోజులలో ఈమెకాము నివసించే ఇంటి వెనక భాగములో కొద్దిసంఖ్యలో కోళ్ళను పెంచేవారు. వాటినికూడా ఎంతో శ్రద్ధగాఅ దరూచూచి మెచ్చుకొనేలా పెంచేవారు. "ఈ విజయానికి కారణం ఏమిటి?" అని ఎవరైనా వచ్చినప్పుడు "సరిశుభ్రత, అంటువ్యాధులు సోకకుండా వాటిని బయటి ప్రపంచమునుంచి వేరుగా వుంచడం" అని శ్రీమతి మెహరా సమాధానం చెప్పారు.

"మీరు కోళ్ళను భారీయెత్తున పెంచినట్లయితే మంచి లాభదాయకముగా వుంటుందని" ఒక ప్రభుత్వోద్యోగి యథాలాపంగా అన్నమాటే శ్రీమతి మెహరా బ్రహ్మాండమైన ఒక కోళ్ళ పెంపకం కేంద్రాన్ని స్థాపించడానికి కారణమైంది.

పాశ్చాత్య దేశాలలోని ప్రసిద్ధి చెందిన కోళ్ళ పెంపకం కేంద్రాలతో నెలల తరబడి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిన తరువాత వెనడాకు చెందిన "షేవర్ కోళ్ళ పెంపకం కేంద్రం" వారు శ్రీమతి రాజ్ రాణీ మెహరాతో కలిసి మన దేశములో కోళ్ళ పెంపకం కేంద్రాన్ని నిర్వహించడానికి అనుమతించారు. దీని ఫలితమే రాణీ షేవర్స్ కోళ్ళ పెంపకం కేంద్రం.

రెండున్నర సంవత్సరాల క్రితం ఇది కేవలం రెండు కోళ్ళశాలలతో ప్రారంభ పబడింది. ఆ నాడు వీటిలో వుంచబడిన కోళ్లు అన్నీ కెనడా నుంచి వచ్చినవే.

ఈ నాడు 180' × 80' విస్తీర్ణము వుండే ఆధునికమైన 10 శాలలలో 20,000 కోళ్ళు పెంచబడుతున్నాయి. వీటిలో వైట్ లెగ్ హారన్స్, రెడ్ ఐలెండ్ రోడ్స్ వున్నాయి.

ఈ కేంద్రములోని కోళ్ళకు మిశ్రమాహారాన్ని తయారుచేసే యంత్రం కూడా దీనిలోనే నెలకొల్పబడింది. శాలలలోవుండే కోళ్ళకు యంత్ర సహాయము ద్వారా నీటిని సరఫరా చేయడానికి రెండు గొట్టపు బావులు వున్నాయి. శాలలో ప్రవేశించేముందు ప్రతి ఒక్కరూ తమ పాదాలను క్రిమినాశక ఔషధముతోనిండిన తొట్టెలో పాదాలనుముంచి, మరీలోనికి ప్రవేశించాలి. ఈ నియమాన్ని విధిగా పాటించడం వలన ఈ ఆవరణలోనికి మనుష్యుల ద్వారా అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం వుండదు.

ఈ కేంద్రములో ఒక పశువుల డాక్టరు, 40 మంది పనివారలు రాత్రింబవళ్ళు పని చేస్తూ వుంటారు. ఇక్కడ పనిచేసే వారికి ప్రత్యేకముగా ఒక కేన్టీన్ వుంది.

ముఖ్యముగా మేలిరకపు కోళ్ళను తయారుచేసే కేంద్రముగా ఇది ప్రసిద్ధి చెందింది. ఒకే రోజు వయస్సువుండే కోడిపిల్లలు ప్రతిదినమూ రైళ్ళమీద, మోటారు శకటాలమీద, విమానాల మీద దేశములోని వివిధ ప్రాంతాలకు పంపబడుతూ వుంటాయి. "రాణీ ఫేట్" వ్యాధి వాటికి సోకకుండా టీకాలువేసి, ఆడ, మగ, కోడిపిల్లలను విడదీసి చక్కగా ప్యాక్ చేసి వీటిని ఈ విధముగా పంపడం జరుగుతూంది.

కోడిపిల్లలను పెంచే మేలిపద్ధతులన్నిటినీ ఈ కేంద్రం పుణికి పుచ్చుకొన్నదనడంలో అతిశయోక్తి ఏమీ లేదు. ప్రక్కనవుండే కోళ్ళ ఈకలను పీకివేయకుండాను, కోడి పిల్లలను తిని వేయకుండాను వాడిగావుండే వాటి ముక్కుకొనలు కత్తిరించి వేయబడతాయి. ప్రతికోళ్ళశాలలోను డజనుకు పైగా గూళ్లు, మేతవేసే తొట్టెలు, నీటిపాత్రలు అమర్చబడినాయి. ఈ శాలలనుండి ప్రతిరోజూ గుడ్లను పోగు చేసి బ్రహ్మాండమైన పొదిగే యంత్రాలకు చేర్చబడతాయి. ఈ కేంద్రములోని కోళ్ళు గుడ్లను పెట్టడంలో అరితేరినవనీ, ఒక్కొక్కటి ఏడాదికి 240 నుండి 280 గ్రుడ్లవరకూ పెట్టుతుందనీ శ్రీమతి రాజ్ రాణీ మెహరా అన్నారు. ఈశాలలలో ఎప్పుడైనా కోళ్ళ వ్యాధులు వ్యాపించినాయా అని అడిగినప్పుడుఇంతవరకూ అలాంటిదేమీ జరుగలేదనీ-పరిశుభ్రతకి ప్రాధాన్యం ఇచ్చినప్పుడు వ్యాధులు దూరంగా వుంటాయనీ ఆమె అన్నారు.

కెనడాదేశమునుండి వచ్చిన శాస్త్రజ్ఞుడు ఇప్పుడు తిరిగి కెనడా వెళ్ళిపోయారు. ఈ కేంద్రములోని పనివారలు ఆ శాస్త్రజ్ఞునిద్వారా సాంకేతిక విషయాలనన్నిటినీ నేర్చుకొన్నారు. ఇప్పుడు శ్రీమతి మెహరా ఈకేంద్రాన్ని స్వయంగా, అతిసమర్థతతో నిర్వహిస్తున్నారు. అయితే మన దేశపు ప్రస్తుత ఆహార పరిస్థితి తనకు చాలా ఆందోళనకరంగా వుందనీ, తన కేంద్రములోని కోళ్ళకు కావలసిన ఆహార పదార్థాలు కొరతలేకుండా దొరికినట్లయితే అదే తనకు పదివేలనీ ఆమె అన్నారు.

మన దేశములోని తక్కిన కోళ్ళ పెంపకం కేంద్రాలు "రాణీ షేవర్స్" నుండి నేర్చుకొనవలసినదెంతైనావుంది

— —

ఏలేశ్వరస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ

నాగార్జునసాగర్, మే 17

కృష్ణానది ఎడమ కాల్వ వద్ద ఏలేశ్వరం శిథిలాలనుంచి తొలగించిన శ్రీ ఏలేశ్వరస్వామి (ఈశ్వరుడు) విగ్రహాన్ని గురువారమునాడు నాగార్జునసాగర్ వద్ద బాలాలయములో పునఃప్రతిష్ఠ చేశారు.

నాగార్జునసాగర్ జలాలవల్ల ఏలేశ్వరం మునిపోయేపరిస్థితి ఏర్పడినందున యీ విగ్రహాన్ని తొలగించవలసి వచ్చింది.

ఈ విగ్రహానికి శాశ్వత దేవాలయం నిర్మిస్తారట.

— —

గోరఖ్‌పూర్‌లో ప్రశాంత పరిస్థితి

మొత్తం 223 మంది అరెస్టు

గోరఖ్‌పూర్, మే 17

గోరఖ్‌పూర్‌లో నిన్నటి సంఘటనల తరువాత నేడు ప్రశాంత పరిస్థితి ఏర్పడింది.

నిన్నటి సంఘటనల సందర్భంలో యింతవరకు 223 మందిని అరెస్టు చేశారు.

నగరంలోని పిఠాపూర్ ప్రాంతంలో ఉద్రిక్తులయిన ప్రజలు నిన్న రైలునుఆపి, నలుగురిని బయటికిలాగి ముగ్గురిని చంపి, నాల్గవ వ్యక్తిని గాయపరిచారు. గోరఖ్‌పూర్‌కు 8 మైళ్ళ దూరంలో డొమిన్‌గార్ స్టేషన్ సమీపంలో వారి శవాలు దొరికాయి.

ఎ.పి.పి.యస్.సి.:

గ్రూప్ 1 సర్వీసెస్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 17

గత, ఫిబ్రవరి, మార్చి మాసాల్లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించినటువంటి గ్రూప్ 1 సర్వీసెస్ లిఖిత పరీక్షా ఫలితాలు దిగువ ప్రకటించబడినవి. మౌఖిక పరీక్షా ఫలితాలు అభ్యర్థుల చిరునామాకు తెలుపబడుతున్నవి. జూన్ 7 నుండి 18వ తేదీ వరకు సర్వీస్ కమీషన్ ఆఫీస్‌తో నిర్వహింపబడే ఇంటర్‌వ్యూలో పాల్గొనే అర్హతను ఈఅభ్యర్థులు పొందారు.

2 10 12 13 18 20 21 29
32 33 39 42-ఎ 45 49 50
58 61 68 71 73 76 79 96
103 7 20 22 26 32 41 44
54 55 56 62 63 65 66 68
69 80 91 92 211 20 25
28 31 35 36 43 59 62 64
73 74 75 86 92 95 99 303
11 17 26 27 30 31 32 33
44 45 48 49 50 51 52 54
59 61 77 79 86 91 97 99
402 6 12 20 25 29 31 37
42 43 46-ఎ 53 63 70 73
76 507 9 10 16 22 23 25
29 31 55 56 58 64 66 69
73 85 88 89 91 92 94 97
98 601 3 12 13 20 30 31
36 43 44 48 55 56 65 68
80 81 93 94.

....

ధాన్యసేకరణకు హైదరాబాద్ జిల్లాకు 10 లక్షలు మంజూరు

డా. చెన్నారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మే 17

హైదరాబాద్ జిల్లాలో పంటలకాలానికి ముందు ఆహారధాన్యాల కొరత ఏర్పడకుండా తగినచర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పదిలక్షల రూపాయలు మంజూరుచేసిందని ఆర్థికమంత్రి డా॥ చెన్నారెడ్డి గతరాత్రి తాండూరు తాలూకా చెన్నూరుగ్రామంలో ప్రసంగిస్తూ వెల్లడించారు. ఈ ధనముతో ధాన్యాన్ని సేకరించి పంపిణీచేస్తారు.

ఒకటిరెండులక్షలటన్నులతోన్నలను గుజరాత్ మహారాష్ట్ర ప్రభుత్వాలుసేకరించి ఆంధ్రకు సప్లయిచేయాలని కోరగలమని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ బియ్యము సప్లయి చేస్తున్నదన్నారు.

.....

రికాబ్‌గంజ్‌లో పేదరుల నిర్బంధం

(గోలకొండపత్రిక విలేఖరి)

హైదరాబాద్, మే 17

గత కొన్నిమాసాలుగా రికాబ్‌గంజ్ ప్రాంతంలోని ప్రజలను పీడిస్తున్న జూదగాళ్ళ బృందాన్ని శనివారం రాత్రి ఆకస్మాత్తుగా జరిపినదాడిలో నగర పోలీసువారు పట్టుకొన్నారు.

చార్ మినార్ డివిజను సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ గోవిందరెడ్డి అజమాయిషీకింద జరిగిన ఈ దాడిలో అయిదుగురు అరెస్టు చేయబడ్డారు. ఐదువందల రూపాయల నగదు, పేకముక్కలుపాచికలుమున్నగునవి స్వాధీనపరచుకోబడ్డాయి.

.....

బ్రహ్మానందరెడ్డి ఎన్నిక కేసు

(మొదటి పేజీ తరువాయి)

నాదెండ్ల సంఘం అధ్యక్షుడుగా గుర్తిస్తున్నట్లు ఆ లేఖలోవున్నది. డిసెంబరు 7వ తేదీన ఈ లేఖను ఆయన దాఖలు చేశారు.

నాలుగు నెలలు ముందుగా యిలాంటిలేఖ దొరకలేదని బ్యాంకు వారాన్నప్పుడు డిసెంబరులో దానిని సాక్షి ఎలా దాఖలు చేయకలిగారని అడ్వొకేటు ప్రశ్నించారు. ఈ లేఖపై నంబరుకాని, దానిని పుచ్చుకొన్నవారి సంతకం కానిలేదని అడ్వొకేటు ట్రిబ్యునల్ దృష్టికి తెచ్చారు.

1961 జులై 30న అదే సంవత్సరం సెప్టెంబరు 9న దాఖలుచేసినరెండు ఎగ్జిబిట్స్ (లేఖలు) విషయం శ్రీ చౌదరి ట్రిబ్యునల్ దృష్టికి తెచ్చారు. మొదటి లేఖలో నరసరావుపేట సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వాసుదేవమూర్తి, శ్రీ ఎన్. ఆదినారాయణ ఎన్నికను గుర్తిస్తూ ఆయనకు వెంటనే ఛార్జి అప్పగించవలసిందిగా శ్రీ రామలింగస్వామిని ఆదేశించారు. అలా చేయకపోతే చట్టప్రకారం తగినచర్య తీసికోగలమని హెచ్చరించారు.

కాని ఒక నెల తరువాత శ్రీ వాసుదేవమూర్తి వ్రాసిన రెండవ లేఖలో ఎన్నిక యింకా వివాద గ్రస్తంగానే వున్నదని వ్రాశాడు. నాదెండ్ల సమితి అధ్యక్షుడు, బి. డి. ఒ. ఎన్నికలను గురించి దర్యాప్తుచేస్తూ డిప్యూటీ రిజిస్ట్రారుకు వ్రాసిన లేఖలకు సమాధానముగా ఈ రెండవ లేఖను ట్రిబ్యునల్ లో దాఖలుచేశారు.

ఈ రెండు లేఖలవల్ల డిప్యూటీ రిజిస్ట్రారు అబద్ధంచెప్పాడని తేలుతున్నది స్థానిక నాయకుల ఉత్తరువుల ప్రకారం యీ గజెటెడ్ ఆఫీసరు నడుచుకోవలసి వచ్చిందని తేలుతున్నదని శ్రీ లింగయ్యచౌదరి అన్నారు.

ఆదినారాయణ గోదాముపై దాడిచేసి 18 వేల రూపాయల విలువగల సరుకులను స్వాధీనం చేసికొన్న కేసుయాన్ని ప్రస్తావించి, హైకోర్టులో ఆదినారాయణ దాఖలుచేసిన రిట్ దరఖాస్తును తోసివేసిన మాట వాస్తవమేనని అయితే హైకోర్టు యిచ్చిన తాత్కాలిక ఉత్తరువులే పిటిషనర్ వాదాన్ని బలపరచడానికి చాలునని శ్రీ లింగయ్య చౌదరి అన్నారు.

మధ్యాహ్నం తిరిగి ప్రాధాన్యమైన విచారణలో శ్రీ లింగయ్య చౌదరి నాదెండ్ల బి. డి. ఒ. పదవి కాలాన్ని పొడిగించడానికి ఆయన చేసిన మంచి పనే కారణమన్న వాదాన్నిప్రస్తావించి పారిశ్రమిక పాఠశాల భవనం, పారిశ్రమిక ఆరోగ్య కేంద్రం యీ రెండే ఆయన మంచిపనులని అన్నారు

ప్రజలిచ్చిన విరాళాలతో పాఠశాల భవనానికి 1959 లోనే పునాదులు వేశారు. నేటి వరకు యీ పాఠశాల భవనం పూర్తికాలేదు. పారిశ్రమిక ఆరోగ్య కేంద్రం విషయంలో కూడా 1959 లోనే 8 వేల రూపాయలు ప్రజలు విరాళంగా యిచ్చారు.

ఇంతవరకు దానికి పునాది కూడా వేయలేదు. ఈ కారణాలవల్లనే స్థానిక ప్రజలు బి. డి. ఓను బరితీ చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరారు. కాని ఒక ప్రత్యేక ఉద్దేశంతో శ్రీ నరసింహారెడ్డిని నాదెండ్ల బి. డి. ఓ గా పంపి, ఆయనను అక్కడే వుంచారు.

శ్రీ లింగయ్యచౌదరివాదం పూర్తికాలేదు.

(శనివారమునాటి వివరాలు 8వ పేజీ 7వ కాలంలో)

సూర్యాపేట కాంగ్రెస్ వాదులపై శ్రీశైలం సిద్దారెడ్డి విమర్శ

నిర్హేతుక మనుసదని శ్రీ డి. పాండు ప్రకటన

హైదరాబాదు, మే 17

సూర్యాపేట తాలూకా యునైటెడ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి పాండు దిగువ ప్రకటనచేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ శైలం సిద్దారెడ్డిగారు నల్లగొండజిల్లాలో ఇటీవల పర్యటనజరిపి అతివాద కమ్యూనిస్టులి రహస్య కుతంత్రాలను ప్రజలకు వెల్లడించారు. కమ్యూనిస్టులు సూర్యాపేట కేంద్రంగా లోగడ తెలంగాణ ఉద్యమంవలె దేశద్రోహ కార్యకలాపాలను సాగిస్తున్నారనీ, కాంగ్రెసు వారి పొలాలలో ధాన్యాన్ని బహిరంగంగా కొల్లగొట్టి ప్రజలు భీకావహులు చేస్తున్నారని వివులముగా వివరించారు. అంతవరకందరూ అంగీకరించిన సత్యాలే. కాని, అదేరోజు చేసినట్టు ఇటీవల ఒకదినపత్రికలో ప్రచురితమైన (గోలకొండ పత్రిక కాదు) ప్రకటనలో సూర్యాపేట కాంగ్రెసియన్లపై శ్రీ సిద్దారెడ్డిగారు చేసిన ఆరోపణలు మొత్తం కాంగ్రెసు సంస్థకే, అప్రతిష్ఠాకరంగానూ, అవమానకరముగానూ ఉన్నాయి. ఈ ప్రాంతాలలో పాతకాంగ్రెసు వారు నైతికంగా పతనమయినారన్న ఆరోపణ అసమర్థనీయంగా ఉన్నది.

శ్రీయుతులు రౌతు రాజేశ్వరరావు బైరెడ్డి పట్టారెడ్డి డాక్టర్ శర్మ, రంగారెడ్డి ఎలిమినేటి రామనరసయ్య, నెమ్మికంటి సోమన్న, అనంతరెడ్డి లాంటి అనుభవజ్ఞులు కాంగ్రెసుసంస్థకోసం అహోరాత్రాలు శ్రమించి, కాంగ్రెసును పటిష్ఠం చేయడము కోసం ఎన్నో త్యాగాలు చేసినవారిని అవమానపరిచే విధంగా నున్నది.

30 సంవత్సరాలనుండి కాంగ్రెసు సంస్థకు సేవచేస్తున్న వారినీ, వారికి కాంగ్రెస్ పై ఉన్న భక్తివిశ్వాసాలను శంకించే ప్రకటన శ్రీ సిద్దారెడ్డి గారు చేయడం విచారకరం ఈనిధంగా సిద్దారెడ్డిగారి నడవడి వారి మీద ద్వేషంవల్లగాని, అసూయ వల్లగాని, కాదు, కాని ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి లాంటి బాధ్యతాయుతమయిన పదవులలో ఉన్న కాంగ్రెసు పెద్దలు బాధ్యతా రహితముగా తమ తోటివారిని ఏ మర్యాద చడము నిర్హేతుకము, నిరర్థకమని నిస్సంశయముగా చెప్పవచ్చును.

కాంగ్రెసులో చేరిన కమ్యూనిస్టులు మరీ అవినీతికి పాల్పడుతున్నారని, వారు కాంగ్రెసుకీర్తి భంగము కలుగ జేయడానికే కాంగ్రెసులో చేరారని శ్రీ సిద్దారెడ్డి ప్రకటించడము, వారి రాజకీయ అపరిపక్వ మనఃపరిస్థితిని తెలియజేస్తుంది. ఇంతకు ముందు కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ సభ్యుడు శ్రీ సి. తిరుమలరావు ఎ.ఐ.సి.సి. మాజీసభ్యులు మరియు ప్రస్తుత ఎ.ఐ.సి.సి. సభ్యుడు వీరు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా చేసిన సేవ సిద్దారెడ్డికి తెలియకపోదు.

సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ డాక్టర్. స్వామి మాజీ కమ్యూనిస్టు కాని వారి అండదండలు సహాయ సహకారాల వల్లనే ఈరోజు సూర్యాపేట మున్సిపాలిటీ కాంగ్రెస్‌వారి ఆధీనంలో ఉన్నది. ఈసంగతికూడా శ్రీశైలంవారి దృష్టిలోకి రాలేదా? టూర్కి రామకృష్ణారెడ్డి తాను కాంగ్రెసులో చేరడమేగాక 200మంది కమ్యూనిస్టుల్ని ఉక్కుపిడుగుల్లాంటి కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చి కాంగ్రెస్‌ను బలపరిచారు.

ప్రస్తుత తాలూకా కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ వి. నర్సింహారెడ్డి కూడా కమ్యూనిస్టుపార్టీ నుండి విడివడి కాంగ్రెసు పటిష్టము చేస్తున్నవారే. ఇలాంటి కాంగ్రెస్ యోధులు అనేకమంది సూర్యాపేటలో ఉన్నారు ఈ ప్రాంత కాంగ్రెసుసంస్థ చరిత్ర విస్మరించి శ్రీ సిద్దారెడ్డిగారు సంస్థలో ఉండే బలమైన వ్యక్తుల్ని, వారి దేశభక్తినీ, పార్టీ భక్తినీ శంకించేటంత గొప్పవారు కాలేదన్నసంగతి విస్మరించరాదు. ఇలాంటి అసమర్థనీయమైన అసహ్యమైన చర్యలవలననే నల్లగొండ జిల్లాపరిషత్తు కమ్యూనిస్టుల చేతుల్లోకి పోకడానికి కారణమైందంటే అతిశయోక్తి కాదు! వయోవృద్ధులు, అనుభవజ్ఞులయిన కాంగ్రెసువారిని విస్మరించడము, ఆలోచనా, ఆవేశమూ లేకమత్య భావము లేనివారిని ప్రోత్సహించి పదవులనుకట్టబెట్టడం, తప్పుడు ప్రకటనలు చేసి కాంగ్రెసువారిని ప్రజలయెదుట నిర్హేతుకగా అవమానపరచడము లాంటి చర్యలు కాంగ్రెసును బలహీనపరుస్తాయి.

హిందూస్తాన్ ఎయిరోనాటిక్సు సంస్థలో 2,800 మందికి పైగా శిక్షణ

న్యూఢిల్లీ, మే 17

కోరాపుట్‌లోని మిగ్ విమానాల ఇంజన్‌ల ఫ్యాక్టరీలో సాంకేతిక పదవుల నిర్వహణకు 93 గ్రురు అభ్యర్థులకు శిక్షణ ప్రారంభ మయినది, ఇది తొలిజట్టు. నాసిక్‌లోని మిగ్ విమానాల చక్రాలు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలో పనిచేయడానికి 184 మందికి సాంకేతికశిక్షణ యివ్వడము పూర్తయింది. మరో 159 మంది శిక్షణ పొందుతున్నారు. బెంగుళూరులోని హిందుస్థాన్ ఎయిరోనాటిక్సు లిమిటెడ్ సంస్థతో ఈ శిక్షణయిస్తున్నారు.

ఈ సంస్థతో 1959 నుంచి 2,800 మందికి శిక్షణ యివ్వడము జరిగింది. ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో పనిచేయడానికి కూడ కొందరు అక్కడ శిక్షణ పొందారు.

1961లో ఈ సంస్థ అప్రెంటిసుల చిట్టంకింద ఒకకొత్త శిక్షణ పథకాన్ని అమలుపరుస్తున్నది. ఆ చట్టంప్రకారం, ఆ ఫ్యాక్టరీలోని 14రకాల వృత్తులను నిర్వహించే వారిలో ప్రతి ఏడుగురు కార్మికులకు ఒక్కొక్క అప్రెంటిసులకు శిక్షణ యిస్తారు. ఈ శిక్షణ మూడేళ్ళపాటుగాని, అరువేలు కాని వుంటుంది. మూడేళ్ళ శిక్షణ పొందే వారికి రూ. 25 నుంచి 60 రూపాయల వరకూ, అర్నెల్లు శిక్షణ పొందే వానికి రూ. 50 చొప్పున నెలకు స్టయిపెండు యిస్తారు. వివిధ కోర్సులలో శిక్షణపొందుతున్న వారి సంఖ్య 800. శిక్షణపూర్తయిన తర్వాత ఆ సంస్థలో పనిచేయాలన్న నిబంధనలేదు.

జెట్ ఇంజన్‌ల తయారీలో శిక్షణ యిచ్చే పథకంక్రింద మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రులకు గాస్‌టర్బయిన్‌లకు సంబంధించిన సాంకేతిక శాస్త్రంలో శిక్షణయిస్తారు. శిక్షణకాలం రెండేళ్ళు, నెలకు ఒక్కొక్కరికీ రూ.250 స్టయిపెండు యిస్తారు

ఎయిరోనాటికల్ ఇంజనీరింగు, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు ఆఖరు సంవత్సరం విద్యార్థులకూ, "వేతనంలేని- రుసుములేనిపద్ధతిలో ప్రత్యక్షశిక్షణ సౌకర్యాలుకల్పించారు. ఈ పథకం క్రింద ఏటా 100 మందికి శిక్షణయిస్తారు.

భారత వైమానిక, నౌకాదళాల సిబ్బందికి, ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషను సిబ్బందికి, వివిధ వృత్తులలో స్వల్పకాలిక శిక్షణకు యిక్కడ అవకాశాలు కల్పించారు.

....

బొంబాయి సమీపంలో మరో రేవునిర్మాణం

రాజబహదూర్ వెల్లడి

బొంబాయి, మే 17

బొంబాయిరేవుకు తూర్పుగా 9 మైళ్ళదూరములో హాఖ షెవావద్ద మరో రేవునిర్మాణానికి కేంద్రప్రభుత్వము ఒక పథకాన్ని రూపొందించినట్లు రవాణామంత్రి శ్రీ రాజబహదూర్ నేడిక్కడ విలేఖరులకు వెల్లడించారు.

నాల్గవ ప్రణాళికలో దానినిర్మాణము జరుగుతుందని ఆయనతెలిపారు.

— ...

ఆర్. టి. సి. బస్సు లారీతో ఢీకొని ఇద్దరి దుర్మరణం

(గోలకొండపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17

మొన్నరాత్రి ఒక ఆర్.టి.సి. బస్సు లారీతో ఢీకొన్న కారణముగా ఇరువురు మరణించారని, నలుగురు గాయపడ్డారని అధికారవార్త నేడిక్కడ అందింది.

ఈ ప్రమాదం హైదరాబాదు-సిద్దిపేట మార్గంలో ఇక్కడికి 48 మైళ్ళ దూరాన జరిగింది. చనిపోయినవారిలో ఒకబాలుడు గలడు,

టామ్‌స్టాసీ ప్రకటన మాట కేవలం అబద్ధం

మద్రాసు ప్రభుత్వ అధికారి వివరణ

కోయంబత్తూరు, మే 17

కోయంబత్తూర్ సెంట్రల్ జైలులో తనను 7 గురు హంతకులు, ముగ్గురు దొంగలుకలగదిలో బంధించివుంచారని బ్రిటిష్ జర్నలిస్టు టామ్‌స్టాసీ లండనులో చేసిన ప్రకటనను మద్రాసు ప్రభుత్వ ప్రముఖ అధికారి ఒకరు తీవ్రముగాఖండించిఇది శుద్ధఅబద్ధమన్నారు.

తనకు చిన్నప్పటినుంచి ఒక జబ్బున్నదని స్టాసీ చెప్పినందున ఆయనను జైలు అస్పత్రిలో వుంచామనీ, ఆయన అభ్యర్థనపై ప్రత్యేకవార్డులో వుంచామనీ, జైలు డాక్టరు స్వయంగా ఆయన విషయంలో శ్రద్ధతీసుకొన్నారనీ ప్రభుత్వ అధికారి అన్నారు. ఆయన నిర్బంధములోవున్న నాలుగు రోజులు యూరపియన్ భోజనము ట్మారు.

నౌషేరా ప్రాంతంలో పాకిస్తానీల ఘాతుకాలు

జమ్మూ, మే 17

నౌషేరా ప్రాంతంలో నిన్న పాకిస్తానీలు విచక్షణా రహితంగా జరిపిన కాల్పులలో ఇద్దరు భారతీయులు మరణించగా, వారి తలలను మొండాల నుండి పాకిస్తాన్ సైనికులు వేరు చేసినట్లు యిక్కడికి చేరిన అధికారవార్తల వల్ల తెలిసింది.

ఉదయమే జరిగిన కాల్పులలో మరో ఇద్దరు గాయపడ్డారు.

తుపాకి కాల్పులు వినిపించగానే, భారత సైనికులు ఆ ప్రాంతానికి హుటాహుటిన వెళ్లారు. ఈలోగా పాకిస్తానీలు యుద్ధవిరమణ ప్రేతి వెనక్కు పారిపోయారు.

సమితి పరిశీలకులను గ్రామానికి తోడ్కొనివెళ్ళి శవాలను మొండాల నుంచి వేరుచేసిన వారి శవాలను చూపించారు.

.... —

మధ్యప్రాచ్య దేశంలో ఉస్మానియా ప్రొఫెసర్ శ్రీ సిద్ధిఖీ ఉపన్యాసాలు

హైదరాబాదు, మే 17

ఉస్మానియావిశ్వవిద్యాలయప్రొఫెసర్ డా॥ ఎం. ఎ. సిద్ధిఖీ భారత సాంస్కృతిక సంబంధాల మండలి ఆధ్వర్యాన మధ్యప్రాచ్య దేశాలలో ఉపన్యాసాలిస్తారు.

డా॥ సిద్ధిఖీ గత రాత్రి బీరుట్‌కు బయలుదేరి వెళ్ళారు. కైరో, డెమాస్కస్ విశ్వవిద్యాలయాలలో కూడా ఆయన ప్రసంగిస్తారు

ఇరాక్, కువైట్, జోర్డాన్ ప్రభుత్వాలు కూడా ఆయనను ఆహ్వానించాయి.

— —

ఇండియా స్వశక్తిపై ఆధారపడాలి

శ్రీ ఉపాధ్యాయ యసూచన

హైదరాబాదు, మే 17

పాకిస్తాన్, చైనాలతో యుద్ధాన్ని దృష్టిలో వుంచుకొని నాల్గవ ప్రణాళికను మార్చివేసి తిరిగి రూపొందించాలని జనసంఘ కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఇండియా అణుబాంబును తయారు చేయాలని కూడా శ్రీ ఉపాధ్యాయి సూచించారు.

పంచవర్ష ప్రణాళికలకు ఆర్థిక సహాయము మొదలయినవాటి విషయంలో విదేశాలపై ఇండియాఆధారపడరాదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణను ప్రస్తావించి మన సైన్యాలు పాకిస్తాన్‌ను ఇరుదురుదెబ్బకొట్టిగలచోట్ల పాకిస్తాన్ ప్రాంతంలోకి ప్రవేశించి, దురాక్రమణ ప్రాంతాలనుంచి పాకిస్తాన్ ఖాళీచేసేంతవరకు నిలబెట్టాలని ఆయన అన్నారు.

జమ్మూ, కాశ్మీరును, హిమాచల్ ప్రదేశ్, పంజాబులోని కొన్ని భాగాలతో విలీనం చేసి కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలనిఆయనసూచించారు

హైదరాబాద్ "రవీంద్రభారతి"లో

21-5-1965 రాత్రి 9-00 గంటలకు

పద్మశ్రీ ఉస్తాద్ బిస్మిల్లాఖాన్, బృందంచే

గొప్ప షహనాయ్ కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మాత్యులు

శ్రీ పి. వి. నరసింహారావు చే

ప్రారంభోత్సవం జరుపబడును

పాగరోలి, సంస్కృత సంవర్ధన్ మండల్, ఎడ్యుకేషనల్ మరియు మెడికల్ సొసైటీ సహాయార్థం

రేట్లు:- రు. 25/- రు. 10/- రు. 5/- రు. 3/-

17-5-65 నుండి ఉ॥ 9-0 నుండి 12-0 మరియు సా॥ 8-0 నుండి 6-0 గం. మధ్యన అడ్వాన్సు బుకింగ్,

టికెట్లు దొరుకు ప్రదేశములు

(1) భగినీభూషణ్ భండార్, సుల్తాన్‌బజార్.
(2) విమల నాట్య సమాజ్, వెంకటేశ్ భవన్, కాచిగూడ.
(3) న్యూ వసంత్ విహార్.
(4) తాజ్‌మహల్ హోటల్, సుల్తాన్‌బజార్.

రవీంద్రభారతిలో 21-5-65న ఉ॥ 8-0 నుండి రాత్రి 9-0 వరకు.

A. A.

ప్రేక్షకులకోర్కెపై

21-5-65 సా॥ 2-30 గంటలకు

మ్యాట్నీతో విడుదల

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్ మహోజ్వల పౌరాణిక చిత్రం

చెంచులక్ష్మి

తా॥ ఎ. నాగేశ్వరావు, అంజలీదేవి, ఎస్. వి. రంగారావు, రేలంగి

నిర్మాణం, దర్శకత్వం: బి. ఎ. సుబ్బారావు

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

ప్యారడైజ్ - సికింద్రాబాద్

—నవయుగ

నేడే చూడండి నేడే చూడండి

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

Edited Printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press Hyderabad (A

అసమానమైన హత్యానేరాన్ని అత్యద్భుతంగా చిత్రీకరించబడిన ఉత్తమ గాథా చిత్రం.

ఎన్. డి. ఫిలిమ్స్:

ఏక్-సాల్-పహిలే

తా: సైదాఖాన్, సుజీత్‌కుమార్, కె. ఎన్. సింగ్, జాగిర్దార్, సుందర్, మేరి, హెలెన్, అజిత్‌సేన్.

దర్శకత్వం: ధరంకుమార్.

సంగీతం: సి. అర్జున్.

హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలో త్వరలో విడుదల

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.